

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
బుధవారం 07-01-2026 పేజీలు : 24

# మిస్సింగ్ మిస్టరీ?






- పీఎంపాలెం స్టేషన్లో కొనసాగుతున్న ఉత్కంఠ..?
- భర్త కనిపించట్లేదని డిసెంబర్15 న పోలీసులకు ఫిర్యాదు
- నగదు,నగలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు భార్య వెల్లడి..
- కేసు నమోదు చేసిన పోలీసులు
- విచారణలో వెలుగు చూసిన క్రైం థిల్లర్..?
- అక్రమ సంబంధంతో బాగోత భూతం..!!
- 40 రోజుల అదృశ్యమైన వ్యక్తి జాడ పై జల్లెడ
- ఉనట్ల - లేనట్టా.. బక్కన్న పాలెం ప్రజలకు అనుమానం
- మిస్సింగ్ కేసా ? లేక మరేదైనా జరిగి ఉంటుందా అనే సందేహాలు

2వ పేజీలో

# కనకమ్మ కు అష్టదళ పద్మారాధన పూజలు..



3వ పేజీలో

# జీవీఎంసీ అదనపు కమిషనర్ గా నల్లనయ్య నియామకం...



**విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కి అదనపు కమిషనర్ హెూదాలో పల్లి నల్లనయ్య నియమితుల య్యారు. ప్రస్తుతం ఆయన విజయ నగరం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తు న్నారు. గతంలో జీవీఎంసీలో జోనల్ కమిషనర్ గా, సెక్రటరీగా వివిధ హెూదాల్లో పనిచేశారు. కోటమీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నలనయ్య విజయనగరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లిపోయారు.

(తరువాయి 2వ పేజీలో)

# చైనీస్ మాంజాపై సీపీ ఉక్కుపాదం

2వ పేజీలో



- చైనీస్ మాంజా అమ్మితే జైలు తప్పదు
- నగరవ్యాప్తంగా చైనీస్ మాంజాపై ప్రత్యేక నిఘా
- పిల్లల ప్రాణాలే లక్ష్యం - చైనీస్ మాంజాపై సంపూర్ణ నిషేధం

# ఆరిలోవ సీతాంజలి స్కూల్ లో దారుణం



- 10వ తరగతి స్టూడెంట్ ని పరీక్ష అట్టతో కొట్టిన టీచర్
- పట్టించుకోని స్కూల్ యాజమాన్యం
- తలకు గాయం కావడంతో విమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లిన తల్లిదండ్రులు
- స్కూల్ పై చర్యలు చేపడతామన్న డీఈవో




3వ పేజీలో

# విశాఖ లో ఫుడ్ కమిషన్ పర్యటన..

- విద్యార్థుల సంక్షేమం పై నిఘా
- పిల్లల పోషణ, సంక్షేమం పై ఏపీ ఫుడ్ కమిషన్ ప్రత్యేక దృష్టి
- మెనూ ప్రకారం భోజనం అందుతోందా లేదా అని అరా తీసిన.. చైర్మన్ చింతా విజయ్ ప్రతాపరెడ్డి



(వార్త 2వ పేజీలో )

# మిస్సింగ్ కేసు మిస్టరీ ?

- పోలీసులకు చుక్కలు చూపిస్తున్న ఆ నలుగురు..!!
- మరి కొద్ది రోజుల్లో ఈ కేసు పై స్పష్టత
- ముద్దాయిలు దొరికారు.. మిస్సింగ్ జాడ ఎక్కడ..?

(క్రైం బ్యూరో,మధురవాడ : మేజర్ న్యూస్)

విశాఖలో అదృశ్యమైన కేసుల్లో అనేక మిస్టరీ లు వెలుగు చూస్తూనే ఉన్నాయి.కొన్ని కేసుల్లో ఆచూకీ గుర్తిస్తున్న పోలీసులు,మరికొన్ని కేసుల్లో పెను సవాళ్లు ఎదురుకునే పరిస్థితి నెలకొంది. తాజాగా మధురవాడ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసు విచారణలో పోలీసులు స్పీడ్ పెంచారు.తన భర్త నగదు, నగలు తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని అప్పట్నుంచి అతను కనిపించలేదని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. పోలీసు విచారణలో ఊహించని నిజాలు బయటపడుతున్నట్లు తెలుస్తుంది.నిజంగా సదరు వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడా ?లేక అతనికి మరి ఏదైనా అయిన జరిగిందా ? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.ఇదిలాగా ఉండగా ఫిర్యాదు చేసిన సదరు మహిళకు మరొక వ్యక్తితో వివాహేతర ఉన్నట్లు తెలుస్తుంది.ఈ దిశగా కూడా పోలీసులు విచారణ ప్రారంభించారు.అసలు ఆ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన తర్వాత ఏం జరిగింది ?అసలు అతను ఇంటి నుంచి వెళ్లాడా లేదా? సదరు మహిళ పేర్కొన్న ఫిర్యాదులో వాస్తవం ఎంత అన్నదానిపై పోలీసుల దృష్టిసారించి విచారణ కొనసాగిస్తున్నారు.

### భర్త కనిపించలేదంటూ పోలీసులకు ఫిర్యాదు..

పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో బక్కన్నపాలెం ప్రాంతంలో రామాలయం వద్ద నివాసం ఉంటున్న అల్లాడ రమ్య (22) డిసెంబర్ 9వ తేదీన తన భర్త నాగరాజు పావుతులం బంగారం, 10తులాలువెండి,ఐదు వేలు నగదు తీసుకుని ఇంట్లో నుంచి చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయాడని ఫిర్యాదు చేయడం జరిగింది.నగదు, నగలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన తన భర్త ఆచూకీ తెలుసుకొని అతను తీస్కుళ్లిన నగదు, నగలను తనకు తిరిగి ఇప్పించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తన భర్త తరచుగా తనతో గొడవ పడుతూ ఉండేవాడని, తనను వదిలించుకోవడానికి ఇలా నగదు, నగలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని ఆమె తెలియజేయడం జరిగింది.దీంతో పిఎం పాలెం పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

### విచారణలో స్పీడు పెంచిన పోలీసులు..

ఈ మిస్సింగ్ కేసు పై పీఎం పాలెం పోలీసులు విచారణ ప్రారంభించిన తర్వాత పలు విషయాలు వెలుగు చూసినట్లు సమాచారం. ఆమె భర్త కనిపించకుండా పోవడంతో భర్త తండ్రి ఆమెను ఈ విషయంపై అడగడంతో జరిగింది అంతా అతనికి తెలియజేయడం జరిగింది. దీంతో భర్త తండ్రి అలాగే ఆమె కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ తన భర్త తండ్రి కి మాత్రం తన కొడుకుకు ఏదో జరిగి ఉంటుందని అనుమానాలు రైత్తాయి.ఇది నిజంగా మిస్సింగ్ కేసా ? లేక తన కొడుకుకి ఏదైనా జరిగి ఉంటుందా అని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. కుటుంబ సభ్యులందరని విచారించిన పోలీసులకు కూడా సదరు వ్యక్తి అదృశ్యం లో సందేహాలు తలెత్తాయి. చివరకు ఫిర్యాదు చేసిన మహిళపైనే పోలీసులు దృష్టి సారించడం జరిగింది. అసలు ఏమి జరిగింది అనేది ఆమెకు తప్ప మరెవరికి తెలియదని పోలీసులు ఒక నిర్ధారణకు రావడంతో. ఈ క్రమంలోనే ఆమెను కూడా పోలీసులు విచారించినట్లు తెలుస్తోంది.

### ఫిర్యాదు చేసిన మహిళకు మరొకరితో వివాహేతర సంబంధం ?

తన భర్త కనిపించట్లేదు అంటూ పిఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళ మరొక వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసుల విచారణలో ఇదే విషయం స్పష్టమైనట్లు సమాచారం. తన భర్త కనిపించకుండా పోయిన తర్వాత ఆమె అద్దుకు ఉంటున్న ఇంటిని ఖాళీ చేసి మరొక ఇంటిలో అద్దెకు దిగినట్లు సమాచారం. ఆ చుట్టుపక్కల వాళ్లు ఆమె వ్యవహారాన్ని పోలీసులకు తెలియజేయడంతో ఆమెపై మరిన్ని అనుమానాలు తలెత్తాయి. తన భర్త కనిపించకుండా పోయిన తర్వాత తన అక్రమ సంబంధం కొనసాగిస్తున్న వ్యక్తితో కలిసి ఒక ఇల్లు అద్దెకు తీసుకుని పిల్లలతో ఉంటున్నట్లు సమాచారం.

### అదృశమయ్యాడా ? హత్యకు గురయ్యాడా ?

సదరు మహిళ చెబుతున్నట్లు తన భర్త నాగరాజు అదృశ్యమయ్యాడా ? లేక హత్యకు గురయ్యాడా ?అన్న ప్రశ్నలు తలెత్తడంతో పోలీసులు దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి విచారణ చేస్తున్నారు. అయితే ఇదివరలో ఆమె భర్త నాగరాజుకు మరో వ్యక్తి తో కలిసి ఒకే చోట పని చేసేవారు. ఈ క్రమంలోనే వీరిద్దరికి పరిచయమైంది. ఈ పరిచయం కారణంగా నాగరాజుకు ఆ వ్యక్తి దగ్గర కొంత డబ్బు అప్పుగా ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో నాగరాజు ఇంటికి ఆ వ్యక్తి తరచుగా వెళ్తుండేవాడు. ఇప్పుడు నాగరాజు అదృశ్యమైన కేసులో పోలీసుల దృష్టి ఆ వ్యక్తి మీద పడింది. నాగరాజు కనిపించకుండా పోవడానికి ఆ వ్యక్తి హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టారు. అయితే వ్యక్తితో భార్య వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు విచారణలో స్థానికులు ద్వారా తెలుసుకునట్లు సమాచారం. నాగరాజు కనిపించకుండా పోవడానికి కారణం భార్య అలాగే ఆ వ్యక్తి ప్రమేయం ఉంటుందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. 2025 నవంబర్ 29న నాగరాజు మిస్సింగ్ అయినట్లు భోగట్టా. చనువుగా ఉన్న ఆ వ్యక్తి మరొక ఇద్దరి సహాయంతో నాగరాజును అదృశ్యమైనట్లు చేసినట్లు తెలుస్తోంది. పోలీసులు విచారణలో ఈ విషయాలన్నీ వెలుగు చూసినట్లు తెలుస్తుంది. భార్య అలాగే ఆ వ్యక్తి లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్న సమయంలో నాగరాజు అదృశ్యం వెనక చాలా కథ ఉన్నట్లు తెలుసుకున్నారు!! పీఎం పాలెం పోలీసులు అయితే మాత్రం ఈ కేసును చాలా సీరియస్ గా తీసుకున్నారు. భార్య భర్త తండ్రి వచ్చి చెప్పే వరకు కానీ ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంతో కూడా ఆమెపై అనుమానాలు లేవనెత్తాయి. పోలీసుల విచారణలో అయితే సూచాయిగా ఇది హత్య ఏమైనా చేసి ఉంటారనే అనుమానం ఇప్పుడు పోలీసుల మదిలో నిలిచింది. ఇది మిస్సింగ్ కేసు గానే ఉండిపోతుందా ? లేక వివాహేతర సంబంధం వ్యవహారంలో నాగరాజు బలయ్యాడా ? అనేది తేలవలసి ఉంది. మరి కొద్ది రోజులలో విచారణ పూర్తి చేసి పూర్తి వివరాలను పోలీసులు మీడియాకి వెల్లడించే అవకాశం ఉంది. త్వరలో ఈ కేసు పై ఒక స్పష్టత రానున్నట్లు తెలుస్తుంది.

# చైనీస్ మాంజాపై సీపీ ఉక్కుపాదం

- ఉల్లంఘిస్తే కఠిన క్రిమినల్ చర్యలు

**పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)



వచ్చేసంక్రాంతి పండుగను పురస్కరించుకుని చైనీస్ మాంజా నైలాన్/సింథటిక్ దారం అమ్మకాలు,నిల్వ, రవాణా మరియు వినియోగంపై సంపూర్ణ నిషేధం అమల్లో ఉందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి,తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టంఉ1986 ప్రకారం ఈ నిషేధం కొనసాగుతోందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో, చైనీస్ మాంజా వల్ల ప్రజల ప్రాణ భద్రతకు, పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదకరమైన సింథటిక్ దారం కారణంగా ద్విచక్ర వాహనదారుల మెడకు తగిలి ప్రాణాంతక గాయాలు,గాలిపటాలు ఎగురవేసే సమయంలో చిన్నారుల వేళ్లు తెగిపోవడం,తీవ్ర గాయాలు, పక్షులు,ఇతర వన్యప్రాణులు ఈ దారంలో చిక్కుకుని మృత్యువాత పడటం వంటి సంఘటనలు జరుగుతున్నాయని వివరించారు.చైనీస్ మాంజా భూమిలో కలిసిపోని నాన్ బియోడేగ్రడాల్ పదార్థమని,దీని వల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం కలుగుతుందని తెలిపారు.అంతేకాకుండా, ఈ దారం విద్యుత్ తీగలకు తగిలినప్పుడు విద్యుత్ షాక్‌లు, అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం జరిగే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరమంతటా ప్రత్యేక నిఘా, విస్తృత ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని కమిషనర్ వెల్లడించారు. చైనీస్ మాంజాను అక్రమంగా విక్రయించే, నిల్వ చేసే, రవాణా చేసే లేదా వినియోగించే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పిల్లలు తప్పనిసరిగా సాంప్రదాయ కాటన్ (నూలు) దారంతో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని, ప్రమాదకర పదార్థాలకు దూరంగా ఉంచే బాధ్యతను తల్లిదండ్రులు స్వయంగా తీసుకోవాలని నగర పోలీసుల విజ్ఞప్తి. చైనీస్ మాంజా ఒక ప్రాణాంతక ఆయుధం తప్ప పండుగ ఆటవస్తువు కాదు. నిషేధాన్ని అతిక్రమించిన వారు కఠినమైన చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సిందే అని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. చైనీస్ మాంజా అక్రమ విక్రయాలు,నిల్వలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన పక్షంలో ప్రజలు వెంటనే డయల్ 112, పోలీస్ కమిషనర్ వ్యక్తిగత నంబర్ 7995095799, లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. మానవ ప్రాణాలకు ముప్పు కలిగించకుండా, ప్రకృతికి హాని చేయకుండా బాధ్యతాయుతంగా సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ప్రజలకు పిలుపునిచ్చారు.

# విశాఖ లో ఫుడ్ కమిషన్ పర్యటన..

**మధురవాడ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చింతా విజయ్ ప్రతాపరెడ్డి విశాఖ జిల్లాలో రెండో రోజు సుడిగాలి పర్యటన నిర్వహించారు.ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు జక్కంపూడి కృష్ణ కిరణ్తో కలిసి మంగళవారం జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలు, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం సాగర్ నగర్ 8వ వార్డు, ఋషికొండ, కొమ్మాది, ఐదవ వార్డు సాయిరాం నగర్ కాలనీ, భీమిలి పట్నం, ఎండాడ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.

అక్కడ విద్యార్థుల హాజరు పట్టికలు, భోజన నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే రేషన్ డిపో నంబర్లు 412, 553లను తనిఖీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. నిత్యావసర సరుకులు సమయానికి అందుతున్నాయా? నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మధురవాడ, మారికవలస ప్రాంతాల్లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న భోజనం,వసతి, విద్యా సౌకర్యాలపై వివరాలు సేకరించారు. భీమిలి పట్నంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థులతో మాట్లాడి, మెనూ ప్రకారం భోజనం అందుతోందా లేదా అన్న అంశంపై విచారణ చేపట్టారు. అలాగే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కర్ రావు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మ, జిల్లా విద్యాధికారి ప్రేమ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీడీ రామారావు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్తేర్ జట్టు విజయం సాధించింది



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** వాల్తేర్ అల్ ఇండియా అశోక్ దాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించింది. ఒడిశాలోని జాజ్‌పూర్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో, వాల్తేర్ డివిజన్ క్రికెట్ జట్టు 8 జట్లలో చాంపియన్‌గా నిలిచింది. ఈ సి ఒ ఆర్ ఖుర్ద రోడ్ జట్టును ఓడించి, వాల్తేర్ జట్టు విజయం సాధించింది. ఈసి ఒ ఆర్ ఖుర్ద రోడ్ స్కోర్ 106 అలౌట్ (10 వికెట్లు) ప్రముఖ బ్యాటింగ్ ప్రసాంత్ సాహూ (35), అభిషేక్ యాదవ్ (20) ఈ సి ఒ ఆర్ ఎస్ ఏ వాల్తేర్ బౌలర్లు జైరామ్ (3 వికెట్లు), సోమేశ్ (2 వికెట్లు), లోవరాజు (2 వికెట్లు) ఈ సి ఒ ఆర్ ఎస్ ఏ వాల్తేర్ స్కోర్ టార్గెట్ చేజ్ చేసి విజయం సాధించారు. దీపక్ (21), కాశీ ప్రసాద్ (35), కిషోర్ (32 నాట్-ఔట్)ఈ విజయం వాల్తేర్ జట్టు యొక్క నైపుణ్యం అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది, ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క క్రీడా రంగంలో ఉన్నత స్థానాన్ని పొందేలా చేస్తుంది. డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తేర్ లలిత్ బోహ్రా జట్టును ప్రశంసించారు. ఈ అద్భుతమైన విజయానికి అభినందనలు. ఇది అన్ని రైల్వే ఉద్యోగులకు ఫిట్‌నెస్ టీమ్‌వర్క్‌ను ప్రోత్సహిస్తుంది.

## జీవీఎంసీ అదరపు కమిషనర్ గా నల్లనయ్య నియామకం...

**మొదటిపేజీ తరువాయి**


విజయనగరం అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించిన నల్లనయ్య కు జీవీఎంసీలో అదనపు కమిషనర్ హెూదా కల్పించి పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి యస్ సురేష్ కుమార్ మంగళవారం జీవో విడుదల చేశారు . అయితే ప్రస్తుతం విజయనగరం మున్సిపల్ కమిషనర్ గా ఎవరిని నియమించలేదు. జీవీఎంసీలో ఎప్పటికీ ముగ్గురు అదనపు కమిషనర్లుగా ఉన్నారు. ఎస్ ఎస్ వర్మ, డివి రమణమూర్తి, అదనపు కమిషనర్లుగా కొన్ని విభాగాలకు అధిపతులుగా ఉండగా, తాజాగా యూసిడి పీడిగా ఉన్న సత్యవేణి నీఅదనపు కమిషనర్ జనరల్ గా ఇటీవలే కమిషనర్ నియమించారు. తాజాగా నల్లనయ్య అదనపు కమిషనర్ గా నియమకం కావడంతో మళ్లీ ఆమెను వెనక్కి పంపుతారా లేదా నలుగురు ఏడీసీలతో జీవీఎంసీని నడిపిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

## కనకమ్మ కు అష్టదళ పద్మారాధన పూజలు..



**వన్ టౌన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలువేల్పు బురుజు పేట కనకమహలక్ష్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే లక్ష కుంకుమార్చనతో పాటు, ప్రతి మంగళవారం నాడు జరిగే అష్టదళ పద్మారాధన పూజలు భక్తుల సందడి మధ్య కొనసాగుతున్నాయి. ఈ పూజా కార్యక్రమాలలో భాగంగా, లక్ష కుంకుమార్చన పూజకు ఒకరు దాతగా, అష్టదళ పద్మారాధన పూజకు ఇద్దరు ఉభయ దాతలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆరిలోవ సీతాంజలి స్కూల్ లో దారుణం






**విశాలాక్షనగర్, జనవరి 6, మేజర్‌న్యూస్:** పిల్లలను చదివించి ప్రయోజకులను చెయ్యాలనే ఆశతో కలలు కనే తల్లిదండ్రులకు ఆరిలోవ లో గల సీతాంజలి స్కూల్ ఒక శాపంగా మారింది. స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులను, పిల్లలను ఎప్పటికప్పుడు ఏదో కారణంతో వేధిస్తూనే ఉంటారని సమాచారం. ఇరుకు స్థలంలో కనీసం ఆడుకోవడానికి సరైన గ్రౌండ్ లేకుండా అతిపెద్ద భవనాన్ని నిర్మించి విద్యార్థులకు ఎటువంటి రక్షణ లేకుండా ఉండడంతో పాటు అదనపు అంతస్తులపై పిల్లలను చదివించడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సీతాంజలి స్కూల్లో సోమవారం నాలుగు గంటల సమయంలో 10వ తరగతి చదువుతున్న స్టూడెంట్ ను అల్లరి చేస్తావా అంటూ టీచర్ శాంతి పరీక్షలు రాసుకునే అట్టతో తలపై గట్టిగా కొట్టడంతో రక్తం కారి కళ్ళు తిరిగి పడిపోయాడు. అయినా కనీసం స్టూడెంట్ అని జాలి లేకుండా యాజమాన్యం హాస్పటల్ కు తీసుకు వెళ్లకుండా ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పంపించమని బెదిరించినట్లు సమాచారం. తల్లికి సమాచారం అందడంతో వెంటనే తల్లి స్కూలుకు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీయడంతో మొఖం చాటేసుకున్నారు. ఏమి పెద్దగా తగలలేదు కదా ఎందుకు అలా అయిపోతున్నారు . అని స్టూడెంట్ తల్లి పై యాజమాన్యం చిరాకు పడినట్లు చెప్పారు. ఇంకేమి చేసేది లేక విమ్స్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లడంతో హాస్పిటల్ లో వాంతులు చేసుకోవడంతో భయాందోళనకు గురైనట్లు తెలిపింది. తలకు తగిలిన గాయాని కి వైద్యులు పరీక్షంచి తలకు కారుతున్న రక్తాన్ని క్లీన్ చేసి ట్రీట్మెంట్ చేశారు. ఇటువంటి సంఘటనలు జరగడంతో కొంతమంది విద్యార్థిని, విద్యార్థులు ఆ స్కూలుకు వెళ్లడానికి భయపడుతున్నారని తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థి తల్లి మీడియా ముందుకు వచ్చి తన ఆవేదన వ్యక్తం చేసింది. మా అబ్బాయి 10వ తరగతి చదువుడంతో ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే పరీక్షలకు పంపించకుండా టీసి ఇచ్చేస్తామని భయభ్రాంతులకు గురి చేసినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్కూలు యాజమాన్యానికి ప్రజా ప్రతినిధులు అండగా ఉన్నారని మేము ఏమి చేసినా అడిగే వారే లేరు అంటూ వారి స్కూల్ బస్సులో కిక్కిరిసిపోయేటట్లు పిల్లలను తీసుకుని వెళుతూ ఉంటారు. ఏ అధికారికి చెప్పుకున్న భయమే లేదంటూ యాజమాన్యం సవాలు విసురుతారు. ఇటువంటి స్కూలును మూసివేయాలని పలు వద్యార్థి సంఘాలు, పలువురు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డీఈవో ప్రేమ్ కుమార్ వివరణ కోరగా. ఈ స్కూలుపై చాలావరకు ఫిర్యాదులు వస్తున్నాయని, మా సిబ్బందిని పంపించి దర్యాప్తు చేసి, తలపై కొట్టిన టీచర్ పైన యాజమాన్యంపై నోటీసులు పంపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి పై చర్చకు సిద్ధం

- **కూటమి ప్రభుత్వం చొరవతో అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్టు**
- **భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ అబద్ధాలు - గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం**
- **వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి కి సంబంధించి వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై వైసీపీ నేతలతో చర్చకు సిద్ధమని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ సవాలు విసిరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ను ఉత్తమ ఆంధ్రా గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖను ఐటీ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారని, ఇప్పటికే పలు సంస్థలకి భూములు కేటాయించటంతో పాటు ఆయా సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు కార్యాలయ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఇక భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం విషయంలో కూడా అదే చొరవ తీసుకుని విమాన రాకపోకలకు అవసరమైన చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇక కోడిగుడ్డు మంత్రిగా పేరొందిన గుడివాడ అమర్నాథ్ భోగాపురం ఎయిర్ పోర్టు పై చేసిన వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నమని విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అనేది 2015లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కేంద్ర అనుమతులు, గ్రీన్‌ఫీల్డ్ స్టేటస్, మాస్టర్ ప్లాన్‌తో ప్రారంభమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. 2019 ఎన్నికల నాటికే కేంద్ర ప్రభుత్వంతో అన్ని ప్రాథమిక ప్రక్రియలు పూర్తయ్యాయని, దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా శంకుస్థాపన కూడా చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన సమయంలో అనుమతులు లేవని చెప్పడం అసత్య ప్రచారానికి పరాకాష్ట అని తెలిపారు. అనుమతులు లేకుండా ఏ రాష్ట్రంలోనైనా అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు. భూసేకరణ జరగలేదన్న వైసీపీ వాదన కూడా తప్పు అని, భూసేకరణ ప్రక్రియ మొదలైంది, కానీ 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం నిర్వాసితులను రెచ్చగొట్టి, పరిహారం పెంపు పేరుతో కేసులు పెంచి ప్రాజెక్ట్‌ను ఆలస్యం చేసింది అన్నది అందరికీ తెలిసిన నిజమని స్పష్టం చేశారు. 2019లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయగా, 2023లో అదే విమానాశ్రయానికి జగన్ శంకుస్థాపన చేశారని తెలిపారు. ఇప్పటికే చంద్రబాబు హయాంలో శంకుస్థాపన చేసిన ప్రాజెక్ట్‌కు, మళ్లీ శంకుస్థాపన చేయడాన్ని ఏమంటారో ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. అమరావతిని నాశనం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగుతుందని, ఇందుకు బీజం వేసింది చంద్రబాబు నాయుడే అని స్పష్టం చేశారు. లిఆలస్యం చేసిన బాధ్యత మాత్రం వైసీపీదే అని మాజీ మంత్రి గుడివాడ గుర్తుంచుకోవాలని సూచించారు. మొత్తం చరిత్ర చూస్తే ప్రజలకు ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు అడ్డుకున్నారో స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు.

# భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- **పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షంచేది లేదు**
- **భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు**



**భీమిలి, జనవరి 06, మేజర్‌న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమల రావు పందెం రాయులకు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షంచేది లేదని ఆయన పేర్కొన్నారు. హెచ్చరికలు పట్టించుకోకుండా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన, వాళ్ల కోసం ప్రత్యేకించి మూడు టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక ఎస్సై ఐదుగురు కానిస్టేబుల్ తో కలిపి ఒక టీమ్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మూడు టీమ్ లు పండగ సమయాలలో భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించ కుండా ఉండటానికి విధులు నిర్వహిస్తారని సిఐ తెలిపారు. మరీ ముఖ్యంగా భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి హెూటల్స్ రిసార్ట్స్ లలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన, వెంటనే ఆ రిసార్ట్స్ ను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. భీమిలి ప్రాంతంలో ఉన్నటువంటి హెూటల్స్, రిసార్ట్స్ లలో మైనర్స్ కు రూమ్ ఇవ్వకూడదని హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా భీమిలి ప్రాంతం లో ఉన్నటువంటి ప్రజలంతా కుటుంబాలతో కలిసి ఆనందంగా మంచి వాతావరణంలో పండగ జరుపుకోవాలని, అలా కాకుండా కోడిపందాలు, పేకాట వంటే అసాంఘిక కార్యకలాపాల జోలికి పోవద్దని హెచ్చరిక జారీ చేశారు.




## ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**నెల్లిమర్ల, జనవరి 5, మేజర్ న్యూస్ :** ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు దోహదం చేస్తాయని ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న ప్రదేశం నెల్లిమర్ల మిమ్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై మంగళవారం స్టాపర్లు ఏర్పాటు చేశారు. ఎస్పీ ఎఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సిఐ జి రామకృష్ణ ఆధ్వర్యంలో స్టాపర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు సంవత్సరాలుగా రహదారి ప్రమాదాలను అనాలిసిస్ చేయగా ఎక్కు ప్రమాదాల సంభవించిన ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరికొన్ని జంక్షన్‌లో స్టాపర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# రైతుల సమస్యల సంక్షమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### – రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్





**విజయనగరం, జనవరి 6: మేజర్ న్యూస్ :** గంట్యాడ మండలం పెదతాడివాడలో రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ తనిఖీ చేశారు. తేమ యంత్రాన్ని, రికార్డు లను పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడారు. మిల్లర్ల తో మాట్లాడి ప్రభుత్వానికి సహకరించాలని, రైతులకు ఇబ్బంది పెట్టవద్దని కోరారు. రైతులతో మాట్లాడి అధిక దిగుబడి వచ్చే వంగడాల పై అవగాహన పెంచుకోవాలని, రైతులకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లర్ల సమస్యలను, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయం వద్ద ప్రజల నుద్దేశించి మాట్లాడారు. ఈ ఏడాది గతం లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనీ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. 97.6 శాతం మంది రైతులకు 24 గంటల్లోనే సుమారు 680 కోట్ల రూపాయల నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో మన సంస్కృతిని కాపాడేది రైతులేనని, వారి కళ్ళల్లో ఆనందం చూడాలనే రైతుకు అన్ని విధాల భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను నేర్చుకొని అచరించాలని, ఉద్యాన పంటలతో ఎక్కువ లబ్ధి జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేసామని, 3 విడతలలో సుమారు కోటి మంది సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. పట్టణాల్లో గోధుమ పిండి కిలో 20 రూపాయలకే అందజేస్తున్నామని త్వరలో గ్రామాల్లో కూడా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నెల్లిమర్ల ఎం.ఎల్.ఏ లోకం నాగ మాధవి, జే.సి సేదు మాధవన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బి.శాంతి, ఆర్.డి.ఓ కీర్తి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా నల్లనయ్య బదిలీ



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 6:మేజర్ న్యూస్ :** జీవీఎంసీ అడిషనల్ కమిషనర్‌గా విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య బదిలీ అయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు జారీ చేశారు. నల్లనయ్య స్థానంలో ఇంతవరకు ఎవరిని నియమించలేదు. 2024 ఆగస్టు 28వ తేదీన విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్‌గా పల్లి నల్లనయ్య నియమితులయ్యారు. పాలనాపరంగా అనేక చర్యలు చేపట్టిన నల్లనయ్య నిరంతరం నగర అభివృద్ధికి కృషి చేశారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదల ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు. పాలకవర్గ సభ్యులు కూడా కౌన్సిల్ సమావేశాల్లో కమిషనర్ నల్లనయ్య పనితీరును అభినందించారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా తూలుగు అప్పలనాయుడు



**చీపురుపల్లి జనవరి 6 మేజర్ న్యూస్ :** జిల్లా ఓబీసి మోర్చా ఉపాధ్యక్షుడిగా తూలుగు అప్పలనాయుడును నియమించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఓబీసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటుభుక్త శ్రీనివాస రావు, ఓబీసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస నాయుడు, ఓబీసి జిల్లా అధ్యక్షులు దొగ్గ దేముడు, విజయనగరం జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ తదితరుల పాల్గొని ఓబీసి మోర్చా జిల్లా కమిటీని నియమించినట్టి అప్పలనాయుడు తెలిపారు. పార్టీ అనుబంధ సంస్థలో కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి అచ్చెంనాయుడును కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

### – బొబ్బిలి నియోజకవర్గ సమస్యను మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జనవరి 06: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ని మంగళవారం వారి ఛాంబర్‌లో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ రంగారావు (బేబినాయన) మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బొబ్బిలి ఏఎంసీ సముదాయము నందు నూతన గోడౌన్లు, కాంపౌండ్ వాల్ మరియు కమర్షియల్ షాపుల నిర్మాణం గురించి మంత్రిగారు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే, బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని ముఖ్యంగా తెర్లాం మండలం నెమలాం గ్రామంలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రి అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉందని, వీలైనంత త్వరగా నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేష్, టీడీపీ నాయకులు రెడ్డి శంకరరావు, యుగంధర్, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి ఉత్పత్తులు కొనుగోలు చేసిన ఎమ్మెల్యే, బుడా చైర్మన్



**బాడంగి, జనవరి 6 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీ సీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మనాయుడు సోమవారం సందర్శించారు. సహజ పద్ధతుల్లో పండించిన తాజా కూరగాయలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని, రసాయన రహిత ఆహారం ప్రజల ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు. రైతులు సహజ సాగును మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీఓ కిరణ్‌కుమార్, ఎంపీడీవో ఎస్.రామకృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూహక్కులను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యం



**పూసపాటిరేగ, జనవరి 6, మేజర్ న్యూస్ :** రైతుల భూ హక్కులను కాపాడడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ ప్రతినిధి కూనిశెట్టి గోవింద అన్నారు. మండలంలోని కనిమెట్ట పంచాయతీలో రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు మంజూరు కావడంతో వాటిని సర్పంచ్ ప్రతినిధి, తెదేప నాయకుడు కూనిసెట్టి గోవింద, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, భూ సర్వే విభాగం డిటి కళ్యాణతో కలిసి పాస్ పుస్తకాలను రైతులు కామెంట్ చేశారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో రైతుల భూ సర్వేల సమయంలో వైకాపా పార్టీ మార్కుతో పాస్ పుస్తకాలను జారీ చేయడంతో పాటు సర్వే రాళ్లపై కూడా జగన్ ఫోటోలతో రాజకీయం చేయడం వలన రైతులు ఎంతో మోసపోయారంటూ విమర్శించారు. సర్వేల్లో కూడా ఎన్నో లోటుపాట్లు ఉన్నప్పటికీ రైతులు తీవ్రంగా వ్యతిరేకించినందునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు పక్షపాతిగా నిలుస్తూ రాజముద్రలతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను జారీ చేయడం వలన రైతులు ఎంతో హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నట్లు గోవింద తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ గ్రామానికి చెందిన రైతులు, రెవిన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# సర్పంచ్ పై దాడి అనైతికం.... అమానుషం...

- టెక్కలి పాడు సర్పంచ్ బువ్వాజి ని ఆసుపత్రిలో పరామర్శ
- జిల్లా ఎస్పీ కి స్వయంగా ఫిర్యాదు - బాధ్యులపై చర్యలు తీసుకోవాలని

డిమాండ్ : వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్






**నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం టెక్కలిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ధర్మాన బువ్వాజీ పై అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాడికి పాల్పడ్డారు. మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఆయాంలో నువ్వు ఇక్కడ పారిశుధ్య పనులు చేయడం ఏమిటంటూ గొడవకి దిగారు. సర్పంచ్ ధర్మాన బువ్వాజీ వెనకాల నుండి వచ్చి తలపై బలమైన గాయం చేశారు. అక్కడికక్కడే రక్తసిక్తమై కుప్పకూలిపోయిన బువ్వాజీని గ్రామస్తులు సహాయంతో నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ హుటా హుటిన బయలుదేరి నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని సర్పంచ్ ధర్మాన బువ్వాజీ నుంచి పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన నరసన్నపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలాంటి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం సరికాదని అన్నారు. ఇలాంటి వాటికి తావిస్తే భవిష్యత్తులో వారికే నష్టం జరుగుతుందని హితువు పలికారు. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీకి ఫోన్ చేయడం జరిగిందని ఇప్పుడు స్వయంగా వెళ్లి తానే వెళ్లి చెప్పడం జరుగుతుందన్నారు. బాధ్యులపై కేసు నమోదు చేసి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటుగా జలుమూరు నరసన్నపేట మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిక్కోలు రథసప్తమి.. వైభవంగా నిర్వహిద్దాం

- 9న ఉదయం 8 గంటలకు కర్టెన్ రైజర్ణతో శ్రీకారం
- ఉత్సవాల నిర్వహణకు 15 కమిటీల ఏర్పాటు..

అధికారులకు బాధ్యతలు : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జనవరి 6, మేజర్‌న్యూస్:** జనవరి 19 నుంచి 25 వరకు అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో జరిగే రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ ఉదయం 8 గంటలకు 'కర్టెన్ రైజర్ణ కార్యక్రమంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థలలో విద్యార్థులు సూర్యనమస్కారాలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాల బ్రాండింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలయ ప్రాశస్త్యం తెలిసేలా పెద్ద సైజు ఫ్లెక్సీలు, విదేశీ పుష్పాలతో అలంకరణలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రూ.100 క్యూ లైన్లు, ఉచిత దర్శనం లైన్లలో వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్లకు పార్కింగ్ నుంచి ఆలయం వరకు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇందుకోసం పోలీసు శాఖ సమన్వయంతో పార్కింగ్ స్థలాలను సిద్ధం చేయాలని సూచించారు. గతంలో విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి భోజన సదుపాయం అందలేదన్న ఫిర్యాదులు మళ్లీ రాకూడదని, ఫుడ్ కమిటీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. సిక్కోలు రథసప్తమి జ్ఞాపికలు, పొందూరు ఖాదీ శాలువాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**- నిర్వహణకు 15 ప్రత్యేక కమిటీలు**

ఉత్సవాల విజయవంతం కోసం కలెక్టర్ 15 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో ఫండింగ్ కమిటీ, ఆహ్వాన పత్రికల కమిటీ, పబ్లిసిటీ కమిటీ వంటి కీలక బృందాలను నియమించారు. వీటితో పాటు శోభాయాత్ర, మెగా సూర్యనమస్కార్, సాంస్కృతిక కార్యక్రమాలు, పార్కింగ్, బ్యూటిఫికేషన్ కమిటీలు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, డీఆర్వో ఎస్వీ లక్ష్మణమూర్తి, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ వివేకానంద, ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చురుకైన కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం

: ఎమ్మెల్యే బగ్గు



పోలాకి, జనవరి 6, మేజర్ న్యూస్ : పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు చిరు సన్మానాలు చేసి,ప్రశంసా పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు తెలిపే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని, కష్టపడుతూ, చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని కార్యకర్తలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ప్రోత్సహిస్తూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లతోపాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేస్తూ, అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ప్రజా రంజక పాలన అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతంకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల సాయం

- మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ



**శ్రీకాకుళం, జనవరి 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, దేవునాల్తాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు గోపాలరావు ప్రమాదవ వశాత్తు చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గౌరవ కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో మృతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ పరిహారంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, లేబర్ డిపార్ట్మెంట్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.కుటుంబంలోని పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఎపిలో క్రీడల అభివృద్ధికి సహకరించండి..!

- కేంద్ర క్రీడల శాఖా మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటి అయిన రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జనవరి 06, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో, అందులో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో క్రీడల అభివృద్ధికి పూర్తి తోడ్పాటు అందివ్వాలని కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయనతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో పలు ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి, మైదానాలు, క్రీడాకారుల వసతులు, క్రీడాకారులకు అందాల్సిన గౌరవాలకు సంబంధించి ప్రత్యేకంగా చర్చించారు. శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలస రెవెన్యు పరిధిలో ఉన్న 33 ఎకరాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి గురించి ఇందులో ప్రముఖంగా చర్చించారు. ఖేలో ఇండియా పథకం నుండి మరిన్ని నిధులు కేటాయింపులు చేసి త్వరితగతిన దీనిని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావలని కోరారు. ఇంకోవైపు శ్రీకాకుళం జిల్లా క్రీడల అధికారుల నుండి వెళ్ళిన స్పోర్ట్స్ సెంటర్స్ ప్రతిపాదనను గుర్తు చేశారు. జిల్లాలో పది ప్రాంతాలలో పదిహేను క్రీడా అంశాలకు సంబంధించి క్రీడా వికాస్ కేంద్రాల అనుసంధానంగా ఏర్పాటు చెయ్యనున్న స్పోర్ట్స్ సెంటర్స్ ను కూడా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రామ్మోహన్ నాయుడు చెప్పిన అంశాలపై మాండవీయ సానుకూలంగా స్పందించారు.

# గ్రాఫలింగ్ ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్స్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** నేషనల్ గ్రాఫలింగ్ ఛాంపియన్షిప్ వారాహెూరీగా హెూరాహెూరీగా జరిగిన ఫైట్స్ లో ఆంధ్రప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్స్ సాధించింది ఈ ట్రోఫీని అడిషనల్ సూపర్నెంట్ పోలీస్ టి ఎస్ ఆర్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ కి బహుకరించడం జరిగింది. ఈ ఛాంపియన్షిప్ లో రన్నర్ గా హర్యానా కైవసం చేసుకుంది ఈ ట్రోఫీని ఇండియన్ గ్రాఫింగ్ అసోసియేషన్ చైర్పర్సన్ దినేష్ కపూర్ బహూకరించారు. మూడో స్థానం లో యూపీ కైవసం చేసుకుంది. ఈ ట్రోఫీని బిజీ శర్మ గారు ఇండియన్ గ్రాఫిలింగ్ అసోసియేషన్ సెక్రటరీ బహుకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రసాద్ ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు ఎం మురళి, ఇంటర్నేషనల్ సెటిల్ కోచ్, బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ భూషణ్,బిపి రాములు, ఒలింపియన్ ఏం వి మాణిక్యాలరావు, ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. వి మాణిక్యాలరావు తదితరులు వున్నారు.

# గీతం ఆసుపత్రిలో అధునాతన ఐసియు విభాగం ప్రారంభం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** అత్యవసర సమయంతో పాటు రోగులకు అత్యున్నత ప్రమాణాలతో ఐ.సి.యు సేవలను అందిచడానికి గీతం ఆసుపత్రి (గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్)లో భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన ఇంటెన్సివ్ కేర్ విభాగాన్ని మంగళవారం ప్రముఖ సామాజిక కార్యకర్త, వైద్య నిపుణురాలు డాక్టర్ శివరంజనిసంతోష్, విశాఖ పార్లమెంట్ సభ్యుడు మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్‌తో కలసి ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు స్వచ్ఛమైన గాలి, రోగుల సంరక్షణకు ప్రత్యేక గదుల, ఇన్‌ఫెక్షన్ సోకకుండా సంకేతిక రక్షణతో ఈ ఐ.సి.యు విభాగాన్ని తీర్చిదిద్దినట్లు గీతం ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ బి.కార్తిక్ తెలిపారు. నర్సింగ్ సిబ్బందితో పాటు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిపుణులు, ఫిజియోథెరిపీ సేవలు, పోషకాహార నిపుణులు, శాస్త్ర సంబంధ నిపుణులు ఐ.సి.యు లో అందుబాటులో ఉంటారని ఆయన వెల్లడిరచారు. రోగులకు కుటుంబ వాతావరణంలో సంపూర్ణ చికిత్స అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కాగా కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి.ఎల్.ఎన్.నరసింహారావు, సీనియర్ డాక్టర్‌లు, ఎమ్‌బిబిఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని నాదేండ్ల మనోహర్ కు వినతి



**శృంగవరపుకోట, జనవరి 6, మేజర్‌న్యూస్:** మంగళవారం జిల్లాకు విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్ ను జడ్పీ గెస్ట్ హౌస్ లో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు వబ్బిన సన్యాస నాయుడు కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిమిడి గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ కొరకు ప్రభుత్వ భూమి కేటాయించాలని, గ్రామీణ గ్రంథలయంగా బుక్ డిపో సెంటర్ని అప్గ్రేడ్ చేయాలని, అందరికి ఇల్లు పథకంలో మంజూరైన స్థలాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు బ్యాంక్ లోన్ ఇస్తుందని బ్యాంక్ పేరున డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చేయుటకు పి ఓ టి చట్టం 9/77సెక్షన్ 6(2)ప్రకారం సబ్ రిస్ట్రార్ కి ఆదేశించాలని, తిమిడి లో సర్వే నెంబర్ 118/21, 21ఎ వబ్బిన సూర్యనారాయణ యొక్క రెసిడెన్సియల్ భూమిని వెబ్ ల్యాండ్ లో పోర్ట్ చేయాలని, ఆర్ టి ఐ ప్రకారం దరఖాస్తు చేసిన వసి ,తిమిడి ,సోషల్ వెల్ఫేర్ ల్యాండ్ యొక్క అవార్డ్ కాపీ లను ,ఇలియనేషన్స్ ఫైల్స్ తహసీల్దార్, ఆర్.డి.ఓ,, కలెక్టర్ ఆఫీసులలో ఫైల్ మాయమైన విషయమై, ఎంక్వైరీ వేయించి, దోసులయిన అధికారులను శిక్షంచి సదరు అవార్డ్ కాపీలు ఇప్పించాలని తదితర సమస్యలను పరిష్కారానికై వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని నాదేండ్ల మనోహర్ తెలియజేశారని అన్నారు.

# అఖిలాంధ్ర సాధు పరిషత్ మహాసభలకు ఎమ్మెల్యే గంటా ఆహ్వానం



**పద్మనాభం, జనవరి 06, మేజర్‌న్యూస్:** అఖిలాంధ్ర సాధు పరిషత్ 60వ మహాసభలకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు టిడిపి మండల మాజీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల వెంకట సత్యనారాయణ లు ఈ మహాసభలకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలాంధ్ర సాధు పరిషత్ 60వ మహాసభలను పద్మనాభం మండలం లో మద్ది పంచాయతీ పరిధిలో గల అనంతవరం రోడ్డుకు అనుకొని ఉన్న ఎం వి వి బిల్డర్స్ లేఅవుట్ లో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జనవరి 23,24, 25 తారీకుల్లో ఈ మహాసభలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జనవరి 23 న ఉదయం ప్రథమ మహాసభ, మధ్యాహ్నం ద్వితీయ మహాసభ, జనవరి 24న తృతీయ మహాసభ, చతుర్థి మహాసభ, జనవరి 25న పంచమి మహాసభ, షష్టిమి మహాసభ నిర్వహించబడునని తెలియజేశారు. ఈ మహాసభలను అఖిలాంధ్ర సాదుపరిషత్తు అధ్యక్షులు ఆచార్య పరమాత్మ నందగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా పీఠాధిపతులు, ఆశ్రమాధిపతులు, సన్యాసులు, సాధు మహాత్ములు, సాధు మాతాజీలు పాల్గొంటారని, వారు ఆధ్యాత్మిక బోధనలు, ధర్మ ప్రబోధములు ఈ మహాసభలలో తెలియజేస్తారని అన్నారు. ఈ మహాసభలను అందరూ సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

**శృంగవరపుకోట, జనవరి 6, మేజర్‌న్యూస్:** సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి .కామేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈనెల 5వ తేదీ నుండి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల జె.ఎ.సి సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మంగళవారం సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని పాలకులు మాత్రం సమస్యలపై స్పందించకుండా మౌనంగా చూస్తున్నారని అన్నారు ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ హామీలను అమలు చేయాలి. నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలి ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తోంది. మేము గొడవలు కోరడం లేదు కానీ న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి. లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదే మా స్పష్టమైన హెచ్చరికొ ఇదే మా శాంతియుత పోరాట స్వరం హక్కుల కోసం ఈ పోరాటం కొనసాగుతుంది తెలియజేసారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయి పెన్‌కాక్ సిలాట్ క్రీడాకారులకు సర్టిఫైట్ల ప్రధానం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఇటీవల శ్రీకాకుళంలో నిర్వహించిన 2వ ఇంటర్ స్కూల్ పెన్‌కాక్ సిలాట్ చాంపియన్‌షిప్ లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సర్టిఫైట్లు పతకాలను రెక్టర్ పి. కింగ్ చేతులు మీదుగా ప్రదానం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో వివిధ బరువు విభాగాల్లో సుమారు 25 మంది విద్యార్థులు పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఈ పతక విజేతలందరూ సర్టిఫైట్ ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పినాకల్ లో అధిక రక్త పోటు పై పుస్తక ఆవిష్కరణ




**ఆరిలోవ, జనవరి 6, మేజర్‌న్యూస్:** అధిక రక్తపోటును సమర్థవంతంగా నియంత్రణలో ఉంచడానికి ఉపయోగపడే సలహాలను సూచనలను అందించే,ః అధిక రక్త పోటు పై విజయం ః అనే పుస్తకాన్ని పినాకిల్ హాస్పిటల్స్ లో సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్ సి సిన్హా మంగళవారం ఆవిష్కరించారు. పినాకిల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కడియాల రాంప్రసాద్ రచించిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో హృద్రోగ నిపుణులు పలు సూచనలు అందించారు. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచుకోకపోతే గుండె వ్యాధులు, మూత్రపిండాల వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా లేదా జీవనశైలు లోపం వలన ఎక్కువగా విజృంభిస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఈ వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవడానికి అవసరమయ్యే సూచనలు డాక్టర్ కడియాల రాంప్రసాద్ ఈ పుస్తకంలో పొందుపరిచి ఉన్నాయని తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ సమావేశంలో సీనియర్ కార్డియాలజిస్టులు డాక్టర్ ఎస్ సి సిన్హా, డాక్టర్ కడియాల రాంప్రసాద్, డాక్టర్ై వి ప్రసాద్, డాక్టర్ జీవీ రెడ్డి పాల్గొని అధిక రక్తపోటు నియంత్రించడానికి అవసరమయ్యే పై సూచనలు అందించారు.

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా నియమితులైన రావాడ సీతారాం



**విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులుగా రావాడ సీతారాం నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు కమిషన్ సభ్యులను నియమిస్తూ జీవో 7ను విడుదల చేసింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గానికి చెందిన రావాడ సీతారాం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడుగా క్రియాశీలక రాజకీయాల్లో రాజాం, పాలకొండ నియోజకవర్గం కీలక పాత్ర పోషిస్తున్నారు. గత ఎన్నికల్లో రాజాం ఎస్సీ రిజర్వ్డ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా టిక్కెట్ దక్కాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం లో సీతారాంకు ఇప్పుడు కమిషన్ లో చోటు కల్పించి న్యాయం చేసింది. నామినేటెడ్ పదవుల్లో భాగంగా సీతారాంకు క్రియ శీలక ఎస్సీ కమిషన్ లో సభ్యుడిగా చోటు కల్పించడంపై ఉత్తరాంధ్ర జిల్లాల్లో దళితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతారాం విశాలాంధ్రతో మాట్లాడుతూ ప్రభుత్వం తనకు కల్పించని అవకాశాన్ని దళితుల అభ్యున్నతి కోసం పనిచేస్తానని తెలియజేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెనుకబడ్డ దళిత వర్గాల్లో రాజకీయ సామాజిక చైతన్యం కల్పించి అన్ని రంగాల్లో దళితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలియజేశారు.




## ఎన్నికల విధులలో నిర్లక్ష్యంగా ఉన్న బి.ఎల్. ఓ లకు షోకాజ్ నోటీసులు

### – కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధులలో నిర్లక్ష్యంగా ఉన్న బి.ఎల్. ఓ లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ తెలిపారు. యలమంచిలి నియోజకవర్గం నందు యలమంచిలి మండలం మరియు గ్రామంలో పోలింగ్ కేంద్రం నెంబరు 46, బి.ఎల్.ఓ, మరియు గ్రామ రెవెన్యూ అధికారి, యలమంచిలి వారికి అదే విధంగా అచ్యుతాపురం మండలం లో అవసోమవరం గ్రామం, పోలింగ్ కేంద్రం నెంబరు 203, బి.ఎల్.ఓ మరియు మహిళ పోలీసు, మరియు పూడిమడక గ్రామం, పోలింగ్ కేంద్రం నెంబరు 228, బి. ఎల్.ఓ మరియు పంచాయతీ కార్యదర్శి, పూడిమడక వారికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) 2026 లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో విధులపట్ల నిర్లక్ష్య వైఖరి మరియు ఎన్నికల ఆదేశములు సక్రమముగా పాటించనందున వివరణ కోరుతూ కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

## విద్యార్థిని గాయపరిచిన వార్డెన్ గిరిరాజుపై కేసు నమోదు



**అచ్చుతాపురం, జనవరి 6, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మండలం మోసయ్యపేట లో ఉన్న ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గిరిరాజుపై కేసు నమోదు చేయడం జరిగింది. తేదీ 3. 1 .2026 న వాసుపల్లి రాముడు తండ్రి బాలరాజు 14 సంవత్సరాలు , 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పై బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గారైన గిరిరాజు కర్రతో కొట్టి, బెదిరించిన వివరాలను రిపోర్టు రూపంలో విద్యార్థి అయిన వాసుపల్లి రాముడు ఇవ్వడంతో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది కేసు నమోదు చేసిన విషయాన్ని ఎంఈఓ డీఈఓకి మరియు సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.

# విద్యార్థులపై బీసీ హాస్టల్ వార్డెన్ దౌర్జన్యం

**– ఎప్పటికప్పుడే వార్డెన్ విద్యార్థులను హింసస్తున్న సంఘటన చోటు చేసుకుంటుంది – మెనుపై ఫుడ్ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేసిన విద్యార్థి పై కక్ష సాధించిన వార్డెన్ – విద్యార్థి చేతిపై కొట్టడంతో గాయాలు – విద్యార్థి చేతి పై కనిపిస్తున్న వాతలు – వార్డెన్ పై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు ఆరోపణ – ఉపాధ్యాయులు దృష్టికి తీస్కుళ్లడంతో వెలుగు చూసిన దారుణం – స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్ల హాస్టల్ విద్యార్థులు తెలిపారు**

అచ్చుతాపురం జనవరి 6 మేజర్ న్యూస్: మెనూ ప్రకారం రోజూ కోడిగుడ్డు ఇవ్వడం లేదన్న విషయాన్ని హాస్టల్లో తనిఖీకి వచ్చిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ దృష్టికి ఓ బాలుడు తీస్కుళ్లాడు. దీంతో ఆ విద్యార్థిపై వార్డెన్ కన్నెర్ర చేశాడు. తనపైనే ఫిర్యాదు చేస్తావా? అంటూ కర్రతో కొట్టాడు. ఈ విషయం పాఠశాల ఉపాధ్యాయులకు తెలియడంతో. వారు ఫొటో తీసి సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేశారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి ఈ నెల రెండో తేదీన అచ్యుతాపురం హైస్కూల్, సమీకృత వసతిగృహం, అంగ న్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. హాస్టల్ను తనిఖీ చేసిన సమయంలో 9, 10 తరగతుల విద్యార్థులతో మాట్లాడు తూ, వారానికి ఎన్ని కోడిగుడ్లు పెడుతు న్నారని ప్రశ్నించారు. వారానికి రెండుసా ర్లు మాత్రమే కోడిగుడ్లు ఇస్తున్నారని 9వ



తరగతి చదువుతున్న పి.రాముడు అనే వి ద్యార్థి చెప్పాడు. ఈ సమయంలో వార్డెన్ గిరిరాజు అక్కడే వున్నారు. అయితే అప్పుడ ు ఏమీ అనలేదు. మరుసటి రోజు ఉద యం వార్డెన్ కర్ర తీసుకుని, ఫుడ్ కమిషన్ చైర్మన్కు తనపైనే ఫిర్యాదు చేస్తావా అం టూ విద్యార్థి రాముడు చేతిపై తీవ్రంగా

# ఫార్మసిటీలో ఘనంగా ప్రారంభమైన ఫార్మ ల్యాబ్ ఎక్స్పో






**పరవాడ, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఫార్మసిటీలో 3 రోజులపాటు నిర్వహించే ఫార్మ ల్యాబ్ ఎక్స్పో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. సుమారు 200 రకాల కంపెనీల ఉత్పత్తులతో ఫార్మా పరిశ్రమలకు అవసరమైన అనేక రకాలైన సామగ్రి వాటి ఉపయోగాలు అందుబాటులోనికి వచ్చే విధంగా ఈ ఎక్స్పో ఉపయోగపడుతుంది. ఎం ఎస్ ఎం ఈ అధ్యక్ష కార్యదర్శులు శివరామ ప్రసాద్, జెట్టి సుబ్బారావు, విశాఖ ఫార్మాసిటీ ఎండి లాల్ కృష్ణ, అజయ్ కుమార్ శుక్ల, ఎమ్మెస్ఎంఈ ఇసీ ప్రతినిధి పాపయ్య దొర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్పో మూడు రోజులపాటు కొనసాగనుంది. రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎక్స్పో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రారంభ కార్యక్రమంలో సియాంక ఫార్మా డైరెక్టర్ జెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ఫార్మా లాబ్ ఎక్స్పోలో 250 మంది ఎగ్జిబిటర్లు, 7000 మంది ప్రేక్షకులు మరియు ఫార్మా పరిశ్రమలకు అవసరమైన సుమారు 2000 కొత్త ప్రోడక్ట్స్ డిస్ప్లే తో పాటు ప్రదర్శిస్తారని తెలిపారు. వీటిని సందర్శించడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు రానున్నారని అలాగే ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు ఫార్మ పరికరాల వినియోగంపై చూసేందుకు అవకాశం కలగనిందని అన్నారు. పైడి భీమవరం, రణస్థలం పరవాడ, అచ్యుతాపురం నక్కపల్లి కాకినాడ తదితర ప్రాంతాల్లో ఉన్న ఫార్మా కు పరిశ్రమల ప్రతినిధులు హాజరుకానున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమలలో ప్రతి ఏటా వస్తున్న కొత్త పరికరాల గురించి తెలుసుకునేందుకు ఈ ఎక్స్పో ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని ఫార్మా పరిశ్రమల వారు ఉపయోగించుకోవాలని కోరుతున్నానని అన్నారు. ఫార్మా పరిశ్రమల సీఈఓ లు ,ఎండిలు డైరెక్టర్లు, పరిశ్రమ హెడ్లు, పరిశ్రమ ముఖ్య ప్రతినిధులు మరియు ఇతర అధికారులు ప్రదర్శనను తిలకించి వారికి అవసరమైన వస్తువుల పనితీరును తెలుసుకోవడం ద్వారా అవసరమైనచో వాటిని సమకూర్చుకోవచ్చని తెలిపారు. ఈ ఫార్మా ల్యాబ్ ఎక్స్పో సందర్శించడం ద్వారా ఫార్మా ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని మరింతగా పెంచుకోవచ్చని ఈ దిశగా ప్రతి ఫార్మా ఉద్యోగి ఆలోచించి ఈ ప్రదర్శనను తిలకించాలని కోరుతున్నామని అన్నారు. పరవాడ ఫార్మా సిటీలో చేసిన ఎక్స్పోను అందరూ సందర్శించాలని నిర్వాహకులు కోరారు.

# నర్సీపట్నం అన్న క్యాంటిన్‌కు నూతన కమిటీ..

**: చైర్మన్‌గా కౌన్సిలర్ చింతకాయల రాజేష్ – పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**– క్యాంటిన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి.. నేటి భోజన ఖర్చు అంతా చైర్మన్ రాజేష్ విరాళం**



**నర్సీపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలోని అన్న క్యాంటిన్ నిర్వహణ, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ నియమితులయ్యారు. మంగళవారం నూతన కమిటీ సభ్యులు అన్న క్యాంటిన్‌ను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ చింతకాయల రాజేష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం క్యాంటిన్‌లో వడ్డించిన భోజన ఖర్చు మొత్తాన్ని ఆయనే స్వయంగా భరించి, వచ్చిన వారందరికీ ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. స్వయంగా భోజన ప్రియుల వద్దకు వెళ్లి ఆహార రుచి, నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి ఆయన కూడా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందిస్తోందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో ఈ క్యాంటిన్ ఉండటం వల్ల, సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఇకపై అన్న క్యాంటిన్ నిర్వహణ పూర్తిగా తమ కమిటీ పర్యవేక్షణలో ఉంటుందని రాజేష్ స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆహార నాణ్యతను తనిఖీ చేస్తామని, క్యాంటిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులుగా డాక్టర్ వెంకట రమణ, పోతల జగదీశ్వరి, రుత్తల ప్రసాద్ రావు, బర్ల జ్యోతి నియమితులవ్వగా, మెంబర్ కన్వీనర్‌గా రేపాటి ప్రదీప్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన పిడి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రాజెక్ట్‌లో తుమరాడ మరియు నవగాం అంగన్వాడీ సెంటర్లను ఐసిడిఎస్ పిడి టి. కనక దుర్గ తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. తుమరాడ అంగన్వాడీ సెంటర్ లో ముస్తాబు కార్యక్రమం లో భాగం గా డాన్స్ లు వేయించారు.ప్రీ స్కూల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.డి గారితో పాటు పాలకొండ సీడీపీఓ పి.రంగ లక్ష్మ పాల్గొన్నారు. తుమరాడ అంగన్వాడీ వర్కర్ టి.సీతమ్మ నవగాం అంగన్వాడీ వర్కర్ లలితకుమారి సెంటర్లలో హాజరయ్యి ఉన్నారు.

## సీతంపేటలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి ప్రారంభం

– గిరిజన ప్రాంత ప్రజలకు చేరువైన మెరుగైన, నాణ్యమైన వైద్యం – రాష్ట్ర మహిళా శిశు సంక్షమ, గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**సీతంపేట, జనవరి 6 మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షమ, గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. అందులో భాగంగా పాలకొండ నియోజకవర్గం సీతం పేటలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభా కర్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తదితరులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు 19 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ఆసుపత్రి గిరిజన ప్రాంతంలో కీలక వైద్య కేంద్రంగా మారనుందని అన్నారు. గత కూటమి ప్రభుత్వ హయాంలోనే ప్రతి గిరిజన నియోజక వర్గంలో ఒక 100 పడకల ఆసుపత్రి ఉండాలనే లక్ష్యంతో ఈ భవనానికి అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసినప్పటికీ, మరలా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశామని మంత్రి గుర్తుచేశారు. వైద్య సేవలతో పాటు రోగులకు తోడుగా ఉండేందుకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ప్రవేశపెట్టిన మన్యం హెల్పింగ్ హాండ్స్ ను మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు వాలంటీర్లుగా ఆసుపత్రికి వచ్చే నిరక్షరాస్యులైన గిరిజనులకు, వృద్ధులకు సహాయం అందించడం అభినందనీయమని ఆమె కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల దుస్థితి వల్ల రోగులను డోలీల ద్వారా తరలించే కష్టాలను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. మన్యం జిల్లాలో ఇప్పటికే అనేక కొత్త రహదారులను మంజూరు చేశామన్నారు. మన్యం జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతోందని, వచ్చే నెలలో సాలూరులో నూతన ఆసుపత్రిని ప్రారంభించబోతున్నా మని మంత్రి వెల్లడించారు. జిల్లాలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి స్వయంగా అభినందించా రని మంత్రి ఒక కార్యక్రమంలో ప్రస్తావించారు. జిల్లా సాధించిన విజయాలను ఈ సందర్భంగా మంత్రి వివరించారు.ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలను మార్చేందుకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా చేపట్టిన ముస్తాబు కార్యక్రమం ఘనవిజయం సాధించిందన్నారు. మన జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని నేడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుండటం



జిల్లాకే గర్వకారణమని తెలిపారు.అలాగే ప్రజలకు ప్రధాన సమస్యగా మారిన భూ వివాదాలను పరిష్కరిం చేందుకు కలెక్టర్ ప్రవేశపెట్టిన రెవెన్యూ క్లినిక్ సత్ఫలితాల ను ఇస్తోందని, పొలం గట్లు, ఇంటి స్థలాలు వంటి చిన్న చిన్న వివాదాలను త్వరితగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు భరోసా కల్పిస్తున్న ఈ విధానాన్ని కూడా ప్రభుత్వం రాష్ట్రమంతటా విస్తరిస్తోందన్నారు. ??జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాల వల్ల పేద జిల్లా అయిన పార్వతీపురం మన్యం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, దీనివల్ల జిల్లాకు, అధికారులకు మంచి పేరు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. విద్యా రంగంలో కూడా పార్వతీపురం మన్యం జిల్లా టెన్త్, ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన ప్రాంతీయ ఆసుపత్రిని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. దీంతో సీతంపేట ప్రాంతంతో పాటు చుట్టుప్రక్కల గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలిగిందని అన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కీలకమైనవని, అటువంటి కీలకమైన వైద్యాన్ని ఈప్రాంత ప్రజలకు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నిరక్షరాస్యులైన గిరిజనులకు వైద్య సేవలతో పాటు రోగులకు తోడుగా ఉండేందుకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ప్రవేశపెట్టిన మన్యం హెల్పింగ్ హాండ్స్ ను ప్రారంభించు కోవడం సంతోషకరమని పేర్కొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ జిల్లాలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్నాయని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.జి.నాగభూషణ రావు, సీతంపేట ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.బి.శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఓ, డా. డి.వి.శ్రీనివాస్, డి.ఎం అండ్ హెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ .విజయపార్వతి, అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ఎం తేజావతి , పాలకొండ టీడీపీ ఇంచార్జి పి భూదేవి ,కూటమి నాయకులు నిబ్రం ,ఐ పవన్ ,సంధ్యారాణి, చంద్ర శేఖర్ ,ఉదయకుమార్,జి సంతోష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

– ఆర్.బి.ఎస్. పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు



**గరుగుబిల్లి, జనవరి 6, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉంటూ, మెరుగైన ఆరోగ్య అంశాలపై అవగా హన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఆర్.బి.ఎస్.ై అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహన రావు సూచించారు. నీలకంఠాపురం, మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించి అక్కడ నిర్వహించిన ఆశడే కార్యక్రమంలో పాల్గొన్నారు.గర్భిణీ, శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి అని ఆరోగ్య తనిఖీ వివరాలన్నీ ఎప్పటి కప్పుడు ఎంసిపి కార్డులో పూర్తి స్థాయిలో నమోదు చేయాలని ఆదేశించారు.ఏ ఏ ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షణకు టీకాలు వేస్తున్నామో అవగాహన కల్పించి షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయాలన్నారు. ప్రతీ గర్భిణీని కాన్పు సమయానికి ముందుగా ఆసుపత్రిలో చేర్చేలా జాగ్రత్త పడాలన్నారు.వ్యాధి లక్షణా లు,వ్యాదులు గుర్తించడమే లక్ష్యంగా సర్వే సమగ్రంగా నిర్వహిం చాలన్నారు. మారుమూల,గిరిశిఖర గ్రామాల్లో మందులు,వైద్య పరీక్షల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. వ్యాదుల మూల కారణాలపై దృష్టి సారించి శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు పి హెచ్ సీలో మందుల లభ్యత, ల్యాబ్ పరిశీలించి తనిఖీల నిమిత్తం వచ్చే వారితో మాట్లాడారు. ఈకార్య క్రమంలో వైద్యాధి కారులు డా ఎం. వల్లి, డా సిహెచ్. వెంకటేష్, సూపర్వై జర్స్ జయగౌడ్, నాగేశ్వ రరావు, శ్రీహరి,విజయ, సుగుణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## అంపకోత్సవానికి బయలుదేరిన పెద్ద పోలమాంబ

– బంగారపు పూతతో పోలమాంబ ఘటాలు దర్శనం – నిండు ముత్తైదువులా అమ్మవారి ఘటాలు

– నూతన వస్త్రాలపై చదురు గుడి నుండి బయలుదేరిన అమ్మవారు – అమ్మ పాదధూళి తాకిడికి బాటలో పరుండిన చిన్నారులు





మక్కువ, జనవరి 6,(మేజర్ న్యూస్) : ఉత్తరాంధ్రల ఇలవేల్పు, శంబర గ్రామ ప్రజల ఆరాధ్య దైవం, గిరిజనుల కొంగుబంగారం శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా శ్రీ పెద పోలమాంబ అమ్మవారు అంపకోత్సవానికి మంగళ వారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో చదురు గుడి నుండి బయలుదేరినారు. చదురు గుడిలో అమ్మవారి ఊరేగింపు ఘటాలకు పూజారి కుటుంబీకులు బంగారపు పూతతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమ, పూలతో అమ్మవారి ఘటాలను నిండు ముత్తైదువలా అలంకరించారు. చదురు గుడి నుండి అమ్మవారి ఘటాలు బాజాభజంత్రీలు, డప్పు వాయిద్యాలు మ్రోగు తుండగా, దారి పొడుగునా నూతన వస్త్ర మీద నడుచుకుంటూ తొలి పూజ కోసం వడివడిగా అమ్మవారు కన్నవారి గా చెప్పబడే గిరడ వారింటికి అడు గులు వేశారు. ఈ సమయములో అమ్మవారి పాద స్పర్శ కోసం చిన్నారులను వారి తల్లిదండ్రులు దారిపొడుగునా పరుండ పెట్టడం విశేషం. చిన్నారులకు అమ్మవారి పాదస్పర్శ తాకితే, చీడ పీడలు, వ్యాధులు దరిచేరవని ఈ ప్రాంతీయుల నమ్మకం. ఈ నేపథ్యంలోనే శ్రీ పోలమాంబ అమ్మ వారు నడిచే దారిలో చిన్నారులను పరుండ పెడతారు. మేళతాళాల మధ్య శ్రీ పెద పోలమాంబ అమ్మవారు పూర్వాచారం ప్రకారం తొలి పూజ కోసం గిరడ వారింటికి వెళ్లారు. అక్కడ తొలిపూజ అందుకున్న పెద్ద పోలమాంబ వారు రెండవ పూజకోసం అప్పటీ గ్రామ కరణమైన కుప్పిలి వారి ఇంటికి వెళ్లారు. తదుపరి మూడవ పూజ కోసం అప్పటి గ్రామం మున్సబు అయిన పూడి వారింటికి వెళ్లారు. పూర్వాచారం ప్రకారం ఈ మూడు కుటుంబాలు అమ్మవారికి తొలిపూజలు అందించాకే మిగిలిన గ్రామస్తులందరూ అమ్మ వారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించడం ఆనవాయితీ. తదుపరి శ్రీ పోలమాంబ వారు గ్రామములో ఊరేగింపుకు పణుకు వీధి మీదుగా పయ నించి, గొల్ల వీధి మీదుగా ఊరేగి గ్రామ ప్రజల నుండి ప్రత్యేక పూజలు అందుకుంటారు. తదుపరి అర్ధరాత్రి సమయంలో యాత్ర స్థలంలో ఏర్పాటు చేసినటువంటి గద్దెవద్దకు చేరుకున్నారు. అక్కడి నుండే మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాన్ని కాసేపు తిలకిస్తారు. తదుపరి బయలుదేరిన అమ్మవారు గాంధీనగర్ కొండవీధి, బి.సి.కాలనీలో ఊరేగి బుధవారం ఉదయం తొమ్మిది గంటల ప్రాంతానికి మరల గద్దెవద్దకు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి శ్రీనివాస్ తో పాటు ట్రస్టీ బోర్డ్ చైర్మన్ నైదాన తిరుపతిరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, మాజీ చైర్మన్ పూడి దారినాయుడు, గంజి కాశి నాయుడు, వసంతల భాస్కరరావు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, రివునాయిల్లు, పూజారి కుటుంబకులు తదితర గ్రామ పెద పిన్నలు పాల్గొన్నారు.

# కీ.శే. తెంటు జయప్రకాష్ 18వ వర్ధంతి.. ఘనంగా అశ్రు నివాళులు





**బాడంగి, జనవరి 6 (మేజర్ న్యూస్) :** స్వర్గీయ కీ.శే. గౌరవ మాజీ శాసనసభ్యులు తెంటు జయప్రకాష్ 18వ వర్ధంతి సందర్భంగా మంగళ వారం జయప్రకాష్ ఘాట్ వద్ద ఆయన తనయుడు, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు తెంటు లక్ష్మునాయుడు మరియు వారి సతీమణి డాక్టర్ మంతిన రేష్మా ఘనంగా అశ్రు నివాళులు అర్పించారు. అనంతరం బాడంగి మండల టిడిపి కార్యాలయం వద్ద జయ ప్రకాష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జయప్రకాష్ రాజకీయ సేవలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. తన తండ్రి స్వర్గీయ తెంటు లక్ష్మునాయుడు రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆయన, అదే ఏడాది ముగడ గ్రామ సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1982 ఆగస్టులో దివంగత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి, తెర్లాం నియోజకవర్గం నుంచి ఆరు సార్లు పోటీ చేసి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజానాయకుడుగా గుర్తింపు పొందారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఏపీఐడీసీ ఛైర్మన్‌గా పనిచేసి, అనేక శాసనసభ కమిటీలకు నేతృత్వం వహించారు. కార్యకర్తల కోసం ధైర్యంగా నిలబడే ముక్కుసూటితనం, పట్టుదలతో పనులు సాధించే తత్వం ఆయన ప్రత్యేకతగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, ఎంపీపీ యజ్జల లక్ష్మ, వైస్ ఎంపీపీలు పాలవలస గౌరు, సింగిరెడ్డి భాస్కరరావు పిఎసిఎస్ చైర్మన్ లు బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం రైతుల జట్టు ఎఫ్‌పిఓఎల్ ఈశ్వరరావు బాడంగి ప్రజా ప్రతి నిధులు కండి రమేష్ దేవరాపల్లి శ్రీనివాసరావు జయప్రకాష్ అభిమానులు, బొబ్బిలి నియోజకవర్గం కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాదా సీదాగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

## – ఎరువులు పంపిణీ పై ధ్వజమెత్తిన సభ్యులు



**తెర్లాం జనవరి 6 (మేజర్ న్యూస్) :** ఎప్పటిలాగే తెర్లాం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. కానీ ఎరువులు పంపిణీ పై పలు గ్రామాల సర్పంచులు వ్యవసాయ శాఖ అధికారులు ను నిలదీశారు. మంగళవారం స్థానిక వెలుగు సమావేశ మందిరంలో ఎంపీపీ నర్సు పల్లి ఉమాలక్ష్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఎంపీడీవో శాఖపరమైన సమీక్ష నిర్వహిస్తున్న క్రమంలో తొలుత వ్యవసాయ శాఖ తమ నివేదిక వెల్లడించాలని సూచించారు. అందుకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు తమ నివేదికను సక్రమమైన పద్ధతిలో తెలియజేస్తున్న సమయంలో బూరిపేట సుందరాడ కుసుమూరు గ్రామాల సర్పంచులు ఎరువులు పంపిణీపై సక్రమంగా నిర్వహించలేదని రైతులకు చాలీచాలని ఎరువులు అందించారని వారు తీవ్రమైన విమర్శలు చేశారు. అలాగే రైతు భరోసా కేంద్రాల నుంచి పంపిణీ కాకుండా ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేయడం వల్ల దోచుకుంటున్నారని వారిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సమాధానంగా వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిబంధన మేరకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని ఏ ఒక్క రైతుకు యూరియా అందలేదంటే తక్షణమే వారికి అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. . అలాగే ఎంపీపీ ఉమా లక్ష్మ 10 సెంట్లు ఉన్న రైతుకు నాలుగు ఎకరాలు ఉన్న రైతుకు ఒకేలా ఎరువులు పంపిణీ చేయడం పట్ల ఆమె తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. అదే క్రమంలో వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ నిర్దిష్టమైన కొలమాను ప్రకారం ఎకరా రైతుకు ఒకే యూరియా కట్ట అందించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని ఆ విధంగా ప్రతి ఒక్క రైతుకు యూరియా సర్దుబాటు అవుతుందనీ ఆయన సూచించారు. వారి సూచనలు మేరకు మండల వ్యవసాయ అధికారి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా యూ రియా పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన తమ హామీని ప్రకటించారు. అనంతరం రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ భూ సర్వే గతంలో నిర్వహించినప్పటికీ ప్రస్తుతం మరల రి సర్వే ప్రారంభమైందనే విజయవంతంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి – 2 ఆర్ పాపారావు విద్యా వ్యవస్థ పైన సమీక్ష నిర్వహించి సంతృప్తి పరిచారు. అదేవిధంగా వైద్య స్త్రీ శిశు సంక్షమం డ్వాక్రా గృహ నిర్మాణం గ్రామీణ నీటిపారుదల ఉపాధి హామీ తదితర శాఖ వారిగా సమీక్ష నిర్వహించి మమ అనిపించారు. సమావేశంలో జడ్పిటిసి గర్భాపు లూర్థు వైస్ ఎంపీపీలు చే పే న సత్యనారాయణ పెనుమత్సరమాదేవి ఎంపీడీవో రేగి రాంబాబు అధికారులు అనధికారులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ బీపీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి : నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 6 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లే అవుట్ రెగ్యులైజేషన్ స్కీం ( ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలై జషన్ (బీపీఎస్) పథకాలను త్వరితగతిన సద్విని యోగం చేసుకోనేలా ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ , ప్రణాళిక సిబ్బంది, కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు 318 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని, అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా అందరూ కృషి చేయాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా వచ్చిన దరఖాస్తులపై సమీక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985 నుండి ఇప్పటివరకు ఉన్న అక్రమ నిర్మాణాలను క్రమ బద్ధీకరించుకునే విధంగా ప్రజలలో విస్తృత చైతన్యం తీసుకురావాలన్నారు.

కేవలం 10 వేల రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకుని తదుపరి భవనం ప్లాను, సంబంధిత వివరాలను అందించవచ్చని చెప్పారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ అక్రమ భవనాలను క్రమ బద్ధీకరించుకునేందుకు దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఐవి రమణమూర్తి, హరిబాబు, టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# కలవరాయి గ్రామంలో పొలం పిలిపిస్తుంది కార్యక్రమం: పాల్గొన్న ఏఓ మజ్జి



**బొబ్బిలి,జనవరి 06: మేజర్ న్యూస్ :** మండలం లోని కలవరాయి గ్రామములో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు మాట్లాడుతూ రబీ పంట కాలములో వేసిన మొక్కజొన్న క్షత్రాలను సందర్శించడం జరిగినది. క్షత్ర పరిశీలనలో ముఖ్యంగా మొక్కజొన్న పంటపై కత్తెర పురుగు ఉధృతి అదేవిధంగా జింక్ లోపాలను గుర్తించడం జరిగినది. వీటి సవరణకు కత్తెరపురు నివారణ కోసం ప్రధానంగా ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు లేదా సైపర్ మెత్రిన్ 5% 500 ఎంఎల్ లేదా కోరాజన్ 100 మిల్లీలీటర్లు. విధిగా వేప నూనె కలుపుకోవాలి. అదేవిధంగా జింక్ ఓపెన్ నివారణకు ఎకరానికి 10 కేజీలు జింకును భూమిలో వేసుకోవాలని రైతులకు సూచించి కత్తెర పురుగు నివారణ అప్రమత్తత పాటించినచో దిగుబడులపై ఇటువంటి తేడాలు లేకుండా ఉండనని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలవరాయి గ్రామ వ్యవసాయ సహాయకురాలు రమాదేవి పాల్గొనడం జరిగినది.

# బాడంగిలో రైతులకు ద్రవ జీవామృతం పంపిణీ



**బాడంగి, జనవరి 6, మేజర్ న్యూస్ :** బాడంగి మండలం బాడంగి గ్రామంలో మంగళవారం రైతులు యాల లక్ష్మ, గణేష్‌లకు సామూహికంగా 100 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల సమక్షంలో ఎఫ్ ఎం టి వై. సత్యనారాయణ, ఐసీఆర్‌పీ టి. రామలక్ష్మ క్వాలిటీ ద్రవ జీవామృతం తయారుచేసి పంపిణీ చేశారు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

# తెలుగు భాష, సంస్కృతి, వారసత్వం సంరక్షించుకుందాం

## – మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జనవరి 06: మేజర్ న్యూస్ :** రోజు రోజుకు బలహీన పడు తున్న తెలుగు భాషా, సంస్కృతి, వారసత్వాన్ని సంరక్షించుకోవలసిన భాద్యత మనందరిదని బొబ్బిలి పురపాలక సంఘం చైర్మన్ రాంబర్కి శరత్ అన్నారు. సోమవారం రాత్రి కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జెసి రాజు ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ముగింపు వేడుకల నేపథ్యంలో బొబ్బిలి మండలం,పట్టణ పాఠశాలల్లో తెలుగు భాష బోధించే ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని స్థానిక ఎన్‌జిఓ హోమ్‌లో సిహెచ్ జె.ప్రవీణ్, ఎన్.రమేష్ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అధితిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్ మాట్లాడుతూ భాష సంరక్షణ కుటుంభం నుండే ప్రారంభం కావాలన్నారు. ఆంగ్లభాషా వ్యామోహంలో తెలుగు భాషను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రత్యేక అతిథి గా పాల్గొన్న కవి, రచయిత, దాలి నాయుడు మాట్లాడుతూ తెలుగు భాష వినియోగం విస్తృతం ఐనప్పుడే భాష బ్రతుకుతుందన్నారు. కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు కృషి ద్వారా తెలుగు భాష బ్రతుకుందన్నారు. కారుణ్య చైర్మన్ జెసి రాజు మాట్లాడుతూ తెలుగు ప్రపంచ మహాసభల ముగింపు సమయంలో ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఒక వేదికను ఏర్పాటు చేసి తెలుగు భాషా బోధకులను సత్కరించుకోవటం చిరస్మరణీయంగా మిగిలి పోతుందన్నారు. తెలుగు భాషా, సంప్రదాయాలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షకులు ,వారసులు తెలుగు భాషా భోదకులేనని అన్నారు. అనంతరం కోమటిపల్లి గ్రామానికి చెందిన తూర్పు భాగవతం కళాకారుడు బొంతలు కోటి శంకర రావు కి గౌరవ డాక్టరేట్ అందుకున్నందుకు గాను అలాగే 3వ ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆంధ్ర శ్రీ పూర్ణకుంభం పురస్కారాన్ని అందుకున్న నేపద్యాన్ని పురస్కరించుకొని కారుణ్య సంస్థ సభ్యులు, అతిధులు బొంతలకోటి దంపతులను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుకరించారు. . ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఎస్ డిగ్రీ కాలేజీ ప్రధానాచార్యులు,తెలుగుభాషా బోధనాచార్యులు డాక్టర్ బొంతు శ్రీరాములు ఎన్ జి ఓ బొబ్బిలి యూనిట్ అధ్యక్షులు బలరాం నాయుడు, కార్యదర్శి చుక్క శ్రీను, కారుణ్య ప్రతినిధులు నాగురు రమేష్, జిహెచ్‌జి శర్మ, రామకృష్ణ, అర్ఎన్ రాజు, సోమేశ్వర రావు, కృష్ణ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేసిన సిహెచ్‌ఓ ఝాన్సీలక్ష్మకి ఘన సత్కారం



**గుర్ల, జనవరి 6 మేజర్ న్యూస్ :** తెట్టంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పని చేస్తూ రిటైర్ అయిన ఆగూరు ఝాన్సీ లక్ష్మకి తెట్టంగి పిహెచ్‌సిలో అభినందన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.పి హెచ్ సి వైద్యులు డాక్టర్ స్వప్న కుమారి, డాక్టర్ మాహమ్మద్ లు ఝాన్సీ లక్ష్మ కి దంపతులను దుస్సాలు వ తో ఘనంగా సత్కరించి ఆమె సేవలను కీర్తించారు.నిబద్ధత అంకిత భావంతో పనిచేసి సి హెచ్ ఓ పదవికి వన్నె తెచ్చారని వైద్యులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.రిటైర్మెంట్ జీవితం సాఫీగా సాగాలని ఈ సందర్భంగా వక్తలు అన్నారు.తనకు జరిగిన సత్కారానికి ఝాన్సీ లక్ష్మ కృతజ్ఞతలు తెలిపారు.తన సర్వీసు లో ఎవరికి ఇబ్బంది కలిగితే మన్నించాలని కోరారు.సత్కార,అభినందన కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## మినీ గోకులాల పనులు వేగం పెంచాలి : ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, జనవరి 6, మేజర్ న్యూస్ :** మండలంలో అమలవుతున్న మినీ గోకులాల పనులను ఎంపీడీవో ఎస్. రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా బాడంగి గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న మినీ గోకులం పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులు జామి పాపి నాయుడు, మరడాన అప్పల నాయుడులతో మాట్లాడారు. పనులు పూర్తిచేసిన వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఇంకా శాంక్షన్ పొందిన మిగిలిన రైతులు కూడా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా గ్రామాభివృద్ధికి మినీ గోకులాలు కీలకమని, రైతులు సమయానికి పనులు పూర్తి చేస్తే ఆదాయం పెరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వ పథక ఫలితాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీఓ సాయిరాం, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ



**బాడంగి, జనవరి 6 (మేజర్ న్యూస్) :** బాడంగి పీఎం జడ్పీ పాఠశాలలో మంగళవారం లూయిస్ బ్రెయిలీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ జయంతి జనవరి 4న, వర్ధంతి జనవరి 6న నిర్వహిస్తారని తెలిపారు. అంధుల కోసం బ్రెయిలీ లిపిని రూపొందించిన లూయిస్ బ్రెయిలీ జయంతిని ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటారని చెప్పారు. బ్రెయిలీ లిపి అంధులకు ఆశాజ్యోతిగా మారి, చదువుకు దూరమవకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు గండి సరిత, సత్యన్నారాయణ, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మలాంటి సంస్థ
## మాతృభూమి సేవా సంఘం :ఎఎస్ఐ కామేశ్వరరావు



**గుర్ల, జనవరి6 మేజర్ న్యూస్ :** మాతృభూమి సేవ సంఘం అమ్మ లాంటిదని ఏఎస్ఐ కామేశ్వరరావు అన్నారు. మంగళవారం పోలాయవలస గ్రామానికి చెందిన అందుడు సిరిశెట్టి అత్యుత రావు కుటుంబానికి మాతృభూమి సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యవసర సరుకులను ఆయన చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ పోలాయవలస గ్రామానికి చెందిన నిరుపేద అయిన అందుడు కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని పోలయవలస గ్రామ హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులు ద్వారా నాకు తెలియజేయడంతో మాతృభూమి సేవా సంఘం దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. ఈ నేపద్యంలో ఆ కుటుంబానికి నెలకీ సరిపడా నిత్యావసర సరుకులు అందజేసే ఆదుకోవడం అభినందనీయమన్నారు. ఆకలితో ఉన్నవారికి అమ్మలా ఆదరించే సంస్థ మన మాతృభూమి సేవా సంఘం అన్నారు. ఇలాంటివి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజలు మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా మాతృభూమి సేవా సంఘం సభ్యులు నాగులాపల్లి నారాయణరావు, బెవర కూర్మారావు మాట్లాడుతూ ఆ కుటుంబానికి ప్రతి నెల నిత్యావసర సరుకులుతో పాటు వారి కుమార్తె విద్యకు అన్ని విధాలుగా సహకారం చేస్తామని భరోసా ఇచ్చారు. నిస్వార్థంగా పోలీసు ఉద్యోగం చేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపి సేవా చేయడంలో ముందున్న వృద్ధ మిత్ర కో ఆర్డినేటర్ ఎఎస్ ఐ కామేశ్వరరావు మాకు ఆదర్శం అన్నారు. ఆయన స్ఫూర్తితో ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులు పోలయ్య వలస యువత తదితరులు పాల్గున్నారు.

# అయ్యగారి వంతయ్యింది.. ఇక అమ్మగారి తంతు...

**– భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దండుకో దోచుకో.. – జడలు విప్పుతున్న అవినీతి దందా**








**భోగాపురం, జనవరి 7, మేజర్ న్యూస్ :** భోగాపురంలో విమానాయాన రంగానికి రెక్కలు వచ్చాయన్నమాట ఎంత వాస్తవమో.. ఈ ప్రాంతంలో భూదందాలకు కూడా అంతకు ధీటుగా రెక్కలు రావడం ఈ ప్రాంతానికి పట్టిన దరిద్రమనే చెప్పొచ్చు. వాడిపోతే వీడు.. వీడు పోతే వాడు.. ఇలా అవినీతి చిట్టాలో పేర్లు లిఖించబడుతున్నాయే గాని వస్తున్న కొత్త రెక్కలు కూడా అవే బాటలో పయనిస్తున్నాయి. ఇంతకీ ఆ అవినీతి మాయాజాలం ఎక్కడో.. ఆ తిమింగలాల పొట్ట కోస్తే నోట్ల కట్టలు ఎలా బయటపడ్డాయో అందరికీ తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఇటీవల ఏసీబీ దాడులు చేపట్టిన నేపథ్యంలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన తీరును అధికారులే బట్టబయలు చేశారు. భోగాపురం సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, అనుచరులపై జరిగిన ఏసీబీ సోదాల్లో చర, స్థిర ఆస్తులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతమున్న సబ్ రిజిస్ట్రార్ జరిగిన సంఘటన తర్వాత ఆరోగ్యం బాగోలేదని చెబుతూ సెలవులోకి వెళ్లిపోయారు. ఇక ఆయన స్థానంలో ప్రస్తుతమున్న అధికారిపై తీవ్రస్థాయి ఆరోపణలు రావడంపై మరోసారి ఏసీబీ అధికారులు భోగాపురంపై ఫోకస్ పెట్టారు. ఎవడైతేనేం తేల్చుకుందాం రా అంటూనే అంగుళానికొక రేటు, గజానికో రేటు వేస్తూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారిని వేధిస్తుందంటూ పలువురు బహిరంగంగానే చెప్పుకొస్తున్నారు.

అక్కివరం గ్రామానికి చెందిన ఓ రైతు ఆరు సెంట్లు భూమి కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వస్తే రూ. 30వేలు ఇవ్వాల్సిందేనని, లేదంటే ఫైల్ కదిలేదే లేదని చెప్పడంపై ఆ రైతు నోరెళ్లబెట్టి బయటకు వచ్చేసాడు. 6 సెంట్లు భూమికే ఇఇంతటి డిమాండ్ ఉంటే, ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఒకటి రెండు రోజులుగా పదుల సంఖ్యలో రైతులు, మధ్యవర్తులు సైతం కార్యాలయంలో జరుగుతున్న దందాలను బయట ఒక్కొక్కటిగా గుప్పిస్తున్నారు. దీనిపై నిఘా నేత్రం తేరి చూస్తుందని, తప్పు చేసిన వారిని ఏ ఒక్కరిని విడిచి పెట్టేదే లేదంటూ ఏసీబీ అధికారులే చెబుతున్నారు. ఇక అవినీతి ఆట కట్టేది ఎవరికి.. కట్టించేది ఎవరు.. వేచి చూడాల్సిందే.

## మిల్లర్లపై మంత్రి నాదేండ్ల ఆగ్రహం



**విజయనగరం జనవరి 6 : మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైస్ మిల్లర్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన బొండపల్లిలోని లక్ష్మనారాయణ మోడరన్ రైస్ మిల్లును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యాన్ని మర పట్టి ప్రభుత్వానికి అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి అసహనాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ విషయంలో ఎందుకు వెనుకబడ్డారని నిలదీశారు. ఇప్పటికి కేవలం 17 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో కూడా జిల్లాలోని మిల్లర్లకు వెసులుబాటు ఇచ్చామని, అయినప్పటికీ మిల్లింగ్ విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదని అన్నారు. రోజుకి 150 ఏసికేల చొప్పున మిల్లింగ్ చేయాలని, ఈ నెల 8 వ తేది లోగా 45,000 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని మిల్లర్లను మంత్రి ఆదేశించారు. గోదాములు, నిల్వ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని, ఎఫ్సిఐ అంశాన్ని కూడా పరిష్కరించామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యూ ఆర్ కోడ్ ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి మనోహర్ తో బాటు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, డిసిఎంఎస్ చైర్మెన్ గొంప కృష్ణ, జెసి సేధు మాధవన్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరావు తదితరులు ఉన్నారు.

## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



**గుర్ల, జనవరి6మేజర్ న్యూస్ :** రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం జరుగుతుందని రెవెన్యూ అధికారి కే.భరత్ అన్నారు. మంగళవారం పాలవలస గ్రామములో రెవెన్యూ శాఖ అధికారులు గ్రామ ప్రజా ప్రతినిధులు కలిసి రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖ అధికారి భరత్ మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ తాము పనిచేస్తున్నమన్నారు ఏదైనా లోటుపాట్లు వస్తే వాటిని సరి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, సర్పంచ్ వల్లూరు రాము, మాజీ ఎంపిటిసి బూర్లె శ్రీనివాసరావు, తెదేపా నేతలు డాక్టర్ సుంకరి రమణమూర్తి, అప్పలనాయుడు, గ్రామ కార్యదర్శి ప్రసాద్, గ్రామ రెవెన్యూ శాఖ అధికారి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## నేడు పూసపాటిరేగ, నాతవలస విద్యుత్ ఫీడర్లో సరఫరాకు అంతరాయం

**పూసపాటిరేగ, జనవరి 6, మేజర్ న్యూస్ :** మండలంలోని పూసపాటిరేగ రూరల్ ఫీడర్‌తో పాటు నాతవలస సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరాను తాత్కాలికంగా బుధవారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ దేవుడు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైళ్లకు చెట్లు అడ్డంకిగా మారడంతో లైన్లను సరి చేసే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పోష పార్టీ రాగా రూరల్ లీడర్ కు, అదేవిధంగా నాతవలస సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఈ అసౌకర్యాన్ని ఆయా ఫీడర్ల పరిధిలో ఉన్న గ్రామాలకు చెందినవారు గమనించాలని ఏఈ దేవుడు స్పష్టం చేశారు.

## మహిళ అభ్యున్నతే విజన్ బిల్డింగ్ లక్ష్యం

**– డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాస్ పాణి**



**బాడంగి, జనవరి 6, (మేజర్ న్యూస్) :** బాడంగి మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజన్ బిల్డింగ్ మాడ్యూల్‌ఉ2 నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి మంగళవారం డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాస్ పాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఏపీఎం ఏ. రత్న కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పీడీ గారు మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాల్లో వ్యక్తిగత కలలు, కుటుంబ కలలు, గ్రామాభివృద్ధి కలలను ఎలా సాధించాలన్న అంశంపై మహిళా సభ్యులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలు స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగితే ఆర్థికంగా స్వావలంబన సాధ్యమని తెలిపారు. డైరీ ఫారం, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, మిల్లెట్ కార్ట్, ఎగ్ కార్ట్ వంటి జీవనోపాధి అవకాశాలతో పాటు పి ఎం ఈ జి పి, పిఎంఎఫ్‌ఎం ఈ పథకాల ద్వారా 35 శాతం వరకు సబ్సిడీ పొందవచ్చని వివరించారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పండగ ముందే ధాన్యం డబ్బులు రైతులకు అందాలి

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి నాదెండ్ల మనోహర్





**విజయనగరం , జనవరి 6 : మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండగ ముందే ధాన్యం కొనుగోళ్ళు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసి, వారు నిజమైన పండగ జరుపుకునేలా చూడాలని పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో మంత్రి ఎం.డి. ఎస్.డిల్లీ రావుతో కలసి అధికారులతో ముఖా ముఖి చర్చించారు. ధాన్యం సేకరణ లో సమస్యలపై, గోడౌన్ స్పేస్ , మిల్లర్ల నుండి బి.జి ల సమస్య, స్టోరేజ్ సమస్య తదితర అంశాల పై ఆరా తీసారు. పౌర సరఫరాల ఎం.డి డిల్లీ రావు మాట్లాడుతూ ఎఫ్.సి.ఐ జనరల్ మేనేజర్ తో మాట్లాడి స్టోరేజ్ సమస్య లేకుండా చూస్తానని తెలిపారు.

మంత్రి మాట్లాడుతూ రైతులతో ఆర్.డి.ఓ లు స్వయంగా మాట్లాడి ఏదైనా సమస్య ఉంటె వెంటనే స్పందించాలని తెలిపారు. పండగ ముందే షెడ్యూల్ వేసుకొని వచ్చే 4,5 రోజుల్లోనే ధాన్యం కొనుగోళ్ళు చేయాలనీ, అలాగే చెల్లింపులు వెంట వెంటనే జరగాలని సూచించారు.

రైతుల్లో నమ్మకం కలిగేలా రెవిన్యూ అధికారుల చర్యలు ఉండాలన్నారు. క్షత్ర స్థాయిలో ఏదైనా సమస్య ఉంటె జేసి గారి దృష్టిలో పెట్టాలని అన్నారు. మిల్లర్లు మనం చెప్పినట్లు నడచుకోవాలని, అందులో ఎటువంటి రాజీ ఉండవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో నేల్లిమర్ల ఎం.ఎల్.ఏ లోకం నాగ మాధవి, జే.సి సేదు మాధవన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బి.శాంతి, ఆర్.డి.ఓ కీర్తి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కళ్ళల్లో ఆనందమే ముఖ్యం

- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
- భోగాపురంలో రైతులతో ముఖాముఖి
- పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్



**భోగాపురం, జనవరి 7: మేజర్ న్యూస్ :** రైతుల కళ్ళల్లో ఆనందమే మాకు ముఖ్యమని, ఎన్నికలకు ముందు ఏదైతే హామీ ఇచ్చామో అది నెరవేర్చడానికి శత శాతం ప్రయత్నిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. భోగాపురంలో ఆయన పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగమాధవితో కలిసి రైతులతో సమీక్షంచారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే మా ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయంటూ మంత్రి ముందు పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. పండగ ముందే షెడ్యూల్ వేసుకొని వచ్చే 4, 5 రోజుల్లోనే ధాన్యం కొనుగోళ్ళు చేయాలనీ, అలాగే చెల్లింపులు వెంట వెంటనే జరగాలని సూచించారు. క్షత్ర స్థాయిలో ఏదైనా సమస్య ఉంటె జే సి గారి దృష్టిలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగ మాధవి, పౌర సరఫరాల ఎం.డి డిల్లీరావు జే.సి సేదు మాధవన్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బి.శాంతి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, జనసేన నాయకులు బాసి దుర్గ, వందనాల రమణ, పల్లంట్ల జగదీష్, మట్ట అయ్యప్పరెడ్డి, పడాల శ్రీనివాసరావు, పల్ల రాంబాబు, కోట్ల రఘు, బాల అప్పలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



# పేదవాడు ఆనందంగా సంక్రాంతి జరుపుకోవాలి

### – మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, జనవరి 6, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మొదటిసారిగా విజయనగరంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొత్తఅగ్రహారం లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంఘం ఏర్పాటు జరిగి 92 సంవత్సరంలు పూర్తయిన సందర్భంగా ముచ్చటయిన ముత్యాలు ముగ్గులు, హరిదాసు సంకీర్తనలు, ఎడ్లు బళ్ళు, మహిళలకు ఆటల పోటీలు, రకరకాల పిండివంటలతో సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించే విధంగా ఘనంగా నిర్వహించారు. పేద కుటుంబ సభ్యులకు 92 రకాల నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగను పేదవారు కూడా చక్కగా జరిపించుకోవాలనే ఉద్దేశ్యంతో ఆర్యవైశ్య సంఘం 92 నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ సంఘం 1934 సంవత్సరంలో ఏర్పాటు జరిగిందని, పలు సేవా కార్యక్రమంలు చేపట్టి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా ముందుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. విశిష్ట అతిధిగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం చేసే అన్ని కార్యక్రమంలకు మా కుటుంబ సహాయ సహకారంలు ఎప్పుడు ఉంటుందన్నారు. సంఘం అధ్యక్షుడు రవ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమంలకు సహాయ సహకారాలు అందిస్తున్న సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కాపుగంటి రవి, కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్, ప్రాజెక్ట్ చైర్మన్ మామిడిపాక జగన్మోహనరావు, కో చైర్మన్లు బొడ్డు శ్రీనివాస్,_.వి. శ్రీనివాస్ జిల్లా సంఘం అధ్యక్షులు చెరుకూరి నాగరాజు, రూరల్ సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కాపుగంటి శ్రీనివాసరావు,బొడ్డు సత్యనారాయణ, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడుకొండలు,వాసవి చారిటీ మిత్రుల గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు విజ్జపు విజయ్ కుమార్, బాలాజీ మార్కెట్ అధ్యక్షులు బుడ్డేపు వెంకటరావు, చెన్నయశెట్టి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం నూతన చట్టంపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి : జిల్లా డుమా పిడి





**బొబ్బిలి, జనవరి 06: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో గున్న తోటవలసి గ్రామంలో మంగళవారం క్యాటిల్ షెడ్ను జిల్లా డుమా పిడి ఎస్ శారదా దేవి తనిఖీ చేసారు. అనంతరం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపాధి సిబ్బంది తో నూతన చట్టంపై మరియు మార్చి 31 లోపు చేయవలసిన పనులన్నీ కూడా అవగాహన గురించి తెలియపరిచి ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ఓ కిరణ్ కుమార్, ఎంపీడీవో పి.రవి కుమార్, ఏపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార చట్టంపై అవగాహన



**చీపురుపల్లి డిసెంబర్ 6 మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై మంగళవారం స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ లకు, బోధనేతర సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా సమన్వయ అధికారి ఎం మాణిక్యం పాల్గొని సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాణి శ్రీ, పలు కళాశాలల ప్రిన్సిపల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలి

### – వ్యవసాయ అధికారిణి అనురాధ



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** రబీ పంట సాగులో ముఖ్యంగా మొక్కజొన్నలో యూరియా వినియోగం తగ్గించుకోవాలని వ్యవసాయ అధికారినణి అనురాధ రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలో పెదమానాపురంలో మొక్కజొన్న, మినుము పెసర అపరాలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న సాగులో యూరియా వినియోగం తగ్గించి, డిఏపి, పొటస్ తగు మోతాదులో వినియోగించడం, అలాగే పోషక లోపాలను గుర్తించి పిచికారి చేయడం వలన అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు.అలాగే మొక్కజొన్న పంటకు సంబంధించి రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది సూచనలు మేరకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉద్యానవన శాఖ అధికారిణి కొబ్బరి పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ వరలక్ష్మి పలువురు రైతులు పాల్గొన్నారు.

## జానపద దేశభక్తి గిరిజన నృత్యాల పోటీలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మండల స్థాయి జానపద దేశభక్తి గిరిజన నృత్యాల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉపవిద్యా శాఖ అధికారి పర్రి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం అధ్యక్షతన పోటీలు జరిగాయి. పోటీలను బౌరోతు శంకరరావు నిర్వహించారు.

## ఆట పాటలు ద్వారా విద్యాబోధన చేయాలి

### డిప్యూటీ డీఈఓ నారాయుడు



**సీతంపేట జనవరి 6 మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో సరిగ్గా చదవడం సులభంగా రాయడం ప్రాథమిక గణితం చేయడం ఆటల ద్వారా విద్య నేర్పడా నికి ఉపాధ్యాయులు ప్రయత్నం చేయాలని డిప్యూటీ డీ ఈ ఓ పి నారాయుడు ఆదేశించారు.మంగళవారం సిరికొండ జీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారి వారి ఆశయాలు మేరకు ప్రాథమిక విద్య బలపడాలన్నారు. జాదూయి పిటారా టిఎల్ఓఎం ద్వారా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన జరగాలన్నారు. జాదూయి పితా రో ఆట ఒకథ ఒపాట ఒగణితం౦ా బలమైన విద్యా పునాది పిల్లల్లో కలుగజేయాలి జాదూయి పి తా రా (టి ఎల్ ఎం బాక్సు) అంటే మాయ పెట్టి అని అర్థం. రంగురంగుల బొమ్మలతో కూడిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ముస్తాబు కార్యక్రమం పాఠశాలలో అమలవుతుంది.విద్యార్థుల హాజరు 100% ఉంది. పాఠశాలని పరిశుభ్రంగా అందంగా తయారు చేయాలని సూచించడమైనది.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కును లబ్ధిదారుకుపంపిణీ

### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చందర్





**పార్వతీపురం, జనవరి 06, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో పంపిణీ చేసిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర లబ్ధిదారులు వివరాలు పార్వతీపురం మండలం పుట్టూరు గ్రామానికి చెందిన పత్తి గొల్ల రామారావు కుటుంబ సభ్యులకు 1,22,,974 రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. పార్వతీపురం మండలం కారడవలసిన గ్రామానికి చెందిన అంబటి గౌరీ శంకర్రావు కుటుంబ సభ్యులకు 1,10343రూ, చెక్కులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర గారు అందజేశారు. సీతానగరం మండలం గుచ్చిమి గ్రామానికి చెందిన టి. వెంకట నాయుడు కుటుంబ సభ్యులకు65,447రూ,,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. సీతానగరం మండలం లక్ష్మపురం గ్రామానికి చెందిన మండలమహేశ్వరావుకు 32,708రూ,చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు.సీతానగరం మండలం లక్ష్మపురం గ్రామానికి చెందిన ఉన్న కొండలరావుకు 40,000రూ,, చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అందజేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి,ఎమ్మెల్యే విజయచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.. జిల్లావ్యాప్తంగా నృత్యపోటీల నిర్వహణ

– నృత్య పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు – అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, జనవరి 6 : మేజర్ న్యూస్ :** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఃసంక్రాంతి సంబరాలు–2026ః పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నృత్య పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. జిల్లాలోని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీలు నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ పోటీలను రెండు కేటగిరీలలో నిర్వహించాలని, పిల్లల విభాగం (15 సం.ల లోపు వయస్సు గల వారు ) మరియు జనరల్ విభాగం (15 సం.ల కంటే ఎక్కువ వయస్సు గల వారు ) కింద నిర్వహించబడాలని తెలిపారు. ఈ నృత్య పోటీల్లో సినిమా నృత్యాలకు కచ్చితంగా అనుమతి లేదని, కేవలం గిరిజన నృత్యాలు, జానపద నృత్యాలు మరియు దేశభక్తి నృత్యాలు మాత్రమే ప్రదర్శించవలసి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మొదట మండల స్థాయిలో పోటీలను జనవరి 7 లోగా నిర్వహించాలని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు చెప్పారు. మండల స్థాయి విజేతల వివరాలను అదే రోజున నిర్దేశించిన ప్రొఫార్మాలో జిల్లా నోడల్ అధికారికి ఎంపీడీఓలు సమర్పించాలని తెలిపారు. మండల స్థాయి విజేతలకు జిల్లా స్థాయి పోటీలు జనవరి 9వ తేదీన మధ్యాహ్నం 3:00 గం.లకు నిర్వహించ బడతాయని అన్నారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ క్రింది విధంగా నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని వివరించారు.

ప్రథమ బహుమతి: రూ. 5,000

ద్వితీయ బహుమతి: రూ. 2,500/–

తృతీయ బహుమతి: రూ. 1,500/–లిఈ కార్యక్రమ నిర్వహణకు గాను జిల్లా పాఠశాల విద్యా అధికారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అందరూ ఎంపీడీఓలు, ఎంఈఓలు మరియు సాంస్కృతిక కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. మండల స్థాయి నుంచి ప్రతిభావంతులైన కళాకారులు పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

## ఆటో డ్రైవర్లకు ఖాకి చొక్కాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





పార్వతీపురం, జనవరి 06, మేజర్ న్యూస్ : గత ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినప్పటికీ ఆటో డ్రైవర్లకు చంద్రబాబు ప్రభుత్వం ప్రతిఏటా 15000 చొప్పున నగదు మొత్తాన్ని చెల్లిస్తుందని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పేర్కొన్నారు పార్వతీపురం లోని శ్రీజన్ స్కూల్లో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఖాకి చొక్కాల కంపెనీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆటో డ్రైవర్లను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారి కష్టసుఖాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ శ్రీ శక్తి పథకం ప్రవేశ పెట్టడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీ తగ్గి ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ఆదుకోవాలని లక్ష్యంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. గత ఎన్నికల్లో ఆటో డ్రైవర్ల అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచారని వారంతా సంతోషంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

వాహనాలకు ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్సు తదితర పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకుని వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీజన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు, స్కూల్ సిబ్బంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు చేతికి (రాజముద్ర పట్టాదారు పుస్తకాలు : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి, జనవరి 6, మేజర్ న్యూస్ :** రాజముద్ర వేసి రాజసంగా రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని...ఈనేపధ్యంలో రైతులకు భూహక్కుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొల గిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్ర తో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడించారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామం లో ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంగళవారం రైతులకు పంపిణీ చేశారు.అదే విధంగా గరుగు బిల్లి గ్రామంలో దాదాపు 53 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న మండల విద్యాశాఖ కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభానికి సంబంధించి ఎమ్మెల్యే జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ అధ్య క్షలు ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రైతు సంక్షమమే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్త కాలను అదునాతన సాంకేతికతో రూపొందించి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భూమి విస్తీర్ణంతో పాటు భూమికి సంబంధించిన మ్యాప్ మరియు భద్రత కోసం క్యూ ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. భూమిపై రైతులకు పూర్తి హక్కు కల్పించడమే కాకుండా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పారద ర్శకమైన రికార్డులను అందించడమే ఈ నూతన పాసు పుస్తకాల లక్ష్యం అని తెలిపారు.ఎంపీపీ ఉరిటి రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ప్రాజెక్టులో భాగముగా రైతులకు ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పాసు పుస్తకాల్లో ఏమైనా తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందవద్దని తప్పులను సరి చేసేందుకు రెవిన్యూ అధికా రులు తగు చర్యలు చేపట్టను న్నారని ఎంపీపీ రామారావు పేర్కొ న్నారు.ఈసమావేశంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయ ణస్వామి,నాగూరు ఎంపిటిసి సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),ముదిలిబాబు విజయ వాంకుసం, కొత్తూరు కుడి కాలువ నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు,మాజీ ఎంపీపీ ద్వారపు రెడ్డి ధనుజయరావు, టిడిపి నాయ కులు ఎడ్ల శ్రీనివాసరావు, నల్ల తిరు పతినాయుడు, పి ఏ సి ఎస్ అధ్యక్ష లు పెద్దింటి పూర్ణచంద్రరావు,గుంట్రెడ్డి అప్పలనాయుడు, బొంగు నారాయ ణస్వామి, సర్పంచ్ లు బొంతాడ మహేశ్వరరావు (మహేష్),బోను చంద్రి నాయుడు,గొట్టాపు తేజేశ్వర రావు, బోను సత్యనారాయణ మాస్టారు, శివ్వాం సర్పంచ్ ప్రతినిధి రాయల పెంటయ్య, పల్ల మోహన రావు, మండల తహసిల్దార్ పాము బాల, ఎం ఈ వో పి జోగారావు, రెవెన్యూ పరిశీలకులు తాలాడ రామారావు,డిప్యూటీ తహసిల్దార్ మారుతీరావు, గ్రామ రెవిన్యూ అధికారి ఉద్దవోలు కరుణాకర్, పంచాయితీ కార్యదర్శి నీరస రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమసావిత్రి భాయి పూలె లెగసి అవార్డు గ్రహీత అమ్మరాజులు




పార్వతీపురం, జనవరి 06, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓరూట్ ఎన్జీవో ఆధ్వర్యంలో, మిస్టర్ రమేష్ అ తోట, ఎ.ఐ.బేమ్సెఫ్ అధ్యక్షతన జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, ఐసిడిఎస్ ఎక్సటెన్షన్ ఆఫీసర్, శ్రీమతి అమ్మరాజులు కు సావిత్రిబాయి పూలే లెగసీ రాష్ట్ర ఉత్తమ లెగసీ అవార్డు ,లభించింది. మాతా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, బాల్య విద్య, మహిళాఉశిశు సంక్షమ రంగాల్లో విశేష సేవలు అందించిన ఐసిడిఎస్కు చెందిన ప్రతిభావంతమైన సేవలకుగాను, శ్రీమతి అమ్మరాజులు కి సావిత్రిబాయి పూలే లెగసీ రాష్ట్ర ఉత్తమ ఎక్సలెన్స్ అవార్డును, స్త్రీలు మరియు పిల్లలు పైన చేస్తున్న సర్వీసుగాను ఈ అవార్డును ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు.సావిత్రిబాయి పూలే విద్యా, సామాజిక సంస్కరణల ఆశయాలను స్మరిస్తూ ఈ అవార్డు కార్యక్రమం అత్యంత గౌరవప్రదంగా నిర్వహించబడింది. మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా, అమ్మరాజులు నిస్వార్థ సేవలు, వినూత్న బోధనా పద్ధతులు, మరియు ఐసిడిఎస్ ద్వారా గ్రామస్థాయిలో పిల్లల సమగ్ర అభివృద్ధి, మహిళా సాధికారతకు చేసిన నిరంతర కృషికి గాను ఆమెను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫెసర్ రజిని లేమి , డాక్టర్ పూర్ణచంద్ర డిఐజి రిటైర్డ్ మరియు లక్ష్మీ రాజారావు ఎక్స్ ఎమ్మెల్యే సామాజిక సామాజిక సంస్కర్తలు మరియు విశిష్ట అతిథులు పాల్గొని, దేశ నిర్మాణంలో ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తల సేవలు అత్యంత కీలకమైనవని ప్రశంసించారు. ఆరోగ్యవంతమైన, విద్యావంతమైన సమాజ నిర్మాణంలో వారి పాత్ర అమూల్యమని వక్తలు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలకు గౌరవంగా ఈ అవార్డును ప్రదానం చేయడం సమాజ మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి సావిత్రిబాయి పూలే విలువలను ఆచరణలో నిలుపుకోవాలని పిలుపునిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..

**– ఎంపీపీ ఉరిటి రామారావు, నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు – విద్యుత్తు చార్జీలు తగ్గించడం కూటమి ప్రభుత్వశీకే సాధ్యం – రైతుల భూ హక్కులకు మరింత భద్రత కే పాస్ పుస్తకాలు పంపిణీ**



గరుగుబిల్లి, జనవరి 6, మేజర్ న్యూస్ : దేశంలోనే విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వా నికే దక్కుతుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడ మీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు అన్నారు.గరుగుబిల్లి మండల కేంద్రంలో మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు విద్యుత్ చార్జీల నుండి ఉపశమనం కల్పించేందుకు ప్రతి యూనిట్ కు 13 పైసల వంతున చార్జీలు తగ్గించడం జరిగిందన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని ఎంపీపీ రామారావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడ మీ డైరెక్టర్ అంబటి రాంబాబులు పేర్కొన్నారు.గత ప్రభుత్వం ప్రజలపై కోట్ల రూపాయలు భారాన్ని మోపి తే ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ చార్జీల ను తగ్గించడం జరిగిందని తెలిపారు. రైతులకు సంబంధించిన భూహక్కు లకు మరింత భద్రత కల్పించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.ఇందులో భాగంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్త కాలు రైతులకు అందించడం జరుగు తుందన్నారు.రైతు భూహక్కులకు పూర్తి భద్రత కల్పిస్తూ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించడం రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తు న్నారన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థి తి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నడిపి స్తున్నారని పేర్కొన్నారు.అదే విధంగా సోలార్ పవర్ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడు తుందని ఎంపీపీ రామారావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరె క్టర్ అంబటి రాంబాబులు స్పష్టం చేశారు.

# సీఎం దూరదృష్టి,పట్టుదల, చిత్తశుద్ధికి ప్రతీక...

**– భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం – అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్తిబాబు**



గరుగుబిల్లి, జనవరి 6,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి పట్టుదల చిత్తశుద్ధికి ప్రతీక భోగా పురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమా నాశ్రయమని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యు లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) స్పష్టం చేశారు.మండల పరిధిలోని చిలకాము గ్రామంలో మంగళవారం మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ దిశగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాలలో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయము ఒకటని పేర్కొ న్నారు.ఈప్రాజెక్టుకు కర్త,కర్మ, క్రియ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సత్తిబాబు వెల్లడించారు.శ్రీకాకుళం, ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు సమాన దూరంలో ఉండే భోగాపురం ప్రాంతంలో ఎంపిక చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో విమానా శ్రయము నిర్మించాలని దూర దృష్టితో నిర్ణయం తీసుకోవడం జరిగింద న్నారు. విశాఖపట్నం విమానా శ్రయం నేవీ పరిధిలో ఉండటం వల్ల విస్తరణకు అవకాశం లేకపోవడంతో పాటు నగర మధ్యలో ఉండడంతో భవిష్యత్తులో పెరుగుతున్న ప్రయాణ అవసరాలను తీర్చడం అసాధ్యమవుతుందని గ్రహించి భోగాపురంలో గ్రీన్ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్ర యంకు శ్రీకారం చుట్టడం జరిగింద న్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి విలువైన సమయం వృధా అయ్యిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తదుపరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడం జరిగింద న్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి భోగాపురం విమానాశ్రయం సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకు వెళ్ళ డం మరియు కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహననాయుడు వ్యక్తిగతంగా తీసుకున్న శ్రద్ధ ఫలితం గా ఈప్రాజెక్టుకు అవసరమైన అన్ని సాంకేతిక పరిపాలన అనుమతులు రావడం జరిగిందన్నారు ఫలితంగా కేవలం 18 నెలల్లోనే దాదాపు తొంబై శాతం పైబడి పనులు పూర్తయ్యాయ న్నారు.ఫస్ట్ ఫ్లైట్ ట్రయల్ రన్ విజయ వంతమై రాష్ట్ర అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కారణంగానే ఉత్తరాంధ్ర ప్రాంతం భవిష్యత్తులో పారిశ్రామిక ఆర్థిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) పేర్కొన్నారు.

## అగ్నిప్రమాదంలో గాయపడిన తేజశ్రీకి అండగా నిలిచిన వివేకానంద హైస్కూల్ మరియు పెద్దంచు మిత్ర బృందం



పాలకొండ, మేజర్ న్యూస్ : ఇటీవల అగ్ని ప్రమాదం లో గాయపడిన తేజశ్రీ కి వివేకానంద హై స్కూల్ మరియు పెద్దంచు మిత్ర బృందం అండగా నిలిచి తమ ఉదారత ను చాటుకున్నారు. పాలకొండలోని వెంకంపేట స్కూల్లో మూడవ తరగతి చదువుతున్న కొత్తవీధికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక తేజశ్రీ ఇంటిలో అగ్నిప్రమాదంకి గురై తీవ్రంగా గాయపడింది. చికిత్స కోసం 15 లక్షల రూపాయలు అవసరం అయిన సమయంలో ప్రముఖ విద్యాసంస్థ వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్ గవర పారినాయుడు ఆధ్వర్యంలో స్టాఫ్, స్టూడెంట్స్ కలిసి 1,02,050 రూపాయల సహాయాన్ని చిన్నారి తల్లి చిన్నమ్మడు, తండ్రి గోవిందరావుకి అందించారు. పాలకొండలోని పెద్దంచు మిత్రబృందం అంతా కలిసి ప్రముఖ వ్యాపార, రాజకీయవేత్తలు తుమ్మగుంట అయ్యప్ప శంకర్, కడగల రమణ మరియు గవర పారినాయుడు ఆధ్వర్యంలో 70,500 రూపాయలు తమ వంతు సాయంగా అందించారు. దాతలు ఎవరైనా ఆ చిన్నారి పాపకు సహాయం అందించాలంటే ఈ ఫోన్ పే నెంబర్ కు 9676192079(రామకృష్ణ) స్క్రీన్ షాట్ తమకు పెట్టగలరని వారు కోరారు.

## గరుగుబిల్లిలో ప్రభుత్వ విప్ జగదీశ్వరికి ఘన సన్మానం



గరుగుబిల్లి,జనవరి 6, మేజర్ న్యూస్ : కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరిని మంగళ వారం మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఎర్ర శ్రీనివాస రావు, నల్ల తిరుపతినాయుడులు ఘనంగా సన్మానించారు.ఈమేరకు మండల కేంద్రం లోని సర్వ శిక్ష ద్వారా దాదాపు 53 లక్షల రూపా యల వ్యయంతో నిర్మాణం చేపట్ట నున్న మండల విద్యాశాఖ కార్యా లయ భవన నిర్మాణం పనులు ప్రారంభానికి సంబంధించి శంకు స్థాపన కార్యక్రమానికి కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వచ్చిన నేపథ్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, నల్ల తిరుపతినాయ డులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, నల్ల తిరుపతినాయుడులు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్య క్రమంలో స్థానిక ఎంపీపీ ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు,రాష్ట్ర టిడిపి నాయ కులు మరడాన తవిటినాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణ స్వామి,ద్వారపురెడ్డి సత్యనారాయ ణ (సత్తిబాబు),ముదిలిబాబు విజయవాంకుసం, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనంజయరావు, ఎంపిటిసి సభ్యులు మరడాన సింహా చలంనాయుడు, రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్), బోను చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణమ్మ 13 వర్ధంతి ఘన నివాళి



సీతానగరం సీతానగరం జనవరి 6 మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ మార్పు బాలకృష్ణమ్మ 13వ వర్ధంతి సందర్భంగా మండలంలో ఏపిటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయ సంఘాలకు ఉపాధ్యాయులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవఅధ్యక్షులు ఆర్ ఉమామహేశ్వరరావు, అధ్యక్షులు పోల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యం నాయుడు మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.కూర్మి నాయుడు మరియు జిల్లా మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం రూపకల్పన

**– గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



**సీతంపేట జనవరి 6మేజర్ న్యూస్ :** గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానం నేటి తరానికి తెలియజేసే విధంగా ట్రైబల్ మ్యూజియాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసినట్లు గిరిజన సంక్షమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం సీతంపేట పీఎంఆర్సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి, పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సంస్కృతి ఎంతో పురాతనమైనదని, విశిష్టత కలిగినదని పేర్కొన్నారు. గిరిజనుల జీవన విధానం, సంప్రదాయాలు, ఆచారాలు, పండుగలు, కళారూపాలు వంటి అంశాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మ్యూజియం ద్వారా గిరిజనుల గొప్పతనాన్ని సమాజానికి తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన నాలుగు ప్రత్యేక బ్లాకులను మంత్రి సందర్శించారు. సందర్శకులను ఆకట్టుకునే విధంగా మ్యూజియాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దినట్లు మంత్రి తెలిపారు. మ్యూజియంలో ప్రపంచ గిరిజన జాతులు బ్లాక్, భారతదేశంలోని గిరిజన జాతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన జాతులు, జిల్లాలో నివసించే స్థానిక గిరిజన జాతులు అనే బ్లాక్ లు ఏర్పాటు చేసి ఆయా గిరిజన జాతుల సంస్కృతి, సంప్రదాయాలు, వేషధారణ, జీవన శైలి ప్రతిబింబించేలా చిత్రపటాలను ఏర్పాటు చేశారు. అలాగే గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను చాటిచెప్పేలా విప్లవ చరిత్రకు సంబంధించిన ఛాయాచిత్రాలను ప్రదర్శనకు ఉంచారు. గిరిజనుల కలలు, కళలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే విధంగా పూర్వకాలంలో వారు వినియోగించిన ఆభరణాలు, వంట పాత్రలు, ఆయుధ సామాగ్రి, వ్యవసాయ పనిముట్లు, సాంప్రదాయ వాయిద్య పరికరాలను మ్యూజియంలో ప్రదర్శించడం జరిగింది. ఈ మ్యూజియం గిరిజన సంస్కృతికి ప్రతీకగా నిలవడమే కాకుండా విద్యార్థులు, పరిశోధకులు, పర్యాటకులకు



విజ్ఞాన కేంద్రంగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీవో చిన్నబాబు, పీహెచ్‌వో ఎస్.వి.గణేష్, పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పడాల భూదేవి, ఎంఎంసీ చైర్మన్ సంధ్యారాణి, టీడీపీ నాయకురాలు తేజోవతి, సీతంపేట తహసిల్దార్ శ్రీకన్య ఐటీడీఏ టీడీపీ కోఆర్డినేటర్ ఐ పవన్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మీకు చెక్ బుక్ లేదా? అయితే డబ్బులు ఇవ్వలేం

**సీతానగరం యూనియన్ బ్యాంకు సిబ్బందిసమాధానం**




**సీతానగరం జనవరి 6 మేజర్ న్యూస్ :** కాయ కష్టం చేసుకుంటూ జీవనం గడుపుతూ కడుపు కట్టుకొని ఏ అవసరంకైనా ఉపయోగపడుతుందని భావనతో తన అకౌంట్‌లో దాచుకుంటూ అవసరానికి బ్యాంకు వెళ్లి డబ్బులు తీయడానికి ప్రయత్నించగా సిబ్బంది చెప్పిన సమాధానంతో మహిళ ఏం చేయాలో అర్థం కాక తెలియని పరిస్థితిలో ఉండి పోవాల్సిన పరిస్థితి దాపురించింది వివరాల్లోకి వెళితే రామవరం పంచాయతీ, రెడ్డివానివలస చెందిన రెడ్డి విజయ లక్ష్మ, 052210100052722.నెంబర్ సీతానగరం యూనియన్ బ్యాంకు ఖాతాకలిగి ఉన్నారు,కొంత నగదు అవసరపడి సదరు బ్యాంకు వెళ్లి సిబ్బందిని కొంత నగదు ఇప్పించాలని కోరితే చెక్ బుక్ తప్పనిసరిగా ఉండాల్సిందే లేకుంటే డబ్బులు ఇవ్వమని తెగేసి చెప్పడం భావ్యం కాదని, ఎప్పుడో సంవత్సరానికి 2,లేదా 3సార్లు డబ్బులు తీసుకునే వారికి, ఖాతాలో సరిపడా నిల్వ లేని వారికి కూడా చెక్ బుక్ అంటూ నిబంధనలు పెట్టడం సరికాదు అని ఆమె ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మా ఖాతా దారులే మా దేవుళ్ళుఅని,ఖాతా దారులతో సౌమ్యంగాను, మర్యాదపూర్వకంగా నడుచుకుంటామని స్లోగన్ లు గోడలకే పరిమితం అని బయట చెప్పేది ఒకటి, లోపల జరిగేదిఇంకోటి లా వ్యవహారం వుంది, బ్యాంకు అధికారులు, సిబ్బంది ఇప్పటికైనా ఖాతాదారులతో మంచిగా మెలగి నాణ్యమైన సేవలు అందించాలని పలువురు యూనియన్ బ్యాంకు ఖాతాదారులు విజ్ఞప్తి చేసారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఉద్బోధ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాబోయే కామన్వెల్త్ గేమ్స్‌లో మన విద్యార్థులు బంగారు పతకాలు సాధించడమే పరమావధి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి క్రీడా శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులకు ఉద్బోదించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, క్రీడల విప్లవానికి శ్రీకారం చుట్టాలని హితవు పలికారు. అంతర్జాతీయ క్రీడా వేదికలపై మన జిల్లా విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయడమే లక్ష్యంగా ముందుకుసాగాలని దిశా నిర్దేశం చేశారు. పాలకొండ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తో కలిసి మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, క్రీడా విభాగం నూతన ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు. విద్యార్థులకు క్రీడల్లో కేవలం నామమాత్రపు శిక్షణ కాకుండా, ప్రతి విద్యార్థికి ఉన్న ఆసక్తిని బట్టి క్రీడలను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ క్రీడల్లో మన దేశానికి ఎక్కువ మెడల్స్ వచ్చే అవకాశం ఉందో గుర్తించి, ఆయా విభాగాల్లో పిల్లలకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. చదువుతో సమానంగా క్రీడలకు కూడా తగిన ప్రాముఖ్యతను ఇస్తూ, ప్రతి ఆటకు ఒక



ప్రత్యేక సిలబస్ రూపొందించాలని అన్నారు. తద్వారా ప్రతి రోజూ క్రమశిక్షణతో కూడిన ప్రాక్టీస్ చేయిస్తారని, ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఒక గంటను స్పోర్ట్స్ అవర్ గా కేటాయించి, పిల్లల శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలని చెప్పారు. ప్రతి విద్యార్థి తాను ప్రతిరోజూ నేర్చుకున్న అంశాలను డైరీలో నమోదు చేయడం ద్వారా తమ ప్రగతిని తామే సమీక్షంచు కోవడం జరుగుతుందని అన్నారు. చదువు మాదిరిగా క్రీడల్లో కూడా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ వివరించారు. జిల్లాలోని క్రీడా శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి, క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిభ ఉన్న పిల్లలను చిన్నతనం నుండే గుర్తించి, వారికి సరైన పోషకాహారం, శిక్షణ అందిస్తే కామన్వెల్త్ గేమ్స్‌లో బంగారు పతకాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ్.శ్రీధర్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మధరావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో మత్స్య సంపద పెంపు

**– ఐటీడీఏ పరిధిలో చేప పిల్లల విడుదల**

**– మంత్రి గుమ్మడ సంధ్యారాణి**



**సీతంపేట, జనవరి 06 మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధిని పెంపొందించే దిశగా మత్స్య శాఖ కీలక అడుగు వేసింది. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో ఐటీడీఏ సీతంపేట పరిధిలో ఉన్న వివిధ గిరిజన గ్రామాల్లోని 563 చెరువులలో మొత్తం 14,26,600 చేప పిల్లలను మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షమ శాఖ, గిరిజన సంక్షమ శాఖ మాత్యులు గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ఎమ్మెల్యేనిమ్మక జయకృష్ణ , జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి తో కలిసి విడుదల చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా, గౌరవ గిరిజన సంక్షమ శాఖ మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ తో కలిసి ఈరోజు సీతంపేట ఐటీడీఏ పార్క్ చెరువులో 8,000 చేప పిల్లలను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ జిల్లా మత్స్య శాఖ అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది ఈ చేప పిల్లల విడుదల ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఐటీడీఏ పరిధిలోని అన్ని చెరువుల్లో చేప పిల్లల పంపిణీ సజావుగా సాగేలా మత్స్య శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంద నీ ఐటీడీఏ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు.

# సూరంపేటలో రైతులకు పూర్వ అభ్యస గుర్తింపుపై శిక్షణ



**సీతానగరం జనవరి 6 మేజర్ న్యూస్ :** మండలం సూరంపేట గ్రామం లో ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం లో భాగంగా రైతులు కు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆదివారంలో పూర్వ అభ్యస గుర్తింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలోజిల్లా వనరులు కేంద్రం నుండి విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు శారద కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొని కార్యక్రమం లో మాట్లాడుతూ రైతులు కు డ్రమ్ సీడర్ ఉపయోగించి వరి సాగు ఉపయోగాలు వివరించారు డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగుకు నార్లు పెంచుకోవాల్సిన అవసరం లేదు. నాటు వేసే పని లేదు. కాబట్టి నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చు. సంప్రదాయ పద్ధతిలో వరి సాగుకు ఎకరానికి 25 నుంచి 30 కిలోల విత్తనం అవసరమవుతుంది. అదే డ్రమ్ సీడర్ పద్ధతిలో అయితే ఎకరానికి 8 నుంచి 12 కిలోల విత్తనం సరిపోతుంది. ఒక నిర్దిష్ట దూరంలో డ్రమ్సీడర్ ద్వారా విత్తనం వేయవచ్చు. కాబట్టి గాలి, వెలుతురు బాగా ప్రసరించి చీడపీడల సమస్య తగ్గుతుంది. ముఖ్యంగా సుడిదోమ ఉధృతి తక్కువగా ఉంటుంది. కలుపు నివారణకు వరిసాళ్ల మధ్య కోనో వీడర్ (కలుపు తీసే యంత్రం) నడపవచ్చు. దీని ద్వారా కలుపును సేంద్రియ ఎరువుగా మార్చుకోవడానికి అవకాశం ఉంది. అంతర కృషి వల్ల పిలకల శాతం బాగా పెరిగి అధిక దిగుబడి పొందవచ్చు. వర్షాలు కురవడం ఆలస్యమైనా, కాలువల ద్వారా నీటి విడుదల సకాలంలో జరగకపోయినా, ముదురు నార్లు నాటిన వరిలో దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. అలాంటి పరిస్థితుల్లో డ్రమ్ సీడర్ పద్ధతిని అనుసరించవచ్చు. నాటు వేసిన వరి కన్నా 8 నుంచి 10 రోజులు ముందే డ్రమ్ సీడర్తో వేసిన వరి కోత వస్తుంది.అని తెలిపారు తదుపరి డ్రమ్ సీడర్ ద్వారా నాటిన వరి పంట క్షత్ర పర్యటన చేసారు అలాగే ఎజని శాస్త్రవేత్త అమృత వీణ గారు అపరాలు లో కీటక యాజమాన్యం గురించి వివరిస్తూ పెసర లో రసం పీల్చే పురుగులు నివారణకుమోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేటు 1 గ్రా. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి వీటిని నివారించవచ్చును తెలిపారు.తదుపరి బంతి, మిరప నారు రైతులు కు ఇవ్వడం జరిగింది మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గోగు విస్తరణ కార్యక్రమం జరుగుతుంది అని ప్రస్తుతం మంచి ధర లభిస్తుంది అని క్వింటా కు మద్దతు ధర 5650 గా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే టిడిపి లక్ష్యం

– శిక్షణా తరగతుల్లో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 6, మేజర్‌న్యూస్:** టిడిపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రటరీల కోసం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు అందేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, వాటిని ప్రజలకు వివరించగలిగే విధంగా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్రమశిక్షణతో పనిచేస్తే రానున్న కాలంలో మరింత ప్రజాభిమానం పొందగలమని రవికుమార్ తెలిపారు.

# సుబ్రహ్మణ్య స్వామి యాగ మహోత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్



**ఆమదాలవలస, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ నవగ్రహ సహిత శ్రీసుబ్రహ్మణ్య స్వామి యాగ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. లోక కళ్యాణం కోసం వారం రోజులు పాటు నిర్వహించే ఈ యాగ మహోత్సవంలో భక్తుల పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు మంగళవారం మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం యాగ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి భాస్కర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనలు అందజేశారు. స్వామి వారి వస్త్రాలతో గౌరవించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు...





**నరసన్నపేట, జనవరి 6, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఈదుల వలస మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పైడి ప్రవీణ మంగళవారం అభినందించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఈదుల వలస పాఠశాల విద్యార్థులు 306 మంది పాల్గొన్నారు అని ఆమె తెలియజేశారు. 33 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8 మంది బంగారు , 13 మంది వెండి, 12 మంది కాంస్య పతకాలు సాధించినట్లు, వందమంది ప్రశంసా పత్రాలు పొందారని, ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. రెండవ స్థాయి పరీక్షలకు ఎనిమిది మంది ఎంపికైనట్లు, వీరికి పరీక్షలను 8వ తేదీన పాఠశాలలో సీసీ మెరాలు పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని ప్రిన్సిపల్ సూచించారు. మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ప్రతిభా పరీక్షల్లో 10వ తరగతి విద్యార్థి సిహెచ్ వినీల జిల్లాస్థాయి రెండవ స్థానాన్ని సాధించింది. విద్యార్థిని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా గమనించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు శిక్షణ



**నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము గ్రామంలో జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలోని విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. స్టేట్ రీజనల్ అధికారి జి. హేమ సుందర విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ శిక్షణ అందించారు . దీంట్లో భాగంగా ప్రకృతి వ్యవసాయ లాభాలు, ప్రకృతి వ్యవసాయం చేయకపోవడం వలన కలిగే నష్టాలు గూర్చి కాలేజీ స్టూడెంట్స్ కి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ట్రైనింగ్ ఎన్ఎఫ్ఏ పి. గోవింద్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ తోట. రమణ, కాలేజీ లెక్చరర్ హనుమంతు. అప్పారావు కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయానికి ఫార్మా చేయూత అభినందనీయం

– ఎస్పీ తుహిన్ సిన్హా




**అనకాపల్లి, జనవరి 6, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలనా పరమైన పనులు వేగవంతంగా, ఆటంకం లేకుండా సాగడానికి వీలుగా పరవాడలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా కంపెనీలు అందించిన సహాయాలను జిల్లా ఎస్పీ కొనియాడారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులలో భాగంగా ?మాన్ కైండ్ ఫార్మా విద్యుత్ అంతరాయం కలగకుండా కార్యాలయానికి అవసరమైన భారీ జనరేటర్ ను అందించారు. అలాగే లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా కంపెనీలు కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం బ్యాకప్ వ్యవస్థను సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది, పోలీస్ అధికారులు ప్రజలకు నిరంతరంసేవలందిస్తుంటారు, పవర్ కట్స్ వల్ల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ జనరేటర్, యూపీఎస్ వ్యవస్థలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సామాజిక బాధ్యతతో స్పందించి ఈ పరికరాలను అందించిన మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా, వసుధ ఫార్మా యాజమాన్యాలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, మాన్ కైండ్ ఫార్మా ప్రతినిధులు రామలింగం, నరేష్, లూపిన్ ఫార్మా ప్రతినిధులు గంగరాజు, వెంకట్, వసుధ ఫార్మా ప్రతినిధులు రామరాజు, హర్ష, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, మల్లికార్జునరావు, రామకృష్ణారావు, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, శిరీష, ఐటీ కోర్ శ్రీధర్ ఇతర అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్ఎన్యుఆర్ఎమ్ కాలనీలో పోలీసుల అవగాహన సదస్సు




**పరవాడ, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** గొర్లవానిపాలెం గ్రామ పరిధిలోని జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం సముదాయంలో ఉన్న టిడ్కో కాలనీలో అవగాహన సదస్సు ను మంగళవారం సాయంత్రం పరవాడ మండలం, గొర్లవానిపాలెం గ్రామ పరిధిలోని జే ఎన్ ఎన్ యు ఆర్ ఎఫ్ సముదాయంలో ఉన్న టిడ్కో కాలనీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జున రావు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ముఖ్యంగా ఆర్టిఐ యాక్ట్ (సమాచార హక్కు చట్టం) గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారం ఎలా పొందాలి, దరఖాస్తు చేసే విధానం, గడువు తదితర అంశాలను సులభమైన భాషలో తెలియజేశారు. అదేవిధంగా, ఈ కాలనీలోని స్థానిక ప్రజలతో ఎంక్వయిరీ నిర్వహించి సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇల్లు అద్దెకిస్తున్న సమయంలో తప్పనిసరిగా అద్దెదారుల పూర్తి వివరాలు పరిశీలించుకోవాలని, అద్దెకి ఉండేవారు వివరాలు తెలుసుకోవాలని అవసరమైతే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే కాలనీలో ఒక సక్రమమైన అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, ఏ చిన్న సమస్య వచ్చినా ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సిఐ శ్రీ ఆర్. మల్లికార్జున రావు గారు, ఎస్సై శ్రీ సిహెచ్. భీమరాజు, బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ శ్రీ నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చట్టాలపై అవగాహన పెంపొందించడం, పోలీస్‌ఉప్రజల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ భారతదేశం తరపున పాల్గొని ప్రథమ స్థానం సాధించింది



**అచ్చుతాపురం, జనవరి 6, మేజర్‌న్యూస్:** 27-12-2025 నుండి 29-12-2025 వరకు బీహార్ రాష్ట్రంలో పాట్నా నందు బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి నిర్వహణలో జరిగిన సౌత్ ఏషియన్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామానికి చెందిన జూ రెడ్డి హైమావతి భారతదేశం తరపున పాల్గొని ప్రథమ స్థానం సాధించి ,నునపర్తి గ్రామానికి, రాష్ట్రానికి ,భారతదేశానికి గర్వ కారణంగా నిలిచినందుకు శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ ఆర్. వి. వి నగేష్ క్రీడాకారిణికి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వెంకట్రావు , ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు క్రీడాకారిణికి అభినందనలు తెలియజేయడంతో పాటు బాల్ బ్యాడ్మింటన్ పోటీలో భారతదేశం తరపున పాల్గొని ప్రథమ స్థానం సాధించి నునపర్తి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన జూ రెడ్డి హైమావతిని క్లబ్ అధ్యక్షులు పెదపూడి శంకర్రావు , మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి మాసవరపు అప్పారావు శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ కార్యదర్శి గారపాటి అప్పలరాజు , క్లబ్ కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు క్రీడాకారిణికి అభినందనలు తెలియజేయడం జరిగినది.

## ఆన్లైన్ మార్కెటింగ్ చేసేలా ఎదగాలి



**అచ్చుతాపురం, జనవరి 6, మేజర్‌న్యూస్:** మన దగ్గర ఉన్న ఉత్పత్తులను ఆన్లైన్లో మార్కెటింగ్ చేసే స్థాయికి ఎదగాలని... భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి పదవ ప్రాంత సంచాలకులు డాక్టర్ షేక్ ఎన్. మీరా అన్నారు. మంగళవారం స్థానిక అచ్యుతాపురం మహిళా కిసాన్ మిత్ర రైతు ఉత్పత్తిదారుల (ఎఫ్ పి ఓ) సంఘం కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. సరైన ప్యాకింగ్ మరియు బ్రాండింగ్ ద్వారా మన దగ్గర ఉన్న ఉత్పత్తులను వ్యాపార సరళిలో అమ్మడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో ఎఫ్.పి.ఓ లకి మనుగడ ఉంటుందని సూచించారు. కేవలం పొదుపు సంఘాలుగా కాకుండా రైతులకు కావలసిన ఉత్పాదితాలను ప్రస్తుతం ఎఫ్ పి ఓ ద్వారా అందిస్తున్నప్పటికీ, వారి ఉత్పత్తులని కూడా ఎఫ్ పి ఓ ద్వారా అమ్మకం చేయాలని అందుకు సలహాలను చైర్మన్ కొల్లి సురేష్ కి సూచించారు. కార్యక్రమంలో బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా, ఎఫ్ పి ఓ సీఈవో చింతకాయల రాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతోపాటు శాస్త్రవేత్తలు నాగేంద్ర, డాక్టర్ శివ పాల్గొన్నారు.

## రీసర్వేతో రైతులకు ఎశీతో మేలు



**నక్కపల్లి, జనవరి 6, మేజర్ న్యూస్:** రీసర్వేతో రైతులకు ఎశీతో మేలు జరుగుతుంధనీ నక్కపల్లి తహసీల్దార్ నరసింహం హమూర్తి అద్వర్యం లోర్యాలీ నిర్వహించారు. భవిష్యత్తులో ఎటువంటి భూ వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు రీసర్వేను చేస్తున్నట్టులు ఆయన చెప్పారు . మంగళవారశీ నక్కపల్లి గ్రామం లో భూమిలు రీసర్వే అవగాహన పై తహసీల్దార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమశీ లో నక్కపల్లి ఉప సర్పంచ్ వీసం రాజు, బీజేపి నక్కపల్లి మండలాధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రేసు నాయకులు మేడేటి శంకర్, సర్వేయర్ సత్తిబాబు,వీఆర్వో రాజబాబు పోల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- ఏపిఎం బాలరాజు**



**మునగపాక, డిసెంబర్ 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో రెండవ విడత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షరాలు వసంతలక్ష్మ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల ప్రతినిదులకు ఎఫ్. ఎన్. హెచ్. డబ్ల్యు.ఫుడ్ మరియు న్యూట్రిషన్ హెల్త్ అండ్ వాసు సబ్ కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, సమావేశంలో ఏపీఎం ఎం బాలరాజు మాట్లాడుతూ ముఖ్యంగా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, పౌష్టికాహారం అంటే ఏమిటి పౌష్టికాహారం వలన ఉపయ్యోగం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే హెల్త్ గురించి శిక్షణ ఇవ్వడం ప్రతి కుటుంబంలో హేల? ఆరోగ్య సుచనలు గ్రామంలో హెల్త్ సెంటర్ కి కి వెళ్ళి ఏఎన్ఎం లు పిల్లలు టీకాలు సక్రమంగా పని చేస్తున్నారా లేదా అనేది సబ్ కమిటీ సభ్యులు బాధ్యత గా చ్చుడలని చెప్పడం జరిగింది , అలాగే ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్టించాలని చేతులు శుభ్రంగా కడుక్కుని తినాలని దానివలన అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని మరుగుదొడ్డి వాడకం వలన ఉపయ్యోగం చెప్పడం జరిగింది అలాగే ఇంటితో పాటు గ్రామ క్షుడా పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త లు వెయ్యకుండా నిర్దేశించిన ప్రదేశాలలో తడి పొడి చెత్తను వేరు చేసి వెయ్యాలని శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సీసీలు షైదినాయుడు, వేణు, శ్రీను , నాగమణి, ,అనురాధ, అకౌంటెంట్ లు వెంకటలక్ష్మ, త్రివేణి పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్ర కు కృతజ్ఞతలుల

**- భీమరశెట్టి శ్రీను, ఆడారి మంజు**



**మునగపాక, జనవరి 6, మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్రను మంగళవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరసట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షరాలు ఆడారి మంజు, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే ఉంచే విధంగా కృషి చేసినందుకు గాను మునగపాక మండల రైతాంగం, మేము మీకు కృతజ్ఞతలు తెలుపుతూ బెల్లం దిమ్మతో సత్కరించారు, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో భీమరశెట్టి శ్రీనివాసరావు, ఆడారి మంజు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహం పున ప్రతిష్ట పనులను పరిశీలించిన నాయకులు



**పాయకరావుపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం శిధిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పునః ప్రతిష్ట పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్,పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,రాజాన ఆది,వేములపూడి అప్పారావు,పడాల కోటి, జగతా శ్రీను,జగతా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అరబుపాలెంలో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో అరబుపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బొడ్డెడ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దొడ్డి కృష్ణ ( బుజ్జి) చేతుల మీదగా రైతులకు రాజముద్ర తో కూడిన భూమి పట్టదార పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు మాట్లాడుతూ , గ్రామంలో ఉన్న రైతులు, ప్రజలు పంచాయతీ కార్యాలయంలో వీఆర్వో సింహాచలం, వీఆర్ఏ శాంతి అందుబాటులో ఉంటారని, వారు వద్ద నుంచి మీ దగ్గర ఉన్న పాత పాస్ పుస్తకాలను ఇచ్చి, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బొడ్డేడ నాగన్న, కూటమి నాయకులు ఆడారి శ్రీనివాసరావు,ఆడారి యోగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జనవరి 6, మేజర్‌న్యూస్:** దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి సహకారం అందించాలనే ఉద్దేశంతో వీల్ చైర్లు, వినికిడి పరికరాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తూ దివ్యంగులకు అండగా నిలిచిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం కేదారిపురం గ్రామంలో మంగళవారం దివ్యాంగులకు వీల్ చైర్లు, వినికిడి పరికరాలను ఎమ్మెల్యే శిరీష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ. 74 లక్షలు వ్యయంతో 350 మందికి వీల్ చైర్లు, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. దివ్యాంగుల అవసరాలు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంగానే దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగులకు పట్టించుకోలేదని మండి పడ్డారు. దివ్యాంగులకు ఇటువంటి సహకారం అందించడం ద్వారా వారు మరింత మనోధైర్యంతో ముందుకు వెళ్తారన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇవ్వడం జరుగుతుందని,ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా అందక పోయినా, సమాచారం అందక పోయినా ఫోన్ చేస్తే తప్పకుండా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో పలాస డిడిఓ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల అసిస్టెంట్ డైరెక్టర్ బొడ్డేపల్లి శైలజా, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పి విఠల్ రావు, ఎంపిడిఓ వసంత కుమార్, మెట్ట వైకుంఠ రావు పలాస పిఎసిఎస్ అధ్యక్షుడు వంకల కూర్మారావు, దువ్వాడ సంతోష్ కుమార్,వడ్డి యాదగిరి, ఆళ్ళ కృష్ణారావు, పాడి దుర్యోధన,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల బాలికల మృతిపై స్పందించని అధికారులు..

**- వరుస మరణాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు**



**పాడేరు, జనవరి 6, మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలోగల ఆశ్రమ పాఠశాల బాల బాలికలు వరుస అనారోగ్యాలతో మృత్యువాత పడుతున్నారు. జిల్లా అధికారులు ఐటిడిఏ పరిపాలన విభాగాలు పర్యవేక్షణ లోపంతోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు వరుస అనారోగ్యంతో మృత్యువాత పడడం వసతి గృహ నిర్వాహకులు నిర్లక్ష్యం మండలాల గిరిజన సంక్షమ సహాయక సంచాలకులు, గిరిజన సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు పరివేక్షణ లోపంతో కాసులకు కక్కుర్తి పడి నెల వారి మామూలు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థులు వరుస మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెదబయలు మండలం తురకలవలస ఆశ్రమం బాలికల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న వంతల నందిని అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం చాలా దారుణమని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డన్ల నిర్వహకం ఏ విధంగా ఉందో తేటతెల్లమవుతుందని అన్నారు. ఈ సంఘటనపై సమగ్రమైన దర్యాప్తు నిర్వహించి పాఠశాల యాజమాన్యం తో పాటు ఏ టీ డబ్ల్యూ,డిప్యూటీ డైరెక్టర్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు ఐక్యంగా కలిసి విద్యార్థిని విద్యార్థుల సమస్యలపై ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



**ఆమదాలవలస, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆముదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు తెలిపారు. ఆమదాలవల పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించారు. మండలంలో పలు దుకాణాల్లో కాంప్లెక్స్ ఎరువులు 22.90 మెట్రిక్ టన్నులు, పోటాష్13.3 మెట్రిక్ టన్నులు, యస్.యస్.పి 21.95 మెట్రిక్ టన్నులు, డీ.ఏ.పి 6.55 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులు కావలసిన రైతులు సంబంధిత ఆధారాలు సమర్పించి ఎరువులు పొందవచ్చునన్నారు. ఎరువులు ఎంత నిల్వ ఉన్నాయో వివరాలను స్టాక్ బోర్డులో ప్రదర్శించాలని డీలర్లకు సూచించారు. ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పాడేరులో ఆరేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం ఘటనపై

**- నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష**




**పాడేరు, జనవరి 6, మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల పాడేరులో 2024 జూన్ 11న జరిగిన మోదకొండమ్మ జాతరలో మైనర్ బాలికపై హత్యాచారం చేసిన ఘటనపై నిందితునికి పోక్సో చట్టం కింద 20 ఏళ్ల జైలు శిక్ష తో పాటు యాభై వేలు జరిమానా కోర్టు విధించినట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మంగళవారం ఎస్పీ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాలికపై జరిగిన హత్యాచారం ఘటనపై నవంబర్ 2025లో విచారణ పూర్తి చేయగా 2026 జనవరిలో ఫోక్సో చట్టం కింద నేరం విచారణ కోసం ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు వెలువడిచ్చారు.ఈ సంఘటనపై పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి మైనర్ బాలిక అపహరణ లైంగిక వేధింపులకు సంబంధించి ఘటనపై జిల్లా పోలీసులు నిఘువర్గాలు చాకచక్యంగా వ్యవహరించి ఒక్క రోజులోనే నిందితుని పట్టుకొని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని.పట్టణంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ చేసి సాంకేతిక డేటా పరిశీలన చేసి ఫోరెన్సిక్ ఆధారాలు సేకరించి సాక్షల వాగ్మూలంతో అత్యంత శాస్త్రీయంగా ఆధారాలను సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కేసు దర్యాప్తు వేగవంతంగా చేశామని 54 రోజులలోనే చార్జ్ సీటు దాఖలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుపై విచారణ జరిపిన విశాఖపట్నం ఫోక్ షో చట్టం ప్రత్యేక కోర్టు తీర్పును వేలువరించింది. అలాగే బాధితులకు రెండు లక్షలు పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించిందన్నారు.మహిళల రక్షణ పిల్లలపై జరిగే నేరాల పట్ల పోలీస్ ప్రాసిక్యూషన్ విభాగాలకు ఉన్న నిబద్ధతను ఆయన వివరించారు. కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి అభిషేక్, సిఐ దీనబంధు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థినిలను గాయపరిచిన కోతి



**రావికమతం, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నవోదయ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలను సోమవారం కోతి గాయపరిచింది. నాలుగు గంటల సమయంలో పాఠశాలకు చెందిన సరగడ లోహిత6, బుర్ర కాయల లీన లను కోతి గాయపరిచింది. పాఠశాల యాజమాన్యం హుటాహుటిన స్థానిక పిహెచ్ లో ప్రాథమిక వైద్యం అందజేసింది. మెరుగైన వైద్యం కోసం లోహితను తల్లిదండ్రులు నర్సీపట్నం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. కోతి బారి నుంచి కాపాడాలని నవోదయ పాఠశాల యజమాన్యం స్థానిక పంచాయతీ పోలీస్ అటవీ శాఖ అధికారులను కోరారు. గత కొంతకాలంగా మండల కేంద్రంలో తిష్ట వేసుకున్న కోతి పనికట్టుకొని కేవలం పాఠశాల విద్యార్థినిలను మాత్రమే గాయపరుస్తుంది. కోతులకు భయపడి విద్యార్థినిలు పాఠశాలకు వెళ్లడానికి భయపడుతున్నారు. వీటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# తెర ముందు గిరిజనుడు, తెర వెనక గిరిజనేతరుడు

**- అనుమతులు లేకుండా దర్జాగా అక్రమ కట్టడాలు**

**- అక్రమ నిర్మాణాలపై పట్టించుకోని అధికారులు**



**పాడేరు, జనవరి 6, మేజర్ న్యూస్:** ఉమ్మడి విశాఖ, అల్లూరి జిల్లా, పాడేరు పట్టణంలో గల సినిమా హాల్ సెంటర్ నడిబొడ్డున ఒక గిరిజనేతరుడు గిరిజన చట్టాలను తుంగలో తొక్కి ఎటువంటి అనుమతులు లేకుండానే అడ్డగోలుగా అక్రమ భవన నిర్మాణం చేపడుతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ కి వెళ్లే ప్రధాన రహదారి పాడేరు సినిమా హాల్ సెంటర్ పక్కనే ఇంత జరుగుతున్న పంచాయతీ, రెవెన్యూ ఉన్నత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణం కట్టాలంటే పంచాయతీ అనుమతి తప్పనిసరి,అవి ఉంటేనే భవన నిర్మాణం చేపట్టాలి. కానీ ఎటువంటి అనుమతులు లేకుండా ఈ భవనాల నిర్మాణాలు యదేచ్ఛగా చేపడుతున్నారు. అవి అధికారులకు కళ్ల ముందు కనిపిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

# సామాన్యులకు నాణ్యమైన న్యాయ సేవలు అందించడమే లక్ష్యం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు**



**శ్రీకాకుళం, జనవరి 6, మేజర్‌న్యూస్:** పేదలకు, అట్టడుగు వర్గాలకు న్యాయమైన న్యాయ సేవలు అందించడంలో ప్యానల్ న్యాయవాదుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి. హరిబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనలతో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ప్యానల్ న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని, న్యాయం కోసం ఆశ్రయించిన వారికి నాణ్యమైన సేవలు అందించాలని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. న్యాయ సేవా సంస్థ ద్వారా వచ్చే కేసులను అత్యంత శ్రద్ధతో, జాగ్రత్తతో స్వీకరించాలని హరిబాబు ఆదేశించారు. కేసులు అనవసరంగా ఆలస్యం కాకుండా చూడాలని, ఒకవేళ ఏదైనా కేసు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉంటే ఆ విషయాన్ని వెంటనే సంబంధిత కోర్టు దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. సమర్థవంతమైన న్యాయ సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రతి కేసులోనూ బాధితులకు న్యాయం చేకూరడమే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు. వివాదాల పరిష్కారంలో మధ్యవర్తుల పాత్రను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో ప్యానల్ న్యాయవాదులు, మధ్యవర్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో మంగళవారం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ వీఆర్వో కే రమేష్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మ కృష్ణారావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు కూటమి నాయకులు చేతుల మీదగా రైతులకు పంపిణీ చేశారు, అలాగే కూటమి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా వచ్చిన పశుదాన బస్తాలను రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రీసర్వ డిటీ భరత్, వీఆర్వోల్లు రమేష్ కూటమి నాయకులు బీవీ రమణ, దొడ్డి భాస్కరరావు, ఎస్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో అధికారులను నిలదీసిన వైసీపీ నాయకులు జగతా శ్రీను



**పాయకరావుపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మేజర్ పంచాయతీలో పలు సమస్యలపై వైసీపీ నాయకులు జగతా శ్రీను గ్రామసభలో అధికారులను నిలదీశారు.జిల్లాలో ఎంతో పేరు ఉన్న పాయకరావుపేట మేజర్ పంచాయతీకి ఏడాదిన్నర కాలంగా రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ఇన్చార్జులు కొనసాగుతున్నారని, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీడీవో విజయలక్ష్మ, డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్ ను నిలదీశారు.రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టణంలో పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది సేకరిస్తున్న చెత్త, తాండవ నదిలో వేస్తున్నారని, దీని కారణంగా తాగునీరు, సాగునీరు కలుషితం అవుతుందని, డంపింగ్ యార్డ్ కు ఎకరా స్థలాన్ని కేటాయించాలని కోరారు.పంచాయితీలో కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే వారికి ప్లాన్ అప్రూవల్ ఇవ్వడం లేదని,చివరకు గ్రామకంఠంలో కూడా ప్లాన్ అప్రూవల్ ఇవ్వకపోవడంతో ప్రజలు ఇళ్ళు నిర్మించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామంలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు వెలగడం లేదని,అన్ని వీధుల్లో వీధిలైట్లు వేసి వెలిగించేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పాయకరావుపేటకు చెందిన వారికి పిఎల్ పురంలో సుమారు 1100 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని,ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, దీని కారణంగా ఇళ్ళు నిర్మించుకునేవారు వెనుకాడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో జగతా శ్రీను కోరారు.

## మంటలో చిక్కుకుని వృద్ధుడు సజీవ దహనం





**రావికమతం, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో కవ్వగుంట గ్రామానికి చెందిన రోబ్బా చిన కళ్యాణం దొర 70 మంటల్లో చిక్కుకొని సజీవ దహనం అయ్యారు. తన వ్యవసాయ పాకలో సోమవారం స్నానానికి అవసరమైన వేడి నీళ్లు మరగపెట్టేందుకు వెలిగించిన పొయ్య నిప్పురవ్వలు ఎగసి పాకకు నిప్పు అంటుకుందని బంధువులు భావిస్తున్నారు. ఈ మంటల్లోంచి తప్పించుకోలేక చిన కళ్యాణం సజీవ దహనం అయ్యారు మృతుడు భార్య గతంలోనే చనిపోగా ఒంటరిగా జీవిస్తున్నారు . కళ్యాణం దొర కుమారుడు బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రఘువర్మ తెలిపారు.

## హరితేజ పాడి రైతులకు సంక్రాంతి బోనస్ పంపనికి 3.82.. కోట్లు విడుదల



**అచ్చుతాపురం, జనవరి 6, మేజర్‌న్యూస్:** హెరిటేజ్ డైరీ పాడి రైతులకు సంక్రాంతి బోనస్సు 3. కోట్లు 82 లక్షల జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు విడుదల చేశారు అచ్యుతాపురం హెరిటేజ్ డైరీ కి హెరిటేజ్ డైరీ జోనల్ మేనేజర్ వి. దివాకర్ రావు అచ్యుతాపురం ప్లాంట్ మంగళవారం పరిశీలించి ఆయన విశాఖపట్నం జిల్లా పాడి రైతులందరికీ సంక్రాంతి బోనస్ 3.82.288.35 కోట్లు,(3 కోట్ల 82లక్షలు 28. వేలు 8 మందల 30 ఐదు రూపాయలు) విడుదల చేసినట్లు తెలిపారు అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ పాడి రైతులందరికీ ఏప్రిల్ 2025 నుండి సెప్టెంబర్ 2025 వరకు ఆరు నెలలు బోనస్ 3 కోట్లు 82 లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి. తులసి నాయుడు మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ ఎప్పుడు పాడి రైతులకు అండగా ఉంటుందని హెరిటేజ్ డైరీ లో పాలు సరఫరా చేస్తున్న ప్రతి పాడి రైతుకు కృత్రిమ గర్భధారణ రాయితీ పైన రూపాయలు 50/లకే చెయ్యబడును అదేవిధంగా కృత్రిమ గర్భధారణ (ఆడ దూడ పోట్టేటందుకు) రాయితీ పైన 500 రూపాయలు లకు చెయ్యబడును హెరిటేజ్ డైరీ అన్ని విధాలుగా రైతు కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ లో సభ్యత్వం ఉన్న పాడిరైతుకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు అదేవిధంగా సహజం సహజంగా మరణిస్తే అయితే 50 వేల రూపాయలు అందిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ పి తులసి నాయుడు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ మనోహర్ హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు అదే విధంగా విశాఖ జిల్లా మేనేజర్లు ఆర్ వై నాయుడు రామకృష్ణ నాని బాబు మంగారావు రాజు మేనేజర్లు పాల్గొన్నారు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాద్రి అప్పన్న పూజలో పాల్గొన్న కర్రీ సాయి కృష్ణ



**మునగపాక, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వరాహ నరసింహస్వామి ( సింహాద్రి అప్పన్న) భారీ అంబలం పూజ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ పాల్గొని పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ సింహాద్రి అప్పన్న ఇలవేల్పుగా ఈ ప్రాంత పాడి రైతులందరూ పూజిస్తారని, ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని అని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగ్ రావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, మాజీ పారిపెల్లమ్మ దేవస్థానం చైర్మన్ మల్ల కనుమ నాయుడు, గురు స్వామి మొల్లేటి రామ అప్పలనాయుడు , గ్రామ శాఖ టిడిపి ఆడారి బాలాజీ, మల్ల అప్పలనాయుడు, మల్ల శంకరు, మొల్లేటి రవి, అధిక సంఖ్యలో స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలు తగ్గింపు అభినందనీయం

### – జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు



**మునగపాక, జనవరి 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గింపు అభినందనీయమని అన్నారు, గత వైకాపా ప్రభుత్వంలో చార్జీలు పెశీచుకుంటూ పోతే ఇప్పుడున్న మన కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు తగ్గించిందని అన్నారు, వైసిపి హాయంలో సర్ చార్జీల పేరిట 32 వేల 166 కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు వినియోగదారులకు భారం కాకూడదని సుమారు 1000 కోట్లు సరసాజీలు తగ్గించిందని అన్నారు, ఈ తగ్గించిన మొత్తాన్ని నేరుగా విద్యుత్ వినియోగ దారుడు కి తగ్గించాలని ఆదేశాలు జారీ చేశారు, దీంతో ప్రపంచంలో విద్యుత్ ఛార్జ్ తగ్గించిన మొదటి రాష్ట్రంగా మన ఆంధ్ర ప్రదేశ్ చెల్లుతుందని ఆడారి మంజు అన్నారు, ఇంతటి ఘనవిజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, వినియోగదారుల తరపున జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు కృతజ్ఞతలు తెలిపారు.

## నియోజకవర్గం అభివృద్ధిపై సమగ్ర సమీక్ష..

### – ఐదు మండలాల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం

### నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు (ఎంజీఆర్)



**పాతపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) ఎమ్మెల్యే కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్అండ్బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, హౌసింగ్, గ్రామీణాభివృద్ధి, ఐటీడీఏ తదితర శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కొనసాగుతున్న రహదారులు, భవనాల నిర్మాణం, డ్రెయినేజ్ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల ప్రగతిని ఎమ్మెల్యే గారు సవివరంగా సమీక్షించారు. ప్రతి పనిలో నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయి ప్రజలకు పూర్తి ప్రయోజనం చేకూరేలా ఖర్చు కావాలనే దృఢ సంకల్పంతోనే తాము పనిచేస్తున్నామని అన్నారు. పనుల్లో నాణ్యత లోపించినా, అనవసర ఆలస్యం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి వేగవంతం చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి కొరత, దుస్థితిలో ఉన్న రహదారులు, డ్రెయినేజ్ సమస్యలు ప్రధానంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, వీటిపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను కోరారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంజీఆర్ మరోసారి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఎల్వీఆర్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో సత్యవరం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మంగళవారం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా వైద్య శిబిరంలో సుమారు 150 గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. వాలంటీర్లు ఉచితంగా హెల్త్ కార్డులను అందజేస్తారు. మన ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరణ్యమురళీధర్, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, దూకలపాడు సర్పంచ్ అల్లు అశిరినాయుడు కళాశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసాదరావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ, పి.మోహన్ రావు, మెడికవర్ వైద్య బృందం, గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముసిడిపల్లి, శంభువానిపాలెం గ్రామాల్లో రీ సర్వే



**దేవరాపల్లి, జనవరి 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల దేవరాపల్లి మండలంలోని ముసిడిపల్లి, శంభువానిపాలెం గ్రామాల్లో తాసిల్దార్ పి లక్ష్మదేవి ఆధ్వర్యంలో రీ సర్వే ప్రశాంతంగా జరుగుతుంది. ఈనెల 2న ప్రారంభమైన రీసర్వే గ్రామాల్లో ఐదు బృందాలుగా విడిపోయి సర్వే జరుగుతుంది. మంగళవారం ముసిడిపల్లిలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఎం వెంకన్న పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో రైతులందరూ వారి యొక్క భూములు వివరాలను తెలియజేసి సర్వే బృందానికి సహకరించాలని ఆయన కోరారు. సర్వే జరుగుతున్న ప్రాంతాల్లోకి ఆ ప్రాంతాల్లోని రైతులు వచ్చి ఎటువంటి వివాదాలు చేసుకోకుండా వారి హద్దుల ప్రకారం వివరాలు సర్వే బృందాలకు తెలపాలని ఆయన కోరారు. ఏ ఏ ప్రాంతాల్లో సర్వే చేస్తున్నది ముందుగా వాట్సప్ గ్రూపుల ద్వారా తెలియజేయడం, గ్రామాల్లో దండోర వేయడం జరుగుతుందన్నారు. సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో తుప్పలు డొంకలు ఉంటే తొలగించుకుంటే మీ భూమి కొలతకు సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ జగదీష్, సర్వేయర్లు కేశవ్, నవీన్, మణి బాబు, జానకి, మురళి, ప్రవీణ్, కాసుబాబు, మాజీ సర్పంచులు సోమిరెడ్డి గోవింద, రాయవరపు సాంబమూర్తి, బొడ్డు వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## పెందుర్తి యూనిట్లో ఈ నెల 8నపంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం ఎన్నిక

**పరవాడ, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఎపి పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పెందుర్తియూనిట్ ఎన్నికలు ఇ నెల 8 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుంచి పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో జరుగుతాయని ఎన్నికల అధికారి మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్. వి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.ఈ ఎన్నికల్లో పెందుర్తి, సబ్బవరం మరియు పరవాడ మండలాలలో గల మండల పరిషత్ సిబ్బంది, పిఆర్ మరియు జడ్పి ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న మినిస్టీరియల్ సిబ్బంది అందరూ పాల్గొనాలని వారు కోరారు.

## నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై చర్యలు

### – రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు



**శ్రీకాకుళం, జనవరి 06, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పేద ప్రజల కోసం వేలాది కోట్లు వెచ్చించి అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో అలసత్వాన్ని సహించేది లేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు స్పష్టం చేశారు. మంగళవారం శ్రీకాకుళం నగరంలోని పలు రేషన్ డిపోలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముందుగా బలగా హాస్పిటల్ రోడ్డులోని డిపోను పరిశీలించిన కాంతారావు, అక్కడ స్టాక్ ఉన్నప్పటికీ అదనపు వస్తువులైన గోధుమపిండి, బెల్లం విక్రయించడంలో విఫలమవ్వడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా సరఫరా అధికారిని ఆదేశించారు. అనంతరం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న డిపోలను సందర్శించి, నోటీసు బోర్డులో వివరాలు ప్రదర్శించకపోవడం చట్టపరంగా తప్పని హెచ్చరించారు. న్యూ కాలనీలోని డిపో మూసివేయడం వల్ల లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, అంగన్‌వాడీలకు బియ్యం పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సదరు డీలర్‌పై చర్యలకు ఆదేశించారు. శ్రీకాకుళం అర్బన్ పరిధిలోని గాజులవీధి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆయన, అక్కడ స్టాక్ రిజిస్టర్‌లను నిశితంగా పరిశీలించారు. హాజరు పట్టికలో గైర్హాజరైన వారిని రెడ్ మార్క్‌తో గుర్తించాలని, రికార్డుల్లో కొట్టివేతలు, దిద్దుబాట్లు ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నారులకు అందించే ఆహార నాణ్యతను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పి ఎస్ ఎన్ ఎం పాఠశాల సందర్శనలో భాగంగా అక్షయపాత్ర మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. ఎంతోమంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఈ స్థాయికి వచ్చారని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావుతో పాటు జిల్లా సరఫరా అధికారి ఐసిడిఎస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు కొండబాబు



**ఆమదాలవలస, జనవరి 6, మేజర్‌న్యూస్:** గుంటూరు జిల్లా వడ్లమూడిలో ఈనెల 8న విజ్ఞాన్ వ్యవసాయ సాంకేతిక సంస్థ (విజ్ఞాన్ విశ్వవిద్యాలయం), వడ్లమూడి రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు హాజరు కావాలంటూ ఆమదాలవలస మునిసిపాలిటీ పంతులపేటకు చెందిన అభ్యుదయ రైతు బలిజేపల్లి వెంకటరమణ (కొండబాబు)కు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొని చర్చా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పంటల వారీగా సారవంతమైన చర్చలు జరిపేందుకు శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, ఆదర్శ రైతులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించి, చర్చ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, మార్కెట్ సంస్థలు ఆదర్శ అభ్యుద రైతులను ఒకే వేదికపై తీసుకువచ్చి వ్యవసాయం రైతుకు మరింత లాభసాటి అయ్యేవిధంగా కార్యాచరణ రూపొందించేందుకు ఈ సంక్రాంతి సంబరాలు వేదిక కానున్నట్టు నిర్వాహకులు పంపిన ఆహ్వానపై పత్రంలో పేర్కొన్నారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా తరపున బలిజేపల్లి వెంకటరమణ తన గలాన్ని వినిపించనున్నారు.

## రూ.22.862 కోట్లతో పాతపట్నం నియోజకవర్గంలో 54 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి



**రావికమతం, జనవరి 6, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట ప్రభుత్వ దూరదృష్టి, ఎమ్మెల్యే కృషితో విస్తరిస్తున్న వైద్య మౌలిక వసతులు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణే పరమావధిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఆరోగ్య విధానానికి పాతపట్నం నియోజకవర్గం స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో పాతపట్నం నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువయ్యేలా భారీ స్థాయిలో ఆరోగ్య మౌలిక వసతుల విస్తరణ చేపట్టడం విశేషంగా మారింది. నియోజకవర్గ పరిధిలో మొత్తం రూ.22.862 కోట్ల వ్యయంతో 54 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి పనులు చేపట్టారు. వీటిలో విలేజ్ హెల్త్ క్లినిక్స్, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్తో పాటు. ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల నూతన భవన నిర్మాణాలు ఉన్నాయి. ఇప్పటికే పలు చోట్ల శంకుస్థాపనలు పూర్తయ్యి, నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయిన అనంతరం గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా పట్టణ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్న గ్రామీణ ప్రజలకు, ఈ కొత్త ఆరోగ్య కేంద్రాలు గొప్ప ఉపశమనంగా మారనున్నాయి. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్నపిల్లలు ప్రాథమిక వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకుండా, తమ గ్రామాల వద్దనే చికిత్స పొందే అవకాశం ఏర్పడనుంది. ఇది కేవలం వైద్య సేవల విస్తరణకే కాకుండా, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచే కీలక అడుగుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వెనుక పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) చూపిన చొరవ, నిరంతర కృషి స్పష్టంగా కనిపిస్తోంది. నియోజకవర్గ అవసరాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీస్కుళ్లి, నిధుల మంజూరుకు కృషి చేసిన ఫలితంగానే ఈ భారీ ప్రాజెక్టులు సాధ్యమయ్యాయని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. పాతపట్నం నియోజకవర్గాన్ని ఆరోగ్యపరంగా మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అవసరమైనన్ని కృషి చేస్తామని తెలిపారు. ఈ కీలకమైన ఆరోగ్యాభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మొత్తంగా చూస్తే, పాతపట్నం నియోజకవర్గంలో చేపట్టిన ఈ ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు బలమైన పునాదిగా మారనుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలపై వైద్య సదుపాయాలు తీసుకొచ్చేందుకు నిరంతరం నమ్మకాన్ని మరింత పెంచే దిశగా కీలక మైలురాయిగా నిలవనుంది.

## తైక్వాండో పోటీలలో కాంస్య పథకం సాధించిన కృష్ణ మహతి చైత్ర..



**నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కళాశాల మైదానంలో తైక్వాండ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి త్వైకాండ్ పోటీలలో ప్రతిభ చాటారు. విద్యార్థులను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మంగళవారం అభినందించారు. నరసన్నపేట పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు, సాయి కృష్ణ లలిత దంపతుల కుమార్తె కృష్ణ మహతి చైత్ర (4 సం౦)రాష్ట్రస్థాయి తైక్వాండ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించి తన సత్తా చాటింది. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందుకుంది. చిన్నారి చైత్రను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని ఆకాంక్షంచారు. కోచ్ హరి, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.

# పెందుర్తిలో గంజాయి రవాణా కు అడ్డుకట్ట..

- గంజాయి అక్రమ రవాణాపై పెందుర్తి పోలీసుల ఉక్కుపాదం
- చెక్‌పోస్టులు, డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు
- స్మగ్లర్లకు దారులు మూసేసిన పెందుర్తి పోలీసులు







**పెందుర్తి, జనవరి 6, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాలు, సూచనల మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు పెందుర్తి సీఐ _.వి. సతీష్ కుమార్ తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా సరిపల్లి, పినగాడి జంక్షన్ ప్రాంతాల్లో పోలీస్ సిబ్బందితో కూడిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలు, బస్సులపై రెగ్యులర్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పోలీస్ జాగిలాల సహాయంతో రైల్వే స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో క్షణ్ణమైన తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఈ విస్తృత తనిఖీల వల్ల ఏజెన్సీ ప్రాంతాల నుంచి నగరంలోకి గంజాయి అక్రమ రవాణా జరగకుండా మార్గాలు పూర్తిగా మూసుకుపోతున్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో పెందుర్తి పోలీస్ శాఖ చూపుతున్న చిత్తశుద్ధిని ప్రజలు ప్రశంసిస్తున్నారు. గంజాయి వినియోగం వల్ల కలిగే తీవ్రమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా ఎలాంటి సడలింపులు ఉండవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గంజాయి సంబంధిత అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని ప్రజలను కోరారు. పెందుర్తి పోలీసులు చేపడుతున్న ఈ చర్యలు సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి రక్షంచే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ కార్యదర్శి



**నర్సీపట్నం రూరల్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్) ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు మంగళవారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలును పరిశీలించి, ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన ఖైదీలతో మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలులో భోజనం, వసతులు ఏ విధంగా ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. కారాగారంలోని నిందితులకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. బెయిల్ దరఖాస్తుకు లాయర్ ను పెట్టుకునే స్తోమత లేని వారు లీగల్ సర్వీసెస్ కమిటీకి తెలియజేస్తే ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## గంపల చినరాజును పరామర్శించిన ఎమ్మార్పీయస్ నాయకులు



**పాయకరావుపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు గంపల చినరాజు ఇటీవల కాకినాడ జిల్లా పిఠాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో కాలికి మేజర్ సర్జరీ చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పిఎస్,ఎంఇఎఫ్ జాతీయ,జిల్లా నాయకులు మంగళవారం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలోని గంపల చినరాజు ఇంటికి వచ్చి పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లిపూడి సత్యనారాయణ,ఉత్తరాంధ్ర జిల్లాల సీనియర్ నాయకులు తొత్తరమూడి శ్రీనివాస్, ఎంఈఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవాతి రాజేష్ బాబు,ఎమ్మార్పీఎస్ విశాఖపట్నం జిల్లా సీనియర్ మాజీ అధ్యక్షులు సవరపు జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలిపాడు సర్పంచి పై దాడి



**జలుమూరు, జనవరి 6, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలోని టెక్కలిపాడు సర్పంచి ధర్మాన బువ్వాజీ పై మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు వెనుక నుండి వచ్చి దాడి చేసినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుండగా ఐదుగురు తనపై దాడి చేశారని ధర్మాన బువ్వాజి పేర్కొన్నారు. వెనువెంటనే గ్రామస్తులు మెరుగైన వైద్యం కోసం నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్సై అశోకు బాబు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి టీం




**పోలాకి, జనవరి 6, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం పిరియాగ్రహారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శక్తి టీం 4 ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పోలీస్ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, శక్తి యాప్ ఉపయోగాలను తెలియజేశారు. ప్రమాద సమయంలో శక్తి ఆప్ టోల్ ఫ్రీ నెంబర్ 112 ద్వారా అత్యవసర సహాయాన్ని పొందవచ్చునని వివరించారు. విద్యార్థులు పోక్ష చట్టం గురించి తెలియజేశారు. టీం సభ్యులు గిరిధర్,శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ టి జగదీష్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



**నక్కపల్లి, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలం లోని చిన్న రామభద్రపురం జాతీయ రహదారి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు నక్కపల్లి ఎస్సై సన్నిబాబు తెలిపారు.ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన పెట్ల గణపతి(50), సోమవారం రాత్రి దేవవరం నుంచి, స్వగ్రామానికి నడిచి వస్తుండగా, నక్కపల్లి నుంచి తునివైపు వెళుతున్న ఐచర్ వ్యాన్ డీ కొట్టడంతో గణపతి మృతి చెందారన్నారు.దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



**దేవరాపల్లి, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామంలో మంగళవారం సమాచారం హక్కు చట్టంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పైడపునాయుడు, ఎస్సై వి. సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పారదర్శక పరిపాలనకు ఆర్టీఐ చట్టం ఒక శక్తివంతమైన సాధనమని, ప్రజలందరూ తమ హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చట్టం అమలు విధానం, ఉపయోగాలు, దరఖాస్తు ప్రక్రియపై యువతకు అవగాహన కల్పించారు. ప్రజాప్రయోజనాల సాధనలో సమాచారం హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని పోలీసులు పేర్కొన్నారు.

## నక్కపల్లి మహిళా ఎస్సైగా సాహిబా అంజుమ్



**నక్కపల్లి, జనవరి 6, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మహిళా ఎస్సైగా సాహిబా అంజుమ్ నియమితులయ్యారు. పోలీస్ శాఖ నక్కపల్లి రెగ్యులర్ మహిళా ఎస్సైగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.గత ఐదు నెలల నుంచి ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహించారు. శిక్షణాకాలం ముగియడంతో శిక్షణ పొందిన పోలీస్ స్టేషన్లోనే రెగ్యులర్ ఎస్సైగా నియమితులైన ఆమెను పలువురు అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని మహిళా ఎస్సై అంజుమ్ చెప్పారు.

# ఉత్తమ సీనియర్ కార్యకర్త ప్రశంసందుకున్న చిరంజీవి..

- టిడిపి అధిష్టానం నుండి ప్రశంసా పత్రం

- అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే



**నరసన్నపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా అకుంఠిత శ్రమతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరము శ్రమించి, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టించి పనిచేసిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తలగా తెలుగుదేశం పార్టీ అందించిన ప్రోత్సాహక ప్రశంసా పత్రాన్ని నరసన్నపేట పట్టణానికి చెందిన కేలం చిరంజీవి స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. గత వైసిపి పాలనలో అనేక ఒత్తిడి లకు అనేక కష్టాలకు ఎదురొడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ ఆదేశాల మేరకు ఒక కార్యకర్తగా తాను అందించిన సేవలకు పార్టీ అధిష్టానం తనకిచ్చిన గౌరవానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని చిరంజీవి రావు అన్నారు. పార్టీ సీనియర్ కార్యకర్త, తెలుగుదేశం పార్టీ నుండి ఉత్తమ కార్యకర్తగా ప్రశంసా పత్రం పొందిన చిరంజీవిని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, నరసన్నపేట పట్టణ తెలుగుదేశం నాయకులు గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, సాసు పల్లి కృష్ణబాబు, జామి వెంకట్రావు, బోయిన సతీష్,రావాడ గణపతి, ఇతర నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## ఎం. వల్లా పురం గ్రామంలో 5 తులాల బంగారం 10 తులా లు వెండి గుర్తుతెలియని వ్యక్తి చోరీ



**వి మాడుగుల, జనవరి 6, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఎం. వల్లాపురం గ్రామంలో మట్టా మహాలక్ష్మి నాయుడు ఇంటిలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో వెనక నుండి లోపలికి ప్రవేశించి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం 10 తులాల వెండి వస్తువులను చోరీ అయినట్లు మట్టా మహాలక్ష్మి నాయు డు రిపోర్ట్ చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి నారాయణరావు తెలిపారు.

## ఏ ఎన్ పి ఆర్‌కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘిక నిబంధనలు ముల్లంగించిన వారిపై చలానాలు

- ట్రాఫిక్ నిబంధనల పాటించకపోతే చర్యలు తప్పు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్సై గఫూర్



**నర్సీపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదబొడ్డేపల్లి మరియు అబిడ్స్ సెంటర్ కూడళ్లలో ఏర్పాటు చేసిన "ఎఎన్‌పిఆర్" ఏ ఎన్ పి ఆర్ నిఘా కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిని ప్రతిరోజూ గుర్తించడం జరుగుతోంది అని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్కే గఫూర్ తెలిపారు. ఈ సీఐ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వంటి వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారులపై మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం ఈ-చాలన్లు జారీ చేసి, జరిమానాలు విధించి, వెంటనే ఆన్‌లైన్ ద్వారా కట్టించడం జరుగుతోంది అని వివరించారు రహదారి భద్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, భవిష్యత్తులో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని నర్సీపట్నం టౌన్ పోలీసులు ప్రజలకు తెలియజేశారు.

## తోట నగేష్ ను సన్మానించిన డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస

**పాయకరావుపేట, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఏడు ఏళ్లకు ఒకసారి ఏలూరులో జరిగే గంగానమ్మ జాతర మహోత్సవంలో జనసేన పార్టీ నేత జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పాల్గొన్నారు. గంగానమ్మ అమ్మవారిని దర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్ నగేష్ కు



శాలువతో సత్కరించారు.తోట నగేష్ కు గంగానమ్మ ఆలయ విశిష్టత సాంప్రదాయాలు కట్టుబాట్లు తెలియజేశారు.ఏడేళ్ల తర్వాత గంగానమ్మ జాతర మహోత్సవం జరుగుతున్నట్లు తెలిపారు.మూడు నెలల వరకు ఈ జాతర జరుగుతుందని తెలిపారు. గంగానమ్మ జాతర ఆచార వ్యవహారాలు తోట నగేష్ కు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజల పక్షన నిలబడి మాట్లాడిన వాడే నిజమైన జర్నలిస్ట్

- సామాజిక చైతన్యం తీసుకురావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించాలి

- రాష్ట్ర మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు



**పలాస, జనవరి 6, మేజర్‌న్యూస్:** ప్రజల పక్షన నిలబడి మాట్లాడిన వాడే నిజమైన జర్నలిస్ట్ అని,సామాజిక చైతన్యం తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళంలో గల మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్వగృహం లో సీనియర్ జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటరమణకు దుస్సాలువతో ధర్మాన ప్రసాదరావు గౌరవంగా సత్కరించారు. అనంతరం ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జర్నలిజం రంగంలో కొనసాగుతూ కొన్ని సామాజిక విలువలకు గౌరవం ఇస్తూ తనవంతు బాధ్యతగా కాస్త కష్టమైనప్పటికీ అక్షర ఉద్యమంలో సామాజిక చైతన్యాన్ని తీసుకువస్తూ తలగాపు వెంకటరమణ సేవలు ప్రశంసనీయమని అన్నారు.జర్నలిజం జీవితంలో వ్యక్తుల మెప్పు పొందడానికి గానీ,కానుకలు వెనకేసుకోవడానికాని, అవకాశాలు వచ్చినప్పటికీ అటువంటి ప్రలోభాలకు లొంగకుండా జర్నలిజం విలువలకు నిబద్ధతకు,తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు,క్రమశిక్షణతో వెంకటరమణ మెలిగారని ధర్మాన ప్రసాదరావు కితాబు ఇచ్చారు.భవిష్యత్తులో వెంకటరమణ మరెన్నో వ్యాసాలు కథనాలు రాస్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు అందవరపు సూరిబాబు, కేవల్ ప్రసాద్, నక్క రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల సాయం

- మృతుని కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జనవరి 6, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, దేవునాల్తాడ గ్రామానికి చెందిన మత్స్యకారుడు గోపాలరావు ప్రమాదవ వశాత్తు చేపల వేటకు వెళ్లి మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గౌరవ కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో మృతుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ పరిహారంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, లేబర్ డిపార్ట్మెంట్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.కుటుంబంలోని పెద్ద దిక్కును కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి భరోసా ఇస్తోందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సాయం మంజూరు చేయడం వల్ల మృతుడి కుటుంబానికి తక్షణ భరోసా లభించిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# వెలవెలబోతున్న పాస్ పుస్తక పంపిణీ కార్యక్రమం

**రావికమతం, జనవరి 6, మేజర్‌న్యూస్:** మండలంలో మేడివాడలో మంగళవారం నిర్వహించిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ వెలవెల పోయింది. ఈ పంచాయతీ శివారు గ్రామాలైన దిడ్డి, బాదనపాడు గ్రామానికి చెందిన రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు మేడివాడ సచివాలయంలో పంపిణీ చేస్తామని రెవెన్యూ అధికారులు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేవలం 25 మంది మాత్రమే రైతులు హాజరై వారి పాస్ పుస్తకాలను తీసుకున్నారు. ఇతర ప్రాంతాలకు రైతులు వలస వెళ్లడం, వారపు సంత కావడం వలన రైతులు పాసుపుస్తకాల కోసం రాలేదని విఆర్‌ఓ సాంబమూర్తి తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో 647 మంది రైతులకు పాస్ పుస్తకాలు మంజూరయ్యాయి.



## అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై పోలీసులు పంజా



**ఆనందపురం, జనవరి 6, మేజర్ న్యూస్:** ఆనందపురం మండలం కల్లి వాన పాలెం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న అందిన సమాచారంతో ఆనందపురం పోలీసులు ఎస్సై పి శివ తన సిబ్బందితో కలిసి ఆ గ్రామంలో పాన్ షాపులో ఉప్పాడ రమేష్ వయసు 40 సంవత్సరాలు అక్రమంగా మద్యం అమ్మటముతో అతని వద్ద నుండి 16 మద్యం బాటలను స్వాధీనం చేసుకొని అతనిపై సిఐ సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేశారు.

## పండగకి వెళ్తున్నారా జాగ్రత్త

**- సి.ఐ.వాసు నాయుడు**



**ఆనందపురం, జనవరి 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం దుక్కవానిపాలెం గ్రామాల్లో ఆనందపురం సిఐ వాసు నాయుడు ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించారు. రానున్న సంక్రాంతి పండగ సందర్భంగా కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలు ఆడకూడదని అలాగే నిర్వహించరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే చట్టపరంగా శిక్షస్తామని అన్నారు. అలాగే పండగ కు తమ తమ ఊర్లకు వెళ్తున్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను భద్రంగా ఉంచాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అప్పుడు పోలీసులు భద్రత కల్పిస్తారని తెలియజేశారు.

## జూ పార్క్ లో ఈనెల 8 నుంచి 11 వరుకు వింటర్ క్యాంప్




**విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** నగరంలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ లో జనవరి 8 నుండి 11 వరకు నాలుగు రోజుల పాటు చిన్నారుల కోసం జూ వింటర్ క్యాంప్ నిర్వహించ నున్నట్లు జూ క్యూరేటర్ శ్రీమతి జి.మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. వన్య ప్రాణి సంరక్షణపై పిల్లల్లో అవగాహన, ఆసక్తి పెంపొం దించడమే ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు ??జూ వెటరినరీ హాస్పిటల్ సందర్శన, జంతువుల ఆవాసాల అన్వేషణ ?జంతు సంరక్షకుల తో ముఖాముఖి ?పాల్గొన్న వారికి సర్టిఫిట్,యానిమల్ థీమ్ టీ-షర్ట్ అందజేత ?10 సార్లు ఉచిత ప్రవేశం కల్పించే జూ పాస్‌పోర్ట్,విద్యా సామాగ్రి ప్రదానం ?ఈ క్యాంప్‌లో చేరా లనుకునే వారు రూ. 600/- చెల్లించి పేరు నమోదు చేసు కోవాలి మరిన్ని వివరాలకు క్యూరేటర్ అసిస్టెంట్ (9491569344)లేదా జూ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (7893632900)నంబర్లను సంప్రదించవచ్చు.

# కళాభారతి లో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు



**విశాఖ కల్చరల్, జనవరి 6, మేజర్‌న్యూస్:** త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ గత మూడు దశాబ్దాలుగా జరుపుతున్న త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఈ సంవత్సరం జనవరి 6 నుండి 12 వరకు జరప వున్నారు. ఈ రోజు మంగ్లవారం సాయంత్రం అంగరంగ వైభవంగా తీర్చిదిద్దిన కళాభారతి వేదికపై ప్రారంభ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా సంగీత కళాభారతి శ్రీమతి వీ. జరజాక్ష ముఖ్యఅతిథిగా వచ్చారు. అధ్యక్ష ఉపన్యాసంలో మంతెన సత్యనారాయణ రాజు కళాభారతి సంగీతం, సాహిత్యం, నృత్యం, నాటకమే కాకుండా అన్ని కళలు పోషించేందుకు కట్టుబడి ఉందని, ఆరాధన ట్రస్ట్ నిర్వహించే త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు ఇవాల్టి నుంచి ఏడు రోజులు పాటు ఉంటాయని వాటికి అధికంగా కళాకారులు, ప్రేక్షకులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కళాభారతి కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇదివరలో సంగీత కళాభారతి బిరుదుని ముందుగా ఐ.వి.యల్ శాస్త్రి గారికి, తర్వాత డాక్టర్ పంతుల రమ, శ్రీ ఎం.ఎస్.ఎన్ మూర్తి, వంకాయల వెంకటరమణమూర్తి, అరుంధతి సర్కార్, శ్రీమతి వీ..జలజాక్ష, గురువిల్ల అప్పన్న అందించారని, ఈ ఏడాది డాక్టర్ గౌరీ రామ్మోహన్రావు కి ఇస్తున్నామని తెలియజేశారు. ఇవాళ ప్రారంభోత్సవం జరిగి తర్వాత చక్కటి ‹సద్గురు శ్రీ త్యాగరాజ సప్తస్వరాలంకృతం అనే కార్యక్రమాన్ని డాక్టర్ మాధురి దేవి ఆధ్వర్యంలో ఉంటుందని చెప్పారు. రేపటి నుంచి ఆరు రోజులు పాటు మధ్యాహ్నం వచ్చిన వారందరికీ భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు రాత్రి ప్రసాద వితరణ ఉంటుందని, ఆఖరి రోజు 12వ తారీఖున రాత్రి 8:30కు హనుమంతోత్సవం, హనుమాన్ చాలీసా, 108 వడల మాల పంచముఖ ఆంజనేయ స్వామి సమర్పణ, చతుర్వేద పారాయణ, మంత్రపుష్పం తో ఏడు రోజులు కార్యక్రమం ముగిస్తుందని చెప్పారు. ప్రత్యేకంగా తొమ్మిదో తారీఖున రాత్రి 8:30 గంటలకు కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందని కూడా తెలియజేశారు. తర్వాత జరిగిన సన్మాన సభ కార్యక్రమంలో డాక్టర్ గౌరీ ‹ శ్రీ రామ్మోహన్ రావు గార్లను ప్రత్యేక ఆసనంపై కూర్చుండబెట్టి సన్మాన పత్రం అత్యంత అద్భుతంగా రాసి చదివిన డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ అభినందనీయులని అన్నారు. శ్రీ పంతుల గోపాలరావు సన్మాన గ్రహీతను శాలువా తో సత్కరించారు. తర్వాత నూతన వస్త్రాలు మల్లిక్ దంపతులు బహుకరించారు. పైడా కృష్ణ ప్రసాద్ మరియు సుసర్ల రామ్ గోపాల్ పదివేల రూపాయల చెక్కును అందజేశారు. యం.యస్.యన్ రాజు, డా.ఎ. రాంబాబు సన్మానపత్రాన్ని అందజేసేరు.నేటి ముఖ్య అతిధి జలజాక్ష ‹సంగీత కళాభారతి‹ బిరుదు జ్ఞాపికను గౌరీ రామ్మోహన్రావుకు అందజేశారు. తరువాత అనేక మంది ఆహుతులు, సంగీత కళాకారులు గౌరీ రామ్మోహన్రావును సత్కరించారు.అవార్డు గ్రహీత మాట్లాడుతూ నేను ఇంతవరకు ఎన్నో పురస్కారాలు పొందానని కానీ ఇంత ఘనంగా సన్మానం జరగడం ఇదే మొదటిసారి అని ఇది నేను ఎన్నటికీ మర్చిపోలేని సత్కారం అని అన్నారు. నేను జీవించి ఉన్నంతవరకు సంగీతానికి సేవ చేస్తూనే ఉండాలని ఆ రామచంద్ర ప్రభువుని కోరుకుంటున్నారని, త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కోశాధికారి సుసర్ల రామ్ గోపాల్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భం గా పిల్లా రమణమూర్తి, పేరాల బాలమురళీకృష్ణ లను అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. సభానంతరం డాక్టర్ మాధురి దేవి ఆధ్వర్యంలో వారి శిష్య బృందం 4 వీణలు 20 మంది గాత్ర కళాకారులు కలిసి ఒక సంగీత గాత్ర రూపకం ‹సద్గురు శ్రీ త్యాగరాజ సప్త స్వరాలంకృతం‹ కార్యక్రమం చక్కగా నిర్వహించి అందరి మన్నలను పొందారు. పంతుల గోపాలరావు మాట్లాడుతూ రేపటి నుంచి ఉదయం 7 గం నుంచే కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని, పాల్గొనేవారి 30 నిముషాలు ముందుగానే వచ్చి చెయ్యాలని అన్నారు. విశాఖ ప్రజలు ఈ చక్కని కార్యక్రమం ను అదరించాలని కోరారు.

# గోడ వెనక ప్రభుత్వ స్థలం ఎంత...?

- ప్రభుత్వ స్థలాలు కబ్జా దశగా గోడ నిర్మాణం
- హక్కు దారులు భూమి ఎంత? ప్రభుత్వం భూమి ఎంత.?




**గోపాలపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ 90వ వార్డు ఎన్ఏడి ప్రధాన కూడలి విజయ బార్ అండ్ రెస్టారెంట్ పక్కన ఆర్టీసీ బస్ స్టాప్ వెనుక ఉన్న స్థలం లో ప్రహరీ గోడ నిర్మాణం వివాదాస్పదంగా మారింది ఎటువంటి అనుమతులు లేకుండా ఈ ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు స్థానిక ఆరోపిస్తున్నారు వాస్తవానికి గతంలో ఈ యొక్క ప్రాంతమంతా చెట్లు తుప్పలతో నిండుకుని ఉంది గత సంవత్సరం ఈ యొక్క ప్రాంతాన్ని చదును చేసి బాణాసంచ దుకాణలను పెట్టారు ఈ సంవత్సరం ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల సంబంధించినదని ప్రహరీ గోడలను నిర్మిస్తున్నారు నిజమైన హక్కు దారులు ఉంటే వారి సర్వే నెంబర్లు ఎంత వారి స్థలం ఎంతవరకు ఉంది ఇందులో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి గనుక ప్రభుత్వ స్థలాలు సర్వే నంబర్లు ఎంతవరకు ఉన్నాయి అన్న విషయాలు ప్రజలకు అధికారులు తెలియపరచిన అవసరం ఉంది అయితే ఈ వివాదం తేలకుండానే బిఆర్టిసి రోడ్ నానుకొని రోడ్ వైన్డింగ్ ఏరియా మీదుగా ప్రహరీవాలు నిర్మించిన వెనక స్థానికులు మండిపడుతున్నారు ఈ యొక్క విషయంపై గోపాలపట్నం తాసిల్దార్ కార్యాలయం వారు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు తాసిల్దార్ ఏ ఏ సర్వే నంబర్లు ప్రహరీ వాల్ నిర్మించారు ప్రభుత్వ స్థలం ఎంత ఉందో ఒక నివేదిక ఇవ్వకుండానే ఈ తథంగం నడుస్తుంది దీనిపై జిల్లా కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్ స్పందించి ప్రభుత్వ స్థలాలను స్వాధీనపరుచుకోవాలని ఏ సర్వే నంబర్లలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు ప్రజలకు తెలియపరచాలని స్థానికులు కలెక్టర్ డిమాండ్ చేస్తున్నారు.



# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఖండిస్తూ సంఘీభావం

## విశాఖ లో ఇస్కఫ్ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన

**ఆశీల మెట్ట, జనవరి 6, మేజర్‌న్యూస్:** వెనిజులాపై అమెరికా చేపట్టిన దురాక్రమణ చర్యలను,అలాగే వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మధురో మరియు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అపహరించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగళవారం విశాఖ నగరంలో భారత సాంస్కృతిక సహకార స్నేహసంఘం(ఇస్కఫ్)అద్వర్యంలో జీ వియంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్బంగా పలువురు ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు, విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్షత్రపాల్,_ సత్యాంజనేయలు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను బహిరంగంగా ఉల్లంఘిస్తూ, ఒక సార్వభౌమ దేశంపై చేసిన దాడి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రసంగంలో వెనిజులా చమురు నిల్వలను స్వాధీనం చేసుకుంటామని పేర్కొనడం ద్వారా, ఈ దురాక్రమణ వెనుక ఉన్న అసలైన ఉద్దేశాలను స్పష్టంగా బహిర్గతం చేశారు అని విమర్శించారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మరింత ముందుకు వెళ్లి, క్యూబా మరియు మెక్సికో తదుపరి లక్ష్యలవుతాయని చెప్పిన ప్రకటన చేసిన అమెరికా జాతీయ భద్రతా వ్యూహంఉ2025 విడుదలైన కొద్ది రోజులకే రావడం గమనార్హం వారు అన్నరు ప్రపంచవ్యాప్తంగా ఆధిపత్యం చెలాయించాలన్న అమెరికా సామ్రాజ్యవాద లక్ష్యలు, అవసరమైతే సైనిక దాడులకు కూడా వెనుకాడదన్న స్పష్టమైన సంకేతాన్ని ఇవి ఇస్తున్నాయి అని వారు విమర్శించారు.పశ్చిమ గోళాన్ని తన పెరటిగా పాలించేందుకు మోన్రో సిద్ధాంతానికి ట్రంప్ రూపంలో కొత్తగా అమలు చేయాలని అమెరికా ప్రయత్నిస్తోందివారు అన్నారు.వెనిజులా నుంచి వస్తున్న నివేదికల ప్రకారం,




అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా, తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు అక్కడి ప్రజలు భారీ సంఖ్యలో సమీకృతమవుతున్నారు. వెనిజులా పోరాట ప్రజలకు ఇస్కఫ్ సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తున్నారు.శాంతి కోరే ప్రతి ఒక్కరు వెనిజులా పక్షన దృఢంగా నిలబడాలి వారికి అండగా ఉండలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదుమతి, సత్యవతి, అరసం నాయుకులు ఉప్పల అప్పలరాజు, పి శ్యామసుందర్, ఇస్కఫ్ జిల్లా నాయకులు సిహెచ్ మధుబాబు, రామప్రభు, అప్పారావు, కాసులరెడ్డి, లక్షణరాఆవు, నల్లయ్య తోపాటు ఇస్కఫ్. నాయుకులు కార్యకర్తలు, ప్రజలు. పాల్గొని అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు యిచ్చారు.

# శ్రీ పోలమాంబ ఆలయంలో

## ప్రత్యేక పూజలు కు ఆహ్వానం

### - ఆలయ ప్రధానార్చకులు రమేష్ శర్మ



**ఆరిలోవ, జనవరి 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం సంకట హర చతుర్దశి సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు భైరవ బొట్ల రమేష్ శర్మ పర్యవేక్షణలో వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు, సాయంత్రం హెూమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించి హెూమం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చేపడుతున్న పూజలు, హెూమం భక్తులను ఆకట్టుకోవడంతో శివారు గ్రామాల్లో నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ శర్మ మా మాట్లాడుతూ ప్రతి మంగళవారం, ప్రతి నెలలో వచ్చే అమావాస్య ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరుపుతున్నామని ఈ పూజల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి , తీర్థప్రసాదాలు స్వీకరించి పూజలను విజయవంతం చేయాలని కోరారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న రమేష్ శర్మను పలువురు అభినందిస్తున్నారు.

# 3వ నేషనల్ బీచ్ గ్రాప్లింగ్

## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 6, మేజర్‌న్యూస్:** 3వ నేషనల్ బీచ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్. ను ఏం ఎల్ ఏ గణబాబు ప్రారంభించారు. ఆర్కె..బీచ్ క్రీడామైదానంలో జనవరి 4 నుంచి 5వ తేది వరకు జరుగుతుంది ని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్ గాంప్లింగ్ కమిటీ ఇండియ (ప్రధాన కార్యదర్శి బ్రిజుశర్మ, ఓలింపియన్ ఏం వి మాణిక్యలు జి వి ఏం సి స్పోర్ట్స్ ఆఫీసర్ అప్పలరాజు వున్నారు. ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ గణబాబు మాట్లాడుతూ విశాఖపట్నంకు జాతీయ స్థాయి పోటీలకు 350 నుండి విద్యార్థులు ఇక్కడ పాల్గొని గెలుపొందిన వారిని 30 మంది అంతర జాతీయ స్థాయి పోటీలుకు దాయిలాండ్ లో ఆడనునున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రతిభను విదేశాలలో చాటి చెప్పాలన్నారు. ఆర్గనైజర్ జ్యోతి, మురళి, బాస్కర్, సత్యకిరణ్, టి. జ్యోతిర్మాయి తదితరులు వున్నారు.

## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వైద్యులు

### - సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు



**ఆరిలోవ, జనవరి 6, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ హరేంథిర ప్రసాద్, విశాఖపట్నం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్. పి. జగదీశ్వరరావు ని జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం సమేక్య అధ్యక్షుడు ఆర్. ఎస్. నాయుడు, సంఘం సభ్యులు పి. లింగ రాజు, సత్యనారాయణ లెక్కల, పి. గౌరి శంకర్, చుండూరి జోగారావు, సి. హెచ్. కృష్ణ ,చుండూరి కౌసల్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం పక్షన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పండగ సమయాలలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



## పద్మనాభం క్రైమ్ ఎస్ ఐ జి వెంకటరావు

**పద్మనాభం, జనవరి 06, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో పండగ సమయాలలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పద్మనాభం క్రైమ్ పోలీసులు పొట్నూరు గ్రామం లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పద్మనాభం క్రైమ్ ఎస్ఐ జి వెంకట్రావు తన సిబ్బందితో కలిసి దొంగతనాల మీద అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్రైమ్ ఎస్ఐ జి వెంకటరావు మాట్లాడుతూ సంక్రాంతి కి వేరే ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు ఇవ్వాలని తెలిపారు. పండుగ సమయాలలో ఇంట్లో ఎవరు లేని సమయం చూసుకొని దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటం వలన, ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రిపూట దొంగతనాలు జరగడానికి ఎక్కువ ఆస్కారం ఉండటం చేత, బైకులకు అందరూ హ్యాండిల్ లాక్ వేసుకోవాలని, ఇంటి లోపల తలుపులకు, కిటికీలకు గడియ పెట్టుకోవాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరించినట్లయితే వెంటనే అప్రమత్తమై వాళ్ల యొక్క వివరాలు తెలుసుకోవాలని, అప్పటికి అనుమానాస్పదంగా ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా బంగారు నగలు బహిరంగంగా వేసుకొని తిరగరాదని, నగలు కూడా ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్ లో పెట్టుకోవాలని తెలిపారు.

# విశాఖ చేరుకున్న మంత్రి నారా లోకేష్

## ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, నాయకులు



**విశాఖపట్నం, జనవరి 06, మేజర్‌న్యూస్:** సాక్ష తప్పుడు రాతలపై పరువునష్టం కేసులో రేపు 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరినీ మంత్రి ఆప్యాయంగా పలకరించారు.

# సమన్వయ సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు అంశాలపై చర్చ



**విశాఖపట్నం, జనవరి 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జీవీఎంసీ పరిధిలోని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు, పి.జి.వి.ఆర్. నాయుడు, వంశీకృష్ణ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు, పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణు కుమార్ రాజు, కొణతాల రామకృష్ణలతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ , ఇతర ఉన్నతాధికారులతో కలసి జివిఎంసి సమన్వయ సమావేశం మంగళవారం వి.ఎం.ఆర్.డి.ఎ. కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఎనిమిది జోన్లను పరిపాలన సౌలభ్యం కొరకు పది జోన్లుగా 2026 జనవరి 1 నుండి పునర్వ్యవస్థీకరణ చేసి కార్యకలాపాలను కొనసాగించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కొత్తగా నార్త్, అగనంపూడి జోన్లు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇంతవరకు చేపట్టవలసిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి విశాఖ నగర అభివృద్ధి దిశగా అన్ని నియోజకవర్గాల్లోని ప్రతి వార్డును సమతుల్యంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అలాగే మరికొన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని మేయర్ తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు విశాఖ జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లను 10 జోన్లుగా రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసిందని జనవరి 1 నుంచి 10 జోన్లలో కార్యకలాపాలు జరుపుతూ ఆయా జోన్లలో జోనల్ స్థాయిలో పరిపాలన పరంగా ప్రజలకు సేవలు అందించే దిశగా జోనల్ సదస్సులను ప్రారంభించామని, ఇప్పటికే భీమిలి, మధురవాడ జోనల్ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం జీవీఎంసీ సమన్వయ సమావేశానికి సంబంధించిన జీవీఎంసీ పరిపాలన, అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు కమిషనర్ వివరించారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ దిశగా జీవీఎంసీ పరిధిలో 35 లేఔట్లలో టిడ్కో ఇల్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందులో 15 లేఔట్లు టిడ్కో ఇల్లు సంవత్సరం క్రితమే లబ్ధిదారులకి అందించడం జరిగిందని, 16 లేఔట్లలో టిడ్కో ఇల్లులు పూర్తయ్యాయని, 5 లేఔట్లు లలో టిడ్కో ఇల్లులు పూర్తి అవ్వవలసి ఉంటుంది అన్నారు. ఈ లేఔట్లలో 6000 మందికి బ్యాంకు లోను ప్రక్రియ పూర్తి అవ్వవలసి ఉందని, అలాగే కొంతమంది లబ్ధిదారులు మరణించినందున, మరికొందరు ఇల్లు వద్దని అంగీకారం తెలిపారని తెలిపారు. మిగిలిన ఇళ్లను ఇతర లబ్ధిదారులకు అందించేందుకు నియోజవర్గాల వారీగా శాసనసభ్యులతో చర్చించి మిగిలిన ఇళ్లను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని కమిషనర్ తెలపగా చాలామంది టిడ్కో గృహాలకు డబ్బులు చెల్లించారని, కాని వారికి ఇప్పటికే గృహాలు మంజూరు చేయలేదని చాలామంది ఇబ్బందులకు గురిఅవుతున్నారని అందరు శాసన సభ్యులు కమిషనర్ కు తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ మొత్తం గృహాలను త్వరితగతిన పూర్తి చేసి అందిస్తామని బదులిచ్చారు. టిడ్కో గృహాలపై సమగ్ర నివేదిక అందించాలని, చాలామంది గృహాలు లబ్ధిదారులకు మంజూరైనప్పటికీ వాటిని వారు స్వాధీన పరచుకోలేనందున, అలాగే కొంతమంది అనధికారంగా ఆక్రమించుకున్నారని, అటువంటి వారిపై చర్యలు చేపట్టే దిశగా లేఔట్ల వారీగా ప్రత్యేక సర్వే నిర్వహించి సమగ్ర నివేదికను తయారు చేయాలని కమిషనర్ కు తెలిపారు. నగర పరిధిలో 25 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒక్కొక్క అన్న క్యాంటీన్ కు స్థానిక కార్పొరేటర్ ప్రెసిడెంట్గా మిగిలిన ఆరుగురు స్థానిక సభ్యులుగా అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆమోదానికై నివేదికను పంపించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. నగరంలో ఉన్న పెద్ద కాలువలలో మురుగు నీరు వలన ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడుతుందని అందుకు తగిన విధంగా ఆయా ప్రాంతాలు పోర్టు, రైల్వే, హెచ్.పి.సి.ఎల్. తదితర సంస్థలతో సంబంధం ఉన్నందున వారితో చర్చించి ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. గాజువాక ప్రాంతంలో బహిరంగంగా ఉన్న డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన రాకుండా క్లోజేడ్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్మాణానికి తగిన చర్యలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని గాజువాక శాసనసభ్యులు కమిషనర్ కు తెలిపారు. అనకాపల్లిలో కాలువలలో పూడికతీతకు చర్యలు చేపట్టాలని, శంకరం గ్రామం వద్ద గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కొత్తగా ఏర్పాటు చేయాలని, అలాగే జీవీఎంసీ అనకాపల్లిలో ఉన్న జోనల్ కార్యాలయాన్ని తొలగించి అదే ప్రాంతంలో వాణిజ్య సముదాయంతో కూడిన జోనల్ కార్యాలయాన్ని నూతన భవనాన్ని నిర్మించాలని, కొప్పాక నుండి నేషనల్ హైవే వరకు ఉన్న రోడ్లను అనుసంధానం చేయాలని, అనకాపల్లి లో వెండింగ్ జోన్ లను ఏర్పాటు చేయాలని అనకాపల్లి శాసనసభ్యులు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు చాలా చోట్ల విధులకు గైర్హాజర్ అవుతున్నారని వారిపై చర్యలు చేపట్టాలని అలాగే కేటాయించిన పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహించకుండా ఉన్న వారిని ప్రక్షళన చేసి పారిశుద్ధ్య కార్మికులకు విధులకు మాత్రమే పరిమితం చేయాలని, వేరే విధులు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని, సచివాలయాల్లో అవసరమగు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, శానిటేషన్ పనుల నిర్వహణకు సంబంధించిన వాహనాలను, ట్రీ కటింగ్ మెషిన్లను అన్ని వార్డులలో సమృద్ధిగా ఉంచుకోవాలని, అలాగే జి.వి.ఎం.సి. పాఠశాలలు మరామత్తులకు గురయ్యాయని, వాటి మరామత్తులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అలాగే కొన్ని సంవత్సరాలుగా వర్క్ ఇన్స్పెక్టర్లు ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారని, జీవీఎంసీ లో ఉన్న వర్క్ ఇన్స్పెక్టర్లు అందరినీ కూడా అంతర్గత బదిలీలు చేయాలని పశ్చిమ నియోజకవర్గం, దక్షణ నియోజకవర్గం శాసన సభ్యులు కమిషనర్ కు సూచించారు. తదుపరి విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాలపై పన్నులు విధించే విధి విధానాలపై ఆరా తీసి చర్చించారు. నగరంలో చాలాచోట్ల నివాసిత ప్రాంతాలలో వాణిజ్యపరమైన వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అటువంటి వాటిని గుర్తించి నివాసాలకు వాణిజ్యపరమైన ఆస్తి పన్నులు విధించే విధంగా చర్యలు చేపట్టాలని పార్లమెంటు సభ్యులు కమిషనర్ కు సూచించగా. ఆస్తి పన్నుల పెంపు, భవనాల వినియోగం, బకాయిలు, ఖాళీ స్థలాల పన్నులు విధింపు తదితర వాటిపై ఇప్పటికే రెవిన్యూ యంత్రాంగం నిమగ్నమై ఉందని వాటిని మరింత పటిష్టపరిచేందుకు సర్వే బృందాలను ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని కమిషనర్ పార్లమెంటు సభ్యులకు తెలిపారు. జీవీఎంసీ కి స్టీల్ ప్లాంట్ చెల్లించవలసిన 300 కోట్ల ఆస్తి పన్నుల బకాయిల వసూళ్లకు సహకరించాలని గాజువాక శాసనసభ్యులను మేయర్, కమిషనర్ కోరారు. అనంతరం రాజ్య సభ సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సౌలభ్యం దిశగా పి.ఎం. సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకునేలా జి.వి.ఎం.సి. అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నగరంలో చాలాచోట్ల టిడిఆర్లు ఇవ్వవలసి ఉందని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, టిడిఆర్ లు త్వరితగతిన ఇచ్చే ఏర్పాట్లు చేయాలని శాసనసభ్యులు కమిషనర్ కు సూచించగా కమిషనర్ వెంటనే స్పందిస్తూ టిడిఆర్ లు ఇప్పటికే చాలా వరకు ఇచ్చామని, కొన్ని టిడిఆర్ లు వివిధ కారణాల వలన పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. విశాఖ నుండి అనకాపల్లి వరకు చాలా చోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పలువురు శాసనసభ్యులు కమిషనర్ కు సూచించారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణు కుమార్ రాజు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు వారి నియోజక వర్గానికి సంబంధించి పలు సమస్యలపై వినతి పత్రాలను కమిషనర్ కు అందించారు. ఈ సమీక్షలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు సత్యవేణి, డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, డి.సి.ఆర్. శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, డి.డి.హెచ్. పి.డి. యుసిడి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, జోనల్ కమిషనర్లు, సిటీ వెటర్నరీ ఆఫీసర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీరింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు



**జగదాంబ, జనవరి 6, మేజర్‌న్యూస్:** విశాఖ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు హాసిని వర్మ ఆదేశాలతో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాండవ గాయత్రి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి, ఈ సందర్భంగా మహిళలలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు,భోగి మంటలు వేశారు, మొదటి ఇద్దరు విజేతలకు డీసీసీ అధ్యక్షులు వర్మ మిక్ష మరియు కుక్కర్ అందజేశారు, పాల్గొన్నవారికి కన్సలేషన్ బహుమతులు అందజేశారు. భీమిలి ఇంచార్జ్ రామకృష్ణ అందరికి మిఠాయి పంచి పెట్టి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి,దక్షణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు రజియా బేగం,ఫర్వీన్ ఖాన్, రజియా బేగం, గవర వెంకటరమణ,మాకేన లక్ష్మ, వరలమ్మా, డా విజయ్



చంద్రా,అప్పారావు,భోగవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.